సిందబాద్ సాహసయాత్రలు
చిత్రవిచిత్రమైన అనుభవాలు
మీ అనుభవాలు? మీ సాహసయాత్ర
వెంటనే కొని చదవండి
బాలల మనోరంజని బాలరంజని

ఆంధ్ర పత్రిక

స్వాతంత్ర్య సమరయోధులు అరిందమ అరిశెట్టి దివంగత

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA — Simultaneously Published From HYDERABAD & VIJAYAWADA — Regd. H/HD 231

సంపుటం: 77 సంచిక: 142 — ఉదయం — హైదరాబాదు బుధవారం 22-8-90 — పుటలు: 8 వెల: 1-30 పైసలు

రత్నాభరణములలో ప్రఖ్యాతి చెందిన వ్యాపారులు
బాపాలాల్ & కం.
1910 నుండి
రత్నాలు, స్వర్ణాభరణములు దొరుకును
మేము ఇదే వ్రాసెడములో ఉన్నాము
29, రతన్ బజార్, మద్రాసు - 600 003
ఫోను - 564396 మరియు 563843

పి.సి.సి, కాబినెట్‌లపై రాజీవ్‌తో మాట్లాడలేదు

చెన్నారెడ్డి స్పష్టీకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 21:

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విషయం గూర్చి, మంత్రివర్గ విస్తరణ గూర్చి ఏ.ఐ.సి.సి. అధ్యక్షుడు శ్రీ రాజీవ్ గాంధీతో తాను చర్చించలేదనీ, కేవలం ఆయనకు జన్మదిన శుభాకాంక్షల్ని తెలియజేయటానికే ఢిల్లీ వెళ్ళానని ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి స్పష్టం చేశారు.

ఇవాళ ఉదయం ఢిల్లీ నుంచి నగరానికి తిరిగివచ్చిన శ్రీ చెన్నారెడ్డి దేగం పేట విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పైవిషయాన్ని చెప్పారు. శ్రీ రాజీవ్‌గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం శ్రీ హెచ్.కె.ఎల్.భగత్ తదితరులని కలిసానని శ్రీ రెడ్డి పేర్కొంటూ కొందరు వ్యక్తులు తనని పరామర్శించటానికని వచ్చి ఏవో మెమొరాండంలు తన చేతిలో పెట్టిపోతున్నారనీ, ఇది హందా తమనిపించుకోదని చెప్పారు.

రాష్ట్రప్రజలందరికీ ప్రాతినిధ్యం వహిస్తున్నందువల్ల తాను హందాగానే వ్యవహరిస్తున్నానని ఆయన చెప్పారు.

మళ్ళీ ఢిల్లీకి ఎప్పుడు వెళుతున్నారని ప్రశ్నించగా "ఢిల్లీకి వెళ్ళాలనుకుంటూ ఎలా వుంటాం? మా రాజకీయ జీవితాల్లో ఢిల్లీ ఒకభాగం. రాష్ట్ర కేంద్రాలకు హైదరాబాద్ ఎలాగో నాకు అలా ఢిల్లీ వుంటుంది" అని శ్రీ చెన్నారెడ్డి సమాధానమిచ్చారు.

రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే తిరిగి శ్రీ ఎన్టీరామారావు ముఖ్యమంత్రి అవ [illegible] నువత్రికకు ప్రచురించిన ఒక సర్వే గూర్చి ప్రస్తావించగా-పత్రికలు రకరకాలుగా రాస్తుంటాయనీ, ఇదివరలో ఇదే పత్రిక ఎన్టీఆర్‌కు వ్యతిరేకంటూ రాసినప్పటికీ ఎన్టీఆర్ ఓటమి పాలయ్యారని పత్రికా స్వేచ్ఛకు తానేమాత్రం అడ్డురానని ఆయన పేర్కొన్నారు.

ఇంకోప్రశ్నకు సమాధానమిస్తూ తన అధీనంలో చెక్కు శాఖలున్నమాట వాస్తవమేనని ఆయన పేర్కొంటూ ఎలాటి శ్రమకులోను కాకుండా పైళ్ళన్నీ క్లియర్ చేస్తున్నానని చెప్పారు. తాను అమెరికా నుంచి తిరిగి వచ్చినప్పుడు 9 వేల పైళ్ళు పెండింగ్‌లో వుండగా ఇప్పటివరకు 6,500 పైళ్ళు పరిష్కరించానని చెప్పారు.

అసెంబ్లీని ఎప్పుడు సమావేశపరుస్తారని అడిగినప్పుడు ఏది తప్పించుకున్నా అసెంబ్లీ సమావేశాలు తప్పించుకోలేమనీ, త్వరలోనే అసెంబ్లీ ఏర్పాటుచేస్తామని ఆయన జవాబుచెప్పారు.

గోదావరి వరదల్లో ముంపుకు గురైన ప్రాంతాలను రెవెన్యూమంత్రి శ్రీ డి.కె. సమరసింహారెడ్డి ఇవాళ హెలికాప్టరు ద్వారా పర్యటిస్తారని ఆయన చెబుతూ ఇప్పటివరకు 54 వేల మందిని ప్రభుత్వం సురక్షిత ప్రాంతాలకు తరలించిందనీ, ఖమ్మం జిల్లాలో 65 గ్రామాలు, తూర్పు గోదావరి జిల్లాలో 108 గ్రామాలు ముంపుకు గురైనాయని వివరించారు.

అదనపుజలాలపై రాజీలేదు

ఇంకోప్రశ్నకు సమాధానమిస్తూ అద

(మిగతా 7వ పేజీలో)

అక్టోబర్ 14న జర్మన్ ఏకీకరణ

తూర్పుబెర్లిన్, ఆగస్టు 21:

తూర్పుజర్మనీ అక్టోబర్ 14వ తేదీన జర్మనీలో విలీనమవుతుంది. తూర్పుజర్మనీ ప్రధాని లోథర్ డెమైజీర్ బుధవారం ఈవిషయం ప్రకటించారు.

తూర్పుజర్మనీ పార్లమెంటరీ అభిప్రాయకుల సమావేశంలో ఈమేరకు ఒక అంగీకారం కుదిరిందని లోథర్ తెలియచేశారు. అక్టోబర్ 9వ ప్రత్యేక సమావేశంలో పశ్చిమజర్మనీతో ఏకీకరణను తూర్పుజర్మనీ పార్లమెంట్ ప్రకటిస్తుంది.

మాన్ రాజీనామా

చండీఘర్, ఆగస్టు 21:

అకాలీదళ్(మాన్) అధ్యక్షపదవికి శ్రీ సిమ్రంజిత్‌సింగ్ మాన్ మంగళవారం రాజీనామా చేశారు. డాక్టర్ సోహన్‌సింగ్ అధ్యక్షతనకల పాలిక్ కమిటీ శ్రీ మాన్‌పై అవినీతి ఆరోపణలు చేసిన తరుణంలో రాజీనామా చేయడం గమనార్హం.

శ్రీ మాన్ రాజీనామావల్ల ఏర్పడిన పరిస్థితి చర్చించడానికి పార్టీ కార్యవర్గం, జిల్లా జిలేదార్లు బుధవారం సమావేశమవుతున్నారు.

రాజ్యసభలో వాకౌట్

న్యూఢిల్లీ, ఆగస్టు 21:

కాంగ్రెస్ సభ్యులు మంగళవారం రాజ్యసభ నుండి వాకౌట్ చేశారు. పార్లమెంటరీ సంప్రదింపుల కమిటీ కార్యకలాపాలను సభలో ప్రస్తావించకూడదన్న నిబంధన ఉల్లంఘించినందుకు రక్షణశాఖ సహాయమంత్రి శ్రీ రాజారామన్న చేసిన తక్షణం క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఆయన క్షమాపణ చెప్పనందుకు నిరసనగా వారు సభనుండి వాకౌట్ చేశారు.

వాస్తవాధీనరేఖ వద్ద పాక్ దళాలు సోమవారం కాల్పులు జరిపిన అంశాన్ని ప్రస్తావిస్తూ, దానిపై ప్రధాని ఒక ప్రకటన చేస్తారని ఆయన వివరించారు. దీనికి కొంత ప్రాధాన్యత ఉందని ఆయన అనడం గొడవకు కారణమైంది. పాకిస్తాన్‌దాడిని మంత్రి చాలా చిన్నది చేస్తున్నారంటూ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ సురేష్‌కల్మాడీ అభ్యంతరం ప్రకటించారు. దీనిని అధిక ప్రాధాన్యతకల అంశంగా మంత్రి పరిగణించి ఉండవలసిందని ఆయన అన్నారు.

రక్షణ మంత్రిత్వశాఖకు అనుబంధంగా వున్న పార్లమెంటరీ సంప్రదింపుల సంఘ సమావేశం నుండి కొందరు కాంగ్రెస్ సభ్యులు బయటకు వెళ్ళిపోయారని శ్రీ రాజారామన్న చెప్పారు. దానినిబట్టి రక్షణ వ్యవహారాలకు వారెంత ప్రాధాన్యతనిస్తున్నారో తెలుస్తోందని మంత్రి వ్యాఖ్యానించారు.

వెంటనే కాంగ్రెస్‌కు చెందిన విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తారు. కమిటీ వ్యవహారాలను సభలో చెప్పడం ద్వారా డాక్టర్ రాజారామన్న సాంప్రదాయాన్ని ఉల్లంఘించారని ఆయన పేర్కొన్నారు. మంత్రి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సభ్యులు అనేక మంది ఆయనకు మద్దతు పలికారు. మంత్రి నుండి ఎటువంటి ప్రతిస్పందనా లేకపోవడమేకాక ప్రత్యేక ప్రస్తావనలు తీసుకురావడానికి ఉపాధ్యక్షురాలు నజ్మాహెప్తుల్లా ప్రయత్నించారు. వెంటనే సభలో ప్రతిపక్షనాయకుడు శ్రీ శివశంకర్ లేచినుంచుని మంత్రి సాంప్రదాయ ఉల్లంఘన చేసినందున క్షమాపణ చెప్పి తీరాలని పట్టుబట్టారు.

మంత్రి ప్రతిస్పందించిన తీరు సక్రమంగా లేదని శ్రీ శివశంకర్ అన్నారు.

బతుకుతెరువులేక పాలమూరు నేతకార్మికులు బొంబాయికి వలస

(8వ పేజీలో)

వారం-వర్జ్యం

బుధవారం

ప్రమోదనామ సం. భాద్రపదమాసం శు. తిథి: సా. 4.59, పూర్వా: వ. 11.57, వర్జ్యం: సా. 7-24 మొదలు 9-03 వరకు.

ఒక్కక్షణం

దాదర్ ఎక్స్‌ప్రెస్‌లో విద్యార్థినులపై అత్యాచారాన్ని ఖండిస్తూ రెడ్డిమహిళాకళాశాల నుండి రాజ్‌భవన్ వరకూ నిరసన ప్రదర్శన సాగించిన విద్యార్థినులు

ప్రైవేటురంగంలో విద్యుదుత్పాదన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 21:

రాష్ట్రంలో గత ఆరేళ్ళనుంచి క్షీణిస్తున్న విద్యుత్ పరిస్థితిని చక్కదిద్దడానికి చెక్కు విద్యుత్ ప్రాజెక్టులను ప్రైవేటురంగంలో నెలకొల్పడానికి కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వానికి అనుమతి ఇచ్చిందని, దీనితోపాటు మరికొన్ని కొత్త ప్రాజెక్టులను నెలకొల్పడానికి రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని అర్థిక, విద్యుత్ శాఖలమంత్రి శ్రీ కె.రోశయ్య తెలిపారు.

సచివాలయంలో ఈ రోజు ఆయన పత్రికావిలేకరులతో మాట్లాడుతూ ప్రైవేటురంగంలో నెలకొల్పే విద్యుత్ ప్రాజెక్టులకు విద్యుత్ సంపిణీ బాధ్యతలను అప్పచెప్పడానికి రాష్ట్రప్రభుత్వం అంగీకరించలేదని కేవలం ఉత్పాదక బాధ్యతలను మాత్రమే ఇస్తున్నామని చెప్పారు.

రాష్ట్రంలో కేంద్రప్రభుత్వం అనుమతించిన విద్యుత్ ప్రాజెక్టులను నెలకొల్పడానికి నెట్టుబడులు అనుమతికి ప్రణాళికా సంఘానికి ప్రతిపాదన పంపిస్తున్నామని ఆయన తెలిపారు.

కేంద్రం అనుమతించిన విద్యుత్ ప్రాజెక్టులు ఎంతవ్యయం అయినప్పటికీ ప్రారంభించి విద్యుత్ ఉత్పాదకతను పెంచడానికి విద్యుత్ రంగానికి ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి శ్రీ రోశయ్య తెలిపారు.

రోజుకు 1.5 మిలియన్ క్యూబిక్ లీటర్ల సహజవాయువు ఆధారంగా 400 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తిచేసే ప్రాజెక్టుకు, ముద్దనూరు మొదటిదశ విద్యుత్ ప్రాజెక్టు 210 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదనకు కోల్ లింకేజికి కేంద్రం అనుమతించిందని, ముద్దనూరు మొదటిదశ ప్రాజెక్టు పనులనుకూడా ప్రారంభించామని, రెండవదశలో మరో 210 మెగావాట్ల ఉత్పాదనకు కేంద్ర విద్యుత్ అథారిటీని అడిగామని ఆయన చెప్పారు.

దక్షిణాది రాష్ట్రాలలో మొట్టమొదటిసారిగా సహజవాయువుతో విద్యుత్ ఉత్పత్తిచేసే పశ్చిమగోదావరి జిల్లా విజ్జేశ్వరం విద్యుత్ కేంద్రాన్ని ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి వచ్చే నెల 15న ప్రారంభిస్తారని, ఈ కేంద్రంలో 33 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదక సామర్థ్యంగల రెండు కేంద్రాలు ప్రారంభమవుతున్నాయనీ, మరో 33 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదక కేంద్రం ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నామని మొత్తం విజ్జేశ్వరంలో 99 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని మంత్రి శ్రీ రోశయ్య తెలిపారు.

విశాఖపట్నంలో మొత్తం 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిచేసే రెండు యూనిట్లకు కేంద్రం అనుమతి ఇచ్చిందని, ఐబివాలీ నుంచి రైల్వేలైన్లద్వారా బొగ్గుకు కేంద్రం అనుమతిఇచ్చిందని విశాఖపట్నంలో బొగ్గు ఆధారంగా మరొక విద్యుత్ ప్రాజెక్టు, ఒక్కొక్కటి 500 మెగావాట్ల ఉత్పత్తిచేసే రెండుయూనిట్లను నెలకొల్పాలని ప్రతిపాదించామని ఆయన తెలిపారు.

విశాఖలో రెండవ ప్రాజెక్టుకు 1991-92లో కేంద్రంనుంచి అనుమతి రావచ్చునని ఆశిస్తున్నామని ఆయన చెప్పారు.

విజయవాడ థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు 3వ దశకు అవసరమైన విద్యుత్ పరికరాలకు బి.హెచ్.ఇ.ఎల్.కు ఆర్డర్లు ఇచ్చామని, ఒక్కొక్క యూనిట్ 210 మెగావాట్ల ఉత్పత్తిచేసే రెండు యూనిట్లను నెలకొల్పుతామని, ఈ ప్రాజెక్టుకు తాల్చేరు నుంచి బొగ్గు సరఫరాకు అను

(మిగతా 7వ పేజీలో)

మిగులుజలాలపై నేడువిస్తృతచర్చలు

మైసూర్, ఆగస్టు 21:

ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్రలకు చెందిన వ్యవసాయఅధికారులు కృష్ణా మిగులుజలాల పంపిణీపై మంగళవారం చర్చలు ప్రారంభించారు. అనంతరం ఈ రాష్ట్రాల ముఖ్యమంత్రుల చర్చలు బుధవారం జరుగుతాయి.

ఈ అంశమై వెంటనే ఒక అంగీకారం కుదరకపోవచ్చని అధికారులు చెప్పారు. అయితే ముఖ్యమంత్రుల మధ్య కొన్ని ప్రాథమిక అంశాలపై అంగీకారం కుదరవచ్చు. వీరి ఆధారంగా సంబంధిత శాసనసభలలో చర్చలు జరుగుతాయని భావిస్తున్నారు. చర్చలు జరపనున్న ముగ్గురు ముఖ్యమంత్రులూ శ్రీయుతులు చెన్నారెడ్డి, వీరేంద్రపాటిల్, శరద్‌పవార్‌లు కాంగ్రెస్‌వారే.

మిగులు జలాల పంపిణీ అంశం తీవ్రమైనది కావడానికి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ మాజీముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు వైఖరే కారణమని ఒక అధికారి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన నిపుణుల సంఘం మిగులుజలాలు 330 టి.ఎం.సి.లుగా లెక్కకట్టినప్పటికీ దానిపై ఒక అంగీకారం కుదరలేదు. అదేవిధంగా ఏ ఒక్క రాష్ట్రంకూడా మిగులుజలాలన్నీ పూర్తిగా వినియోగించుకోగల స్థితిలో లేవు.

బచావత్ అవార్డ్ ప్రకారం మిగులు జలాల పంపిణీ విషయం 2000 సంవత్సరంలో నిర్ణయించవలసి ఉంది. అయితే అన్ని రాష్ట్రాలు ఈ వివాదం తక్షణం పరిష్కరించుకోవాలనే ఉద్దేశ్యంతో ఉన్నాయి. దానివల్ల వివిధ ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం అనుమతి లభిస్తుంది. కేంద్ర జలవనరుల సంఘం, ప్రణాళికాసంఘం 'తెలుగుగంగ' ప్రాజెక్టుకు ఇంతవరకు అనుమతి నీయలేదు. 'తెలుగుగంగ'వల్ల నుమారు 2.7 లక్షల ఎకరాల భూమి సాగు అవుతుంది.

వివాదం తక్షణం పరిష్కారం కావాలని కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ గతంలో ముఖ్యమంత్రులు మధ్యగూడా తిరుపతిలో సమావేశమైనపుడు ప్రతిపాదించారు. శ్రీ చెన్నారెడ్డి ఈ ప్రతిపాదనకు సుముఖంగా ఉన్నప్పటికీ ఆయన రాష్ట్రంలో పలువురు నుండి దీనికి వ్యతిరేకత వ్యక్తమవుతుంది.

లోక్‌సభలో గలభా

న్యూఢిల్లీ, ఆగస్టు 21:

మహిళలపై అత్యాచారాల గురించి మంగళవారమే చర్చ జరపాలని కాంగ్రెస్ సభ్యులు పట్టుపట్టడంతో లోక్‌సభలో గందరగోళం చెలరేగింది. ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన వెంటనే బహుజన సమాజ్ పార్టీకి చెందిన మాయావతి, కాంగ్రెస్‌కు చెందిన శ్రీ జగ్‌పాల్‌సింగ్ ఈ అంశాన్ని లేవనెత్తారు. పలువురు కాంగ్రెస్ సభ్యులు వారితో గొంతుకలిపారు.

మహిళలపై, ప్రత్యేకించి హరిజన స్త్రీలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయని వారు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు కొన్ని సంఘటనలు కూడా ఉదహరించారు. నిన్న అజెండాలో చర్చకు పేర్కొన్న మహిళలపై అత్యాచార అంశాన్ని ఈరోజు పేపర్లలో ఎందుకు ఉంచలేదని కాంగ్రెస్‌కు చెందిన శ్రీ కుమారమంగళం సభాపతిని ప్రశ్నించారు.

ఈ అంశంపై జరుగుతున్న గొడవను చూస్తుంటే ఇది లేవనెత్తినందుకు విచారించాలో, ఆనందించాలో తెలియడంలేదని సి.పి.ఐ.కి చెందిన శ్రీమతి గీతా ముఖర్జీ అన్నారు. తన అభ్యర్థనమేరకే ఈ అంశంపై చర్చను బుధవారంనాటికి వాయిదా వేసినట్లు ఆమె సభకు తెలియజేశారు.

ఈ అంశంపై సుమారు గంటసేపు వాదప్రతివాదాలు జరిగాయి. పలువురు సభ్యులు ఆగ్రహంతో వాదులాడుకొన్నారు. ఈ అంశంపై చర్చను బుధవారం నాల్గుగంటలకు చేపట్టనున్నట్లు శ్రీ రజనీ సభలో ప్రకటించారు. ఎజెండాలో ఒకసారి పేర్కొన్న అంశంపై చర్చను వాయిదా వేయడం కుదరదని కాంగ్రెస్‌కు చెందిన శ్రీ వసంతసాథే, పి.జె.కురియన్ తదితర కాంగ్రెస్‌సభ్యులు అన్నారు. ప్రసారభారతిబిల్లుపై చర్చ ప్రారంభించడానికి ముందే ఈ అంశంపై చర్చ మంగళవారమే జరపాలని వారు డిమాండ్ చేశారు.

మహిళలపై అత్యాచారాలు అందరికీ ఆందోళన కలిగించేవేనంటూ, అయితే దీనికి కారణంగా సభ వ్యవహారాలు ఏపేయడం సమంజసంకాదని బి.జె.పి.కి చెందిన శ్రీ అద్వానీ, సి.పి.ఎమ్.కు చెందిన శ్రీ సోమ్‌నాథ్ చటర్జీ అన్నారు. మంగళవారం సాయంత్రం ఆరు గంటల నుండి అర్ధరాత్రి వరకు ఈ అంశంపై చర్చ జరపవచ్చని వారు చేసిన సూచనను కాంగ్రెస్ సభ్యులు తిరస్కరించారు.

గోదావరి కన్నెర్ర

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 21:

రాష్ట్రంలో ఎడతెరపిలేకుండా కురుస్తున్న భారీవర్షాల మూలంగా గోదావరి దాని ఉపనదులు ఉధృతంగా పొంగి పరవళ్ళు తొక్కుతున్నవి. వివిధ ప్రాంతాలలో గోదావరి నది నీటి మట్టాలు గంట గంటకు పెరుగుతున్నాయి.

రాష్ట్రంలో భారీవర్షాలు, వరదల మూలంగా ఇప్పటివరకు 27 మంది వ్యక్తి చెందారు. తూర్పుగోదావరి జిల్లాలో ఇద్దరు, పశ్చిమగోదావరి జిల్లాలో 6గురు, నిజామాబాద్ జిల్లాలో ఇద్దరు, మెదక్ జిల్లాలో ఒకరు, రంగారెడ్డి జిల్లాలో ముగ్గురు, మహబూబ్‌నగర్ జిల్లాలో ఇద్దరు, నల్గొండ జిల్లాలో ముగ్గురు, ఆదిలాబాద్ జిల్లాలో 6గురు, గుంటూరు జిల్లాలో ఇద్దరు వ్యక్తి చెందినట్లు సచివాలయంలో కంట్రోలురూంకు సమాచారం అందింది.

రాష్ట్రంలో వివిధ జిల్లాలో 131 గ్రామాలలోని 40,326 మంది సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు సచివాలయంలో ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు ఈ రోజు పత్రికా విలేకరులకు తెలిపారు.

వరదలు, వర్షాలు సంభవిస్తున్న ప్రాంతాలలో ప్రజలకు సహాయకార్యక్రమాలు భారీఎత్తున చేపట్టడం జరిగిందని 134 సహాయక శిబిరాలనుకూడా ఏర్పాటు చేసామని ఆయన చెప్పారు.

కోస్తా జిల్లాలలో ఇప్పుడు వర్షం కుండపోతగా కురుస్తున్నందు వల్లపు ప్రాంతాలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం కొనసాగుతున్నదని, బాధితులకు ఆహారం, వసతి తదితర సహాయక చర్యలను ముమ్మరంగా చేపడుతున్నట్లు ఆ అధికారి తెలిపారు.

గోదావరి, దాని ఉపనదులు పొంగటంవల్ల ప్రకాశం బ్యారేజి వద్ద తక్కువ మిగిలిన బ్యారేజీలు, ప్రాంతాలలో నీటి మట్టం పెరిగిందని ఆయన తెలిపారు.

దుమ్ముగూడెం వద్ద 25 అడుగులు, భద్రాచలంవద్ద 58.90 అడుగులు, కూనవరంవద్ద 53.30 అడుగులు, ధవళేశ్వరం వద్ద 18.60 అడుగులు, గోదావరి నీటి మట్టం ఉన్నది ఈ నీటి మట్టం ఇంతా పెరిగే అవకాశం ఉన్నదని ఆయన తెలిపారు.

ప్రకాశం బ్యారేజివద్ద నీటిమట్టం తగ్గుముఖం పట్టేందని 11.35 అడుగుల మాత్రమే ఇప్పుడు నీటిమట్టం ఉన్నదని ఆయన తెలిపారు.

వరదలు, వర్షాల మూలంగా ఎటువంటి పరిస్థితులు సంభవించినా ఎదుర్కొనడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవలసిందిగా జిల్లా పాలనా యంత్రాంగాలకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆ అధికారి తెలిపారు.

25 గ్రామాలమునక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 21:

ఖమ్మం జిల్లాలో వరదలలో 25 గ్రామాలు మునిగిపోయాయని, 25 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని రెవిన్యూమంత్రి శ్రీ సమరసింహారెడ్డి తెలియచేశారు. గోదావరి వరద ముంపుకు గురైన ఖమ్మం జిల్లా గ్రామాలను అయన పరిశీలించి పరిశీలించారు. మంగళవారం సాయంత్రం హైదరాబాదుకు తిరిగి వెడుతూ కొద్ది సేపు గన్నవరం విమానాశ్రయంలో అగి పత్రికలు అయన విలేకరుల సమావేశంలో ప్రసంగించారు.

వంచాయతీరాజ్ మంత్రి శ్రీ చెంగారెడ్డి, సహాయ పునరావాస కమిషనర్ శ్రీ అర్జునరావు అయన వెంట ఉన్నారు. ముఖ్యమంత్రి చెంగుటూరు వెళ్లేలోగా వరదసమస్యలను అందించేందుకు ఆ ప్రాంతమంతా పూడిపడినట్లు సమరసింహారెడ్డి చెప్పారు. ఇలేజిలో వరదలు, వర్షాలకు తొమ్మిది జిల్లాలు దెబ్బతినగా ఖమ్మం, తూర్పుగోదావరి జిల్లాలలో నష్టం అపారంగా ఉన్నదని అయన చెప్పారు. మలేరియా వ్యాధివలన నలిపోయినవారు మినహా ఖమ్మం జిల్లాలో వరదలవల్ల ఎవరూ చనిపోలేదని అయన అన్నారు.

ఆందోళనవద్దు, అంతాఅప్రమత్తం!

ప్రధానిహామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 21:

ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కోడానికి భారతదళాలు పూర్తిగా సంసిద్ధంగా ఉన్నాయని ప్రధాని శ్రీ వి.పి.సింగ్ మంగళవారం లోక్‌సభకు హామీ ఇచ్చారు. కుప్వారా సెక్టార్‌లో భారత సైనిక శిబిరాలపై పాకిస్తాన్ దళాలు సోమవారం జరిపిన కాల్పులు గురించి తీవ్రంగా అందోళన చెందవలసిన పనిలేదని ఆయన అన్నారు.

జమ్ము-కాశ్మీర్‌లో వాస్తవాధీనరేఖ వద్ద కాల్పుల సంఘటనపై ప్రధాని ఒక ప్రకటన చేశారు. పరస్పర కాల్పులు ఇంకా జరుగుతున్నప్పటికీ అది మచ్చల్ సెక్టార్‌కే పరిమితమైందని చెప్పారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాబోవన్న ఆశాభావం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ ప్రభుత్వం పీవీ ఉన్నదానికి కట్టుబడి ఉండవలసిన అవసరాన్ని గుర్తించగలదని ఆయన అభిప్రాయపడ్డారు. పాకిస్తాన్ ప్రభుత్వంతో జరుగుతున్న చర్చలకు ఇది కొనసాగింపేనని ఆయన వ్యాఖ్యానించారు.

ప్రస్తుతం అమలులోవున్న ఒప్పందం ప్రకారం ఇరుదేశాలకు చెందిన సైనిక వ్యవహారాల డైరక్టర్ జనరల్స్ పరస్పరం తరచు సంప్రదించుకొంటున్నారని చెప్పారు. 'మన దళాలు ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కోడానికి సిద్ధంగా ఉన్నాయి' అని ప్రధాని స్పష్టం చేశారు.

పాకిస్తాన్ శిక్షణ పొందిన ఉగ్రవాదులు ఈ ప్రాంతం ద్వారా భారత్‌లో ప్రవేశించడానికి పలు ప్రయత్నాలు చేశారని ఆయన సభకు తెలియచేశారు.

మచ్చల్ సెక్టార్‌లోవున్న కుప్వారా సెక్టార్ పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తెల్ గ్రామానికి ఎదురుగా ఉంది. 'ఇటీవలే మనదళాలు ఇక్కడ చొరబాటుకు జరిగిన ప్రయత్నాలు గుర్తించి వాటిని విజయవంతంగా త్రిప్పికొట్టాయి' అని ప్రధాని వివరించారు. పాకిస్తాన్‌దళాలు పెద్దపెట్టున ఆయుధాలు ఉపయోగించి మన ప్రయత్నాలు నమ్ము చేయడానికి ప్రయత్నించాయని ఆయన చెప్పారు. అయితే మన దళాలకే తుది విజయం లభించిందని పేర్కొన్నారు.

పాకిస్తాన్ పత్రికలలో నిన్నటి సంఘటనకు భారత్‌దళాలు పాక్‌దళాలపై చేసిన దాడిగా పేర్కొంటూ వార్తలు వెలువడ్డాయని ప్రధాని సభకు తెలియచేశారు. దీనిని మన ప్రభుత్వం ఖండించిందన్న అన్నారు. ఒక గొడవ తలెత్తేలా పాకిస్తానీ దళాలు భారత్ శిబిరాలపైకి కాల్పులు జరిపినట్లు శ్రీ సింగ్ సభకు తెలియజేశారు. 'మనదళాలు తిరిగి తగిన రీతిలో కాల్పులు జరిపాయి. పరస్పర కాల్పులు ఆ ప్రాంతానికి పరిమితమై సాగుతున్నాయి' అని ప్రధాని వివరించారు.

పాకిస్తాన్ కాల్పులలో సైనికులకుగాయాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 21:

గత మూడు మాసాలుగా భారత సరిహద్దులలో పాకిస్తాన్ సైనికులు జరిపిన కాల్పులలో కొంత మంది భారత సైనికులు గాయపడ్డారని రక్షణశాఖ సహాయ మంత్రి శ్రీ రాజారామన్న మంగళవారం రాజ్యసభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు.

రక్షణ ప్రయోజనాల దృష్ట్యా మిగతా వివరాలను బయటపెట్టలేదని ఆయన చెప్పారు.

బోఫోర్స్ కాలపరిమితి చెప్పడం కష్టం

న్యూఢిల్లీ, ఆగస్టు 21:

బోఫోర్స్ తుపాకుల కుంభకోణంలో వివారణలు ఎప్పటికి పూర్తవుతాయో చెప్పలేక పోవడంవల్ల ప్రధాని శ్రీ వి.పి. సింగ్ మంగళవారం ఆశక్తత వ్యక్తం చేశారు. అనేకదేశాలు, చట్టపరమైన విధానాలు దీనిలో ఇమిడి ఉన్నందున వివారణ కాలపరిధి చెప్పడం కష్టమని ఆయన అన్నారు.

దీనిపై వివారణకు అర్జురు అధికారులను జెనీవా, రోమ్, బాన్, ఫ్రాంక్‌ఫర్ట్, స్టాక్‌హోమ్, జ్యూరిచ్, దుబాయ్‌లకు 15 సార్లు పంపినట్లు చెప్పారు.

ఆరోపణలపై దేవీ వద్ద ఆధారాలులేవు

న్యూఢిల్లీ, ఆగస్టు 21:

వాణిజ్య శాఖ మంత్రి శ్రీ అరుణ్ నెహ్రూ, ఇంధనశాఖ మంత్రి శ్రీ ఆరిఫ్ మహమ్మద్‌ఖాన్‌లపై మాజీ ఉపప్రధాని శ్రీ దేవీలాల్ చేసిన అవినీతి ఆరోపణలపై ఇప్పటివరకు సాక్ష్యాధారాలు చూపించలేదని ప్రధాని శ్రీ వి.పి.సింగ్ మంగళవారం రాజ్యసభకు తెలియజేశారు.

శ్రీ వి.పి.సింగ్ ఈ విషయమై లిఖితపూర్వక సమాధానమిస్తూ, శ్రీ నెహ్రూ, శ్రీ ఖాన్‌లపై చేసిన ఆరోపణలపై రుజువులు చూపించమని కోరినప్పటికీ శ్రీ దేవీలాల్ సాక్ష్యాధారాలు అందజేయలేదని తెలిపారు.

మొరాకోనుండి పాస్టరిక్ ఆసిడ్‌కు దిగుమతి చేసుకోవాలని నిర్ణయించడంలో వేరే ఒక కంపెనీనుండి లంచాలు కొనుగోలు చేసే విషయంలో వారికి ముడుపులు ముట్టాయని శ్రీ దేవీలాల్ ఆరోపించారు.

బోఫోర్స్ కుంభకోణంలో శ్రీ అరుణ్ నెహ్రూకు భాగస్వామ్యం ఉన్నదని 1987లో భారత రాష్ట్రపతి పిర్యాదు అందిన దృష్ట్యా, దీనిపై విచారణ జరపాలని జూలై 22 సి.బి.ఐ.ని ఆదేశించినట్లు శ్రీ సింగ్ వేరే ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

వడ్డి మృతికి బాబు సంతాపం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 21:

స్వాతంత్ర్యసమరయోధుడు, మాజీ పురపాలకశాఖ మంత్రి శ్రీ వడ్డిరంగారావు మృతిపట్ల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ

నిధులులేక ఆగిన ప్లాంటేషన్స్

నిర్మల్, ఆగస్టు 21: (నవవార్త) ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ అటవీశాఖ డివిజన్ పరిధిలో అనేకచోట్ల వర్షాలోల్లో పెంచిన మొక్కలు ప్లాంటేషన్ చేయకుండా వృధాగా ఉన్నట్లు తెలిసింది. ఈ వర్షాకాలంలో అనేకచోట్ల ప్లాంటేషన్‌కోసం నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ రేంజిల్లో మొక్కలు పెంచే కార్యక్రమం అధికంగా చేపట్టడం జరిగింది. రెండు లక్షల ఎనభై వేల వరకు వివిధ వృక్ష జాతులకు చెందిన మొక్కల్ని పెంచారు. వీటి గురించి కొన్ని వేల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. జూన్ మొదటి వారానికి వివిధ రేంజిల్లో పెంచిన మొక్కలు నాటడానికి సిద్ధంగా వెరినాయి. వీటిని అటవీశాఖ వారు రిజర్వ్ ఫారెస్ట్ భూముల్లో ప్లాంటేషన్ చేయడంకోసం ప్రభుత్వం నుంచి నిధులు రావాలని కాపలసి వుంది. ప్రైజల్ సెంట్ ప్లాన్ క్రింద ఈ నిధులు రావాలి. కాని ఈసారి ఇందుకోసం నిధులు విడుదల కాలేదని, వివిధ రేంజిల్లో పెంచిన మొక్కల్ని గుర్తించిన రిజర్వ్ ఫారెస్ట్ భూముల్లో నాటించి పెంచే బాధ్యతల్ని అధికారులు చేపట్టలేదని తెలుస్తున్నది. వివిధ రేంజిల్లో పెంచిన మొక్కల్ని అలాగే వదిలేస్తున్నట్లు సమాచారం అందింది. అయితే సంబంధిత అధికారులు ఏంచేయాలో తోచక ఇటీవల ఆయా మండలాలకు మొక్కల్ని సరఫరా చేస్తామని తీసుకెళ్ళమని అధికారులకు తెలిపారు. అవసరమున్నచోట్ల కొందరు వివిధ జాతుల మొక్కల్ని తెచ్చుకున్నారు. కొన్ని గ్రామాల్లోని పాఠశాలల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో తదితర చోట్ల ఎలాగూ ఉచితంగా వస్తున్నాయిగదా అని తెచ్చుకొని కొన్నింటిని సద్వినియోగం చేసినారు. ఇలా సద్వినియోగం కాగా ఇంకా వేలసంఖ్యలో మొక్కలు వృధాగా పడివున్నట్లు తెలుస్తున్నది.

ఈ విషయమై నిర్మల్ డివిజనల్ అటవీ అధికారిని హేమాంగరావ్‌ను అడగగా మొదట నిర్ణయించిన ప్రకారం అనేకచోట్ల ప్లాంటేషన్స్ చేయాలని సుమారు 2.80 లక్షల మొక్కల్ని పెంచడం జరిగినదని తెలిపారు. అయితే దీని కోసం ఈసారి ప్రత్యేకంగా ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంవల్ల ప్లాంటేషన్ కార్యక్రమం ఆగిపోయిందని వివరించారు. గత సంవత్సరం 110 ఎకరాల్లో ప్లాంటేషన్ చేసినట్లు ఈసారి కూడా 160 ఎకరాల్లో ప్లాంటేషన్ చేయాలని అధికమొత్తం వేల రూపాయల ఖర్చుతో సర్వరీల్లో మొక్కలు పెంపకం చేపట్టినట్లు ఆయన తెలిపారు.

వివిధ గ్రామాల్లో రైతులు ప్రజలు ఉత్సాహంతో మొక్కలు పెంచడానికి ముందుకు వస్తే ఆయా సర్వరీలనుంచి పొందవచ్చునని నిర్మల్ డి.ఎఫ్.ఓ వివరించారు.

మురళీధర్ ఎంపికపట్ల సర్వత్రాహర్షం

నిర్మల్, ఆగస్టు 21:(నవవార్త) ఆదిలాబాద్‌జిల్లా యువజనకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నిర్మల్ పట్టణానికి చెందిన మురళీధర్‌ను నియమించడంపట్ల కౌట్ల(బి) సింగిల్‌విండో చైర్మన్ నారాయణరెడ్డి, బీరవెల్లి సర్పంచ్ నరేందర్‌రెడ్డి, రత్నాపూర్ కాండ్లి సర్పంచ్ కె.రాంరెడ్డి, నిర్మల్ పట్టణ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు హర్షం ప్రకటించారు.

ఆదిలాబాద్ జిల్లా పార్లమెంట్ సభ్యులు పి.నర్సారెడ్డి, మాజీ డిప్యూటీ స్పీకర్, నిర్మల్ మాజీ శాసనసభ్యులు అయిండ్ల భీంరెడ్డి ఆదిలాబాద్‌జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మురళీధర్‌ను అభినందించారు.

పట్టాల పంపిణీ

ఆదోని, ఆగస్టు 21: స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఆదోని శాసనసభ్యులు పెద్దహరివణంలో 32 ఎకరాల పట్టాలు పంపిణీ చేశారు. బల్లేకల్లు గ్రామంలో 55 ఎకరాల మిగులభూమిని ఎస్.సి.లకూ, బి.సి.లకూ పంచారు.

ఫ్యాకల్టీఫోరా ప్రారంభం

తిరుపతి, ఆగస్టు 21: (నవవార్త): నాలుగు టి.టి.డి. డిగ్రీకళాశాలలకు చెందిన 'ఫ్యాకల్టీ ఫోరా'ను ఆంధ్రప్రదేశ్ కళాశాలల విద్యాకమీషనర్ శ్రీ కె. వెంకటశివయ్య ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన 'ఫ్యాకల్టీఫోరా'ను ప్రారంభించటం ద్వారా వివిధశాఖలకు చెందిన అధ్యాపకులమధ్య సంబంధాలు పెరిగి, విద్యాప్రమాణాలు పెంపొందించడానికి అవకాశం కలుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమం క్రింద వారానికి ఒకరోజు వివిధశాఖలకు చెందిన అధ్యాపకులు సమావేశమవుతారు. ఇందులో ఒకరు తమ సబ్జక్టుకు సంబంధించిన విషయాలను, అందులోని ప్రత్యేకతల నుగూర్చి వివరిస్తారు. దీనివల్ల మిగిలిన శాఖలకుచెందిన అధ్యాపకులకు, ఆ విషయంపై ఆసక్తి పెరుగుతుంది. అందువల్ల అదనపు భారంగా పరిగణించకుండా 'ఫోరా'లో అధ్యాపకులు చురుకుగా పాల్గొనాలని కమీషనర్ కోరారు.

టి.టి.డి. కళాశాలల అధ్యాపకుల సంఘ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖరనాయుడు మాట్లాడుతూ, 'ఫోరా' కారణంగా తమపై అదనపు భారం పడుతున్నది కాబట్టి, బోధనా సమయాన్ని తగ్గించవలసిందిగా కోరారు. దీనిపై కమీషనర్ తమ ఆగ్రహం వ్యక్తంచేస్తూ, టి.టి.డి. కళాశాలల అధ్యాపకులు దీనిని భారంగా పరిగణించినట్లయితే 'ఫోరా'లో పాల్గొనవలసిన అవసరం లేదని అన్నారు. అయితే శ్రీ నాయుడు అనంతరం మనస్తూర్తిగా ఈ కార్యక్రమంలో పాల్గొంటామని చెప్పటంతో వాతావరణం చల్లబడింది.

దేవస్థానం విద్యాశాఖాధికారి శ్రీ రమణ సమావేశానికి అధ్యక్షత వహించారు. తొలుత ఎస్.జి.ఎస్. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. వీరంరెడ్డి సభకు స్వాగతం పలికారు. ఎస్.వి.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. అప్పస్వామిపిళ్ళై వందన సమర్పణ చేశారు.

గ్రామస్థుల చేజిక్కిన 'నకిలీలు'

నిర్మల్, ఆగస్టు 21: అన్నలమని బెదిరించి మండలాధ్యక్షురాలి ఇంట్లో దొంగతనానికి పాల్పడిన దుండగులు గ్రామస్థులచేతచిక్కి దేహశుద్ధి చేయించుకున్న సంఘటన దిలావూర్ మండల కేంద్రంలో ఇటీవల జరిగింది.

అన్నలమని నలుగురు వ్యక్తులు మండలాధ్యక్షురాలు శ్రీమతి సువర్ణాదేవి ఇంటికివచ్చి ఇంట్లోవారిని బెదిరించగా వారిలో ఒకణ్ణి శ్రీమతి సువర్ణాదేవి కుటుంబీకులు పట్టుకుని, కేకలు వేయగా గ్రామస్థులు పోగై వారిని పోలీసులకు అప్పగించారు. దుండగులు సారంగాపూర్‌కి చెందినవారుగా పోలీసులు భావిస్తున్నారు.

నల్లగొండజిల్లా పవర్‌లూమ్ వర్కర్స్‌యూనియన్ భువనగిరిలోని 14 పరిశ్రమలకుచెందిన 250మంది కార్మికుల కోరికల సాధనకై ఆర్.డి.ఓ. ఆఫీసుకు ఊరేగింపుగా వెళుతున్న దృశ్యం.

భువనగిరి పవర్‌లూమ్ కార్మికుల ఆందోళన

భువనగిరి, ఆగస్టు 21: భువనగిరి పవర్‌లూమ్ కార్మికులపై యాజమాన్యాలు జరుపుతున్న దౌర్జన్యాలను ఖండిస్తూ గత శుక్రవారం భువనగిరిలో దాదాపు 250 మంది పవర్‌లూమ్ కార్మికులు ఆందోళన జరిపారు. అనంతరం జరిగిన సభలో పవర్‌లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తీర్మానం చేశారు. పనిలో నుండి తొలగించిన కార్మికులను వెంటనే చేర్చుకోవాలని, కార్మికుల ఉద్యోగాలను క్రమబద్ధం చేయాలని, కార్మికులకు బోనస్ ఇవ్వాలని, కార్మికులకు ఫ్యాక్టరీలో తగిన సౌకర్యాలు కల్పించాలని, నిఘా అధికారులను నియమించాలని, వారు తమ సమస్యలతో కూడిన విజ్ఞాపనాపత్రాన్ని భువనగిరి ఆర్.డి.ఓ.కి అందచేశారు.

భువనగిరిలోని బాలాజీ, శ్రీశ్రీ వీవింగ్ వర్క్స్ యాజమాని అడ్లగట్ల వెంకటేశం కార్మికులపై దౌర్జన్యంచెలాయిస్తూ రెండురోజులు శెలవు పెట్టిన కార్మికులను సైతం ఉద్యోగం నుండి తీసివేసి, అడిగిన కార్మికులను గూండాలతో కొట్టించి చూస్తున్నాడని, అతని దౌర్జన్యాలను అరికట్టించి తగిన చర్య తీసుకోవాలని నల్లగొండ జిల్లా పవర్‌లూమ్ కార్మికుల సంఘం అధ్యక్షుడు శ్రీ బట్టు రామచంద్రయ్య విజ్ఞప్తి చేశారు.

తమ కోర్కెలు తక్షణం పరిష్కరించనియెడల ఈనెల 25 నుండి నిరవధిక సమ్మెకు పూనుకుంటామని కార్మికులు హెచ్చరించారు.

మలేరియా నిర్మూలనకు చర్యలు తీసుకోవడంలేదు

నిర్మల్, ఆగస్టు 21: మండలంలోని పలు గ్రామాలలో ప్రజలు మలేరియాతో బాధపడుతున్నారని, ఇప్పటికి ఇద్దరు బాలురు మృతి చెందారని, ఆరోగ్యశాఖాధికారులు సరైన చర్యలు తీసుకోవడంలేదని దిలావర్‌పూర్ మండల సమావేశంలో కుస్లీ గ్రామసర్పంచ్‌తోపాటు పలువురు సర్పంచులు ఆందోళన వ్యక్తం చేశారు. హెల్త్ ఇన్‌స్పెక్టర్లు, వైద్యకేంద్రాల డాక్టర్లు నిర్లక్ష్యంగా వుంటున్నారని వారు ఆరోపించారు.

హెల్త్‌ఇన్‌స్పెక్టర్లు 15 రోజులకు ఒకసారి గ్రామాలను సందర్శించినపుడు సర్పంచ్‌లు తమ అవసరాలను తెలియచేయాలని, హెల్త్‌ఇన్‌స్పెక్టర్ల పనితీరు బాగోనపుడు అలాంటివారిపై ఫిర్యాదులు అందితే తగిన చర్యలు తీసుకుంటామని వైద్యాధికారి తెలియచేశారు. వైద్య సిబ్బంది కొరత కూడా వుందని ఆయన అన్నారు. ఈ సమావేశానికి మండలాధ్యక్షురాలు శ్రీమతి ప్రొద్దుటూరు సువర్ణాదేవి అధ్యక్షత వహించారు. కొన్ని గ్రామాలకు డి.ఆర్.డి.ఎ. రుణాలు సరిగా అందడంలేదని, సమావేశాల్లో మాత్రం అధికారులు అన్నీ సవ్యంగా వున్నాయని చెపుతున్నారని కాల్వ గ్రామ సర్పంచ్ శ్రీ మానిక్‌రెడ్డి ఆరోపించారు.

గాలికుంటు వ్యాధి సోకిన పశువులతో ఇతర పశువులను కలపకుండా తగిన వైద్యం చేయించాలని వైద్యాధికారి సర్పంచులను కోరారు. మండలంలో ఇప్పటివరకు 453 ఇండ్ల నిర్మాణం చేపట్టి 193 ఇండ్లు పూర్తిచేసినట్లు గృహనిర్మాణశాఖాధికారి సమావేశంలో తెలిపారు. సమావేశాలకు హాజరుకాని అధికారులపై చర్య తీసుకోవాలని సర్పంచులు డిమాండ్ చేశారు.

సామ్యవాదానికి ఊతం

'మువ్వల చేతికర్ర'

ప్రొద్దుటూరు, ఆగస్టు 21: వర్తమానకవులు సామాజికతత్వంతో పాటు శిల్పసుందరంగా వచనకవిత్వాన్ని రచిస్తున్నారని ఇది గొప్ప విషయమని ప్రముఖ సాహిత్య విమర్శకులు శ్రీ అడ్డేపల్లి రామమోహనరావు అన్నారు.

ప్రొద్దుటూరులో ఇటీవల జరిగిన ఉమ్మడిశెట్టి సాహితీ అవార్డు ద్వితీయ ప్రదానసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సభకు మాజీ ఎమ్మెల్సీ చైర్మన్ శ్రీ ఐ.నుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. 'మువ్వల చేతికర్ర' వచన కావ్యకర్త శ్రీ శిఖామణికి సాహితీ అవార్డును ప్రదానం చేసి సత్కరించారు. ఈ సభలో 'వచనకవిత సామాజిక తత్వం' అన్న అంశంపై శ్రీ అడ్డేపల్లి రామమోహన్‌రావు ప్రసంగించారు.

'మువ్వల చేతికర్ర' వచన కావ్య రచయిత శ్రీ శిఖామణి (శశశ్రీ), పెట్టుబడిదారీ సమాజం నుండి సామ్యవాద సమాజానికి ప్రయాణం కట్టిన వ్యక్తి చేతికందిన ఊతకర్ర అని పేర్కొన్నారు. ఈ సభలో శ్రీ నరాల రామారెడ్డి, శ్రీ మల్లేశ్వరరావు, అవార్డ్ కమిటీ కార్యదర్శి శ్రీ రాధేయ, కమిటీ అధ్యక్షులు శ్రీ ఉమ్మడిశెట్టి సుబ్బారాయుడు, శ్రీ ఎస్సార్.ప్రతాపరెడ్డి, శ్రీ మల్లెం చెన్నకేశవులు, శ్రీ ఎం.సి.నాగన్న తదితరులు ప్రసంగించారు. ఈ సభలో ప్రత్యేక అవార్డును ఉత్తమ ఉపాధ్యాయుడు శ్రీ రామస్వామికి అందజేశారు.

తిమ్మాజీపేటకు బస్‌స్టేషన్

నాగర్‌కర్నూల్, ఆగస్టు 21: తిమ్మాజీపేట మండల కేంద్రంలో కానీ, పరిసర గ్రామంలోకానీ 33/11 విద్యుత్ సబ్‌స్టేషన్‌ను నెలకొల్పనున్నట్లు జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జి.సుధాకరరెడ్డి తెలిపారు. ఇటీవల మహబూబ్‌నగర్‌జిల్లా నాగర్‌కర్నూల్ డివిజన్‌లోని తిమ్మాజీపేట మండల సర్వసభ్యసమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమావేశానికి మండలాధ్యక్షులు శ్రీ జి.నరాదేవయ్య అధ్యక్షత వహించారు. మండల కేంద్రంలో బస్‌స్టేషన్ నిర్మాణం చేపడతామని ఆయన తెలిపారు.

తిమ్మాజీపేట మండలానికి 30 సామూహిక వ్యవసాయబావులు మంజూరు చేసినట్లు జిల్లా షెడ్యూల్డ్‌కులాల సహకారసంస్థ అధికారి శ్రీ ప్రసాదరావు తెలిపారు.

ఇటీవల కురిసిన భారీవర్షాలకు తిమ్మాజీపేట మండలంలో 500 గృహాలు కూలిపోయాయనీ, వారికి రు.500నగదు, జత బట్టలు, 10రోజులకు సరిపడే బియ్యం సరఫరా చేయవలసినదిగా మండలాధ్యక్షుడు శ్రీ నరాదేవయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

భువనగిరి సబ్‌జైలుకు టి.వి.

అలేరు, ఆగస్టు 21: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా లైన్స్‌క్లబ్ ఆఫ్ ఫోర్ట్ భువనగిరి, సబ్‌జైలులోని ఖైదీల విజ్ఞానానికి బ్లాక్ అండ్ వైట్ పోర్టబుల్ టెలివిజన్‌ను బహుమతి ఇచ్చిందని క్లబ్ అధ్యక్షుడు శ్రీ ఎ. ఆర్. సరోవర్ తెలిపారు. లైన్స్‌క్లబ్ ఆఫ్ ఫోర్ట్ భువనగిరి కిసాన్‌నగర్ కార్యాలయంలో పతాకావిష్కరణ అనంతరం వైశ్యక్లబ్ సౌజన్యంతో 40 మంది పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేయడం జరిగిందని ఆయన చెప్పారు. అలాగే భువనగిరి వాణీ విద్యాలయంలో జరిగిన మరో కార్యక్రమంలో ప్రతిభా పోటీలలో విజేతలైన విద్యార్థులకు, బహుమతులందజేశామన్ క్లబ్ అధ్యక్షుడు తెలిపారు.

రైతు రుణాలు మాఫీ చేయాలి

అమడగూరు, ఆగస్టు 21: మండలంలోని రెవిన్యూ సిబ్బంది, గణాంకశాఖ అధికారులు కరువు పరిస్థితుల్ని గుర్తించక పోయినందువలనే అమడగూరు మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రభుత్వం ప్రకటించలేదని బి.జె.పి. కార్యకర్త శ్రీ తె. సుబ్బారావు విమర్శించారు.

రాష్ట్రవ్యాప్తంగా బి.జె.పి. 'రుణవిమోచన' పథకంకోసం ఆందోళన చేపట్టిందని, ఆయన తెలిపారు. సహకార రుణాలచూపీలో కేంద్ర ప్రభుత్వం 50 శాతం భరిస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం మిగతా సగభాగాన్ని చెల్లించి, రుణాలు మాఫీ చేయడానికి సంసిద్ధత వ్యక్త పరచకపోవడాన్ని ఆయన విమర్శించారు.

ఆసుపత్రి కార్యదర్శుల వార్షిక సమావేశం

హైదరాబాదు, ఆగస్టు 20: ఎ.పి.ఆసుపత్రుల కార్యదర్శుల సంఘం ఇటీవల సమావేశమై సంఘం వార్షిక సమావేశం కాకినాడలో సెప్టెంబరు 8వ జరపాలని నిశ్చయించింది. మాజీ డిప్యూటీ డైరెక్టరు శ్రీ సి.హెచ్. షణ్ముగరావు కోశాధికారి శ్రీ ఎం. రంగారావుల మృతికి విచారం వెలిబుచ్చారు. వారి స్మృత్యర్థం రెండు నిముషాలు మౌనం పాటించారు.

మేయర్ రాజీనామాపై భిన్నాభిప్రాయాలు

విశాఖపట్నం, ఆగస్టు 21: (నవవార్త): విశాఖమేయర్ ఎన్నిక చెల్లదంటూ విశాఖపట్నంలోని ఎన్నికల ట్రిబ్యూనల్ చెప్పినందున తన పదవికి రాజీనామా ఇవ్విన శ్రీ డి.వి. సుబ్బారావు సత్సంప్రదాయం పాటించారని విశాఖలో కొందరు అయన్ని ప్రశంసించగా, ఆయన రాజీనామాలో ఈయనవసరంలేదని, తన రాజీనామాలోని ఉపసంహరించుకోవసినదిగానూ కొందరు సలహా ఇచ్చారు.

ఎన్నికల ట్రిబ్యూనల్‌గానూ, జిల్లా జడ్జీగానూ వ్యవహరిస్తున్న శ్రీ పి. రంగయ్యమేయర్ పోటీచేసిన అభ్యర్థులలో ఒకరయిన శ్రీ పి.వి. చలపతిరావు (బి.జె.పి.) 1987 మే నెల 17వ దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్‌పై నరిగా మూడు సంవత్సరాల మూడు నెలల అనంతరం నిన్న 17వ తీర్పు ఇస్తూ, ఎన్నికలో అనేక సాంకేతికపరమయిన అవకతవకలు జరిగినట్లు పేర్కొన్నారు. జడ్జిమెంటు 5 2 పుటలు వుంది. ఎన్నికలో ఓటర్లజాబితా నిర్దుష్టంగాలేదని, 163 మంది ఓటర్లని జాబితాలో చేర్చలేదని, వార్డులు విభజన చేసినపుడు, అభ్యంతరాలు తెలుపడానికి నిబంధనలమేరకి గడువు ఈయలేదని, ఓటర్లకి గుర్తింపు కార్డులు జారీ చేయడంలో నిబంధనలు పాటించలేదని, ఎన్నికల రోజుకి ముందు రోజు సాయంత్రం వరకూ ఓటర్లకి గుర్తింపు కార్డులు అందచేయడం నిబంధనలకి వ్యతిరేకం అని బురఖాపద్ధతిలో వున్న ముస్లిమ్ మహిళలకి ఫొటోగ్రాపులు తీయడానికి మహిళా ఫొటోగ్రాఫర్‌ని నియమించినట్లు చెప్పడమేకాని, మహిళా ఫొటోగ్రాఫర్లని నియమించినట్లు సాక్ష్యాధారాలు చూపలేదని, ఓటర్ల జాబితాలు డివిజన్లవారీగా వుండాలవి ఎన్నికల నిబంధన వుండగా జాబితాలు ఆయా ప్రాంతాలవారిగా తయారుచేశారని, ఎన్నికకి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే సెక్షన్ 33 నోటిఫికేషన్ అయిన తరువాత కొంత వ్యవధి ఇచ్చి కార్పొరేషన్ జారీ చేయవలసిన సెక్షన్ 24 నోటిఫికేషన్ జారీ చేయాలి. కాని నిబంధనకి వ్యతిరేకంగా రెండు నోటిఫికేషన్లు ఒకేరోజున జారీ చేయడం జరిగింది. ఓట్ల లెక్కింపుకి బాలెట్ పెట్టె తెస్తూవుంటే, దారిలో బాలెట్ పెట్టెలు తస్కరించబడ్డాయి. ఈ కారణాన సాయంత్రం ప్రకటించవలసిన ఎన్నికల ఫలితంమరునాడు ప్రకటించబడింది. ఓట్ల లెక్కింపులో తస్కరించబడిన బ్యాలెట్ పెట్టెలలో ఓట్లకి సరిఅయిన లెక్క చెప్పలేదు. ఈ కారణాలవలన మేయర్ ఎన్నిక చెల్లనేరదని ఎన్నికల ట్రిబ్యూనల్ తీర్పు చెప్పింది.

మేయర్‌పై తీర్పుకాదు

మేయర్ శ్రీ సుబ్బారావు ఎన్నికలలో అవినీతికి పాల్పడినట్లు తీర్పులో ఎక్కడాలేదని, నిబంధనలు పాటించలేదనే తీర్పులో చెప్పబడిందని, కనుక శ్రీ సుబ్బారావు రాజీనామా చేయవలసిన అవసరంలేదని కొందరు తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు.

తీర్పులో శ్రీ సుబ్బారావుని వ్యక్తిగతంగా నిందించకపోయినా, ఎన్నికలు నిబంధనలకి వ్యతిరేకంగా జరిగినట్లు తీర్పు చెప్పడంవలన, నిబంధనలకి వ్యతిరేకంగా జరిగిన ఎన్నికలో నెగ్గిన మేయర్ రాజీనామా చేయడం ఉత్తమ సాంప్రదాయమే అవుతుందని మరికొందరు వ్యాఖ్యానించారు. ఈ నెల 24న జరుగనున్న కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో శ్రీ సుబ్బారావు రాజీనామాను ఆమోదానికి పెడతామని కమిషనర్ శ్రీ ఎస్.పి. సింగ్ తెలియచేశారు. కార్పొరేషన్‌లో కాంగ్రెస్‌కి 26 ఓట్లు, టి.డి.పి.కి 22 ఓట్లు, తదితరులకి 5 ఓట్లు వున్నాయి. ప్రస్తుతం కార్పొరేషన్‌లో 49 మంది కార్పొరేటర్లు, ముగ్గురు ఎమ్.ఎల్.ఎ.లు, ఒక పార్లమెంటు మెంబరు, వెలసి 53 మంది వున్నారు.

విశాఖపట్నంలో ప్రధానమైన పదవులు మేయర్ "వుడా" చైర్మన్, జిల్లా పరిషత్ చైర్మన్‌లు. ఈ మూడు పదవులలోనూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థులే వుండేవారు. గత ఎన్నికలలో "వుడా" చైర్మన్ శ్రీ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి పార్లమెంటుకి పోటీ చేసే ముందు ఆదర్శప్రాయంగా "వుడా" చైర్మన్ పదవికి రాజీనామాచేసి ఎన్నికలలో దిగారు. ఎన్నికలలో ఓటమిచెందారు. తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో "వుడా" చైర్మన్‌గా నేటివరకూ ఎవర్ని నియమించలేదు. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ బాకూరి చినలప్పలరాజుతో టి.డి.పి.కి భేదాప్రాయాలు కలిగి, ఆయనని ఇటీవల టి.డి. పి. నుంచి తొలగించారు. ఈ విధంగా ప్రధానమైన ఈ రెండు పదవులూ తెలుగుదేశం చేజారిపోయాయి. మేయర్ శ్రీ సుబ్బారావు రాజీనామాతో మూడవ పదవికూడా టి. డి.పి.చేజారింది. శ్రీ సుబ్బారావు పదవులకోసం ప్రాకులాడే మనస్తత్వంకాదు. కనుక రాజీనామాని ఉపసంహరించుకోకపోవచ్చు.

కార్పొరేషన్ రద్దు చేయాలి

ఎన్నికల పిటిషన్ దాఖలు చేసి, విజయం సాధించిన శ్రీ పి.వి. చలపతిరావు (బి.జె.పి.) ట్రిబ్యూనల్ తీర్పుపై తన అభిప్రాయం తెలియజేస్తూ, "ఎన్నికలు నిబంధనలకి వ్యతిరేకంగా నిర్వహించినట్లో, కనుక ఈ ఎన్నిక చెల్లదని తీర్పులో చెప్పబడింది. కనుక ఇది మేయర్ ఎన్నికకి మాత్రమే పరిమితంకాదు. కార్పొరేటర్ల ఎన్నికకికూడా ఈ తీర్పు వర్తిస్తుంది. కనుక మొత్తం కార్పొరేషన్‌ని రద్దుచేసి, తిరిగి ఎన్నికలు నిర్వహించాలి" అన్నారు. "శ్రీ సుబ్బారావుపై మాకు వ్యక్తిగతమైన వ్యక్తిలేదు. ఎన్నికల నిబంధనలమేరకి ఎన్నికలు నిర్వహించలేదు. అదేదే నా వాదన" అని కూడా శ్రీ చలపతిరావు అన్నారు.

కార్పొరేషన్‌వారే అపీలు చేయాలి

మేయర్ సుబ్బారావు వ్యాఖ్యానిస్తూ, తీర్పులో వ్యక్తిగతంగా నాపై ఎటువంటి నిందలూలేవు. కనుక తీర్పుపై "వద్దే" తెచ్చే అభిప్రాయంకాని, హైకోర్టులో అపీలు చేసే అభిప్రాయంకాని ప్రస్తుతానికిలేదు. ఎన్నికల నిబంధనలు పాటించలేదని తీర్పులో చెప్పడంవలన నుసిసిపల్ కార్పొరేషన్ అపీలు చేయవచ్చు అని అన్నారు. తెలుగుదేశం పార్టీ అర్బన్ జిల్లా నాయకుడు శ్రీ కె. గంగిరెడ్డి తీర్పుపై వ్యాఖ్యానిస్తూ, శ్రీ సుబ్బారావు రాజీనామా ఈయడం సమంజసంకాదని అన్నారు. పట్టణంలో చాలా మంది పెద్దల అభిప్రాయంకూడా అదేనని శ్రీ గంగిరెడ్డి అన్నారు.

మేయర్ శ్రీ సుబ్బారావు తన రాజీనామా పత్రాన్ని కమిషనర్‌కు అందచేశారు. రాజీనామా పత్రం వెంటనే ఉపసంహరించుకోకపోతే ఈ 24న జరిగే కార్పొరేషన్ సర్వసభ్యసమావేశానికి చర్చకి వస్తుంది. కాంగ్రెస్ పార్టీ మెజారిటీ కలిగిన కార్పొరేషన్‌లో ఈ రాజీనామా ఆమోదించే అవకాశంవుంది.

తుఫాన్ బాధిత ప్రాంతాలలో విద్యార్థుల ఫీజులు రద్దు చెయ్యాలని కోరుతూ నిరాహారదీక్ష చేస్తున్న విద్యార్థులు. సోమవారం విజయవాడ ఎన్.ఆర్.ఆర్. కళాశాల వద్ద రాస్తారోకో చేస్తున్న దృశ్యం.

ఆర్.టి.సి. బస్సుదోపిడీ

నెల్లూరు, ఆగస్టు 21: [నవవార్త] : ప్రయాణీకులుగా ఆర్.టి.సి. బస్సులో ఎక్కిన దుండగులు నెల్లూరు జిల్లాలోని గూడూరు సమీపంలో గల మనబోలు వద్ద బస్సును దోపిడీ చేసి దాదాపు లక్ష రూపాయల విలువ చేసే నగలు, దాదాపు 5 వేల నగదు ప్రయాణీకుల నుండి దోచుకొన్న సంఘటన శనివారం అర్ధరాత్రి జరిగింది. గుంటూరు డిపోకు చెందిన ఎ.ఇ.జడ్ 4411 నెంబరు గల ఆర్.టి.సి. బస్సు తిరుపతి నుండి గుంటూరుకు బయలుదేరగా అందులో ఇద్దరు వ్యక్తులు తెనాలికి మరో ఇద్దరు గుంటూరుకు టిక్కెట్లు తీసుకొని ప్రయాణీకుల్లా ఎక్కి కూర్చున్నారు. తిరుపతి నుండి ప్రయాణిస్తూ వస్తున్న నలుగురు దుండగులు గూడూరు దాటిన తరువాత మనుబోలు సమీపంలో తమ వద్ద వున్న మారణాయుధాల్ని వెలికితీసి బస్సును ఆపమని డ్రైవర్ వద్దకు వెళ్ళి బెదిరించారు. డ్రైవర్ బస్సు నిలపడంతో ఒక దుండగుడు డ్రైవర్ వద్ద వుండగా మరో ముగ్గురు ప్రయాణీకులకు కత్తులు చూపించి భీభత్సాన్ని సృష్టించారు. అర్ధరాత్రి నిద్రలో వున్న ప్రయాణీకులు నిద్ర నుండి తేరుకునే సరికి దుండగుల చేతుల్లో మారణాయుధాలు చూసి భయభ్రాంతులయ్యారు. ఎవరికి వారు తమ ప్రాణాల్ని గుప్పిట్లో పెట్టుకొని దాదాపు లక్ష రూపాయలు విలువ చేసే 40 సవర్ల బంగారు నగల్ని ప్రయాణీకులు దుండగులకు ఇచ్చివేసారు. అలాగే పదకొండు వందల రూపాయల నగదును దుండగులు దోచుకొన్నారు. కండక్టర్ వద్ద వున్న 3 వేల అయిదు వందల పైచిలు ఆరు రూపాయల్ని కూడా దుండగులు దోచుకొన్నారు. బస్సు ఆగిన ప్రాంతం అంతా చీకటిగా వుండటాన్ని, జనసంచారం లేకపోవడాన్ని దుండగులు దోపిడీ చేయడానికి అనుకూల ప్రదేశంగా ఎన్నుకొని, తమ దోపిడీ కార్యక్రమం చేసుకొని బస్సుదిగి చీకటిలో కనుమరుగైపోయారు.

అభివృద్ధికృషికి ముందుండేది యువత

తోగిసేటి, ఆగస్టు 21:(నవవార్త) పట్టణ ప్రాంతాలలో కాని గ్రామీణప్రాంతాలలో కాని విద్యార్థులు, యువకులు కలసి ఎలాంటి అభివృద్ధి పనులను చేపట్టినా పూర్తి చేస్తారని అల్లాడుగుంట మండలంలోని మందాపురం గ్రామంలో 20వ తేదీవరకు ఎన్.ఎస్.ఎస్. శిబిరం నిర్వహిస్తున్న ఆఫీసర్లు శ్రీ రాజేశం, శ్రీ మురళీధర్ అన్నారు. ఈ కార్యక్రమానికి తోగిసేటి నెహ్రూస్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సుమారు 70మంది పాల్గొన్నట్లు వారు చెప్పారు. విద్యార్థులు మా గ్రామాన్ని ఎంపిక చేసుకొని అభివృద్ధిపనులు స్వయంగా చేయడం, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన మందాపూర్ సర్పంచ్ శ్రీ కె.రాజయ్య కృషి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తోగిసేటి మున్సిఫ్‌కోర్టు న్యాయవాది శ్రీ ఎం.సంగమేశ్వర్ పాల్గొన్నారు.

ఆరోగ్య కార్యకర్తలు కావాలి

అమడగూరు, ఆగస్టు 21: అమడగూరు మండలం పెద్దమపల్లి గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రంలో నలుగురు మంచి మహిళా కార్యకర్తలు, పురుష కార్యకర్త లేక లోపాలు అయిన అభ్యర్థులు పనిచేయాలని గ్రామం సర్పంచ్ శ్రీ [illegible] తెలిపారు. గ్రామంలో నిరక్షరాస్యులు ఇంకా తక్కువేనని అయన అన్నారు. సమాజాభివృద్ధి కార్యక్రమాలు కేవలం పురుషులతో మాత్రమే ఇటువంటి ప్రయత్నం చేయడానికి ఆరోగ్యకార్యకర్తల్ని నియమించడం జరుగుతుందని అయన విజ్ఞప్తి చేశారు.

దినఫలం

బుధవారం
22-8-1990
గంటల పంచాంగం

శ్రీ ప్రమోదనామ సం. భాద్రపదమాసం, శు. విదియ : బుధవారం.

1990 సంవత్సరం ఆగస్టు 22, బుధవారం, బుధ: శు. విదియ : సా. 4

రసాయనికాయుధాలనుంచి ఎరువులు?

రసాయనికాయుధాల నిల్వల్లో 80 శాతం కోత విధించి ఆ తదనంతరం యీ ఆయుధాల పూర్తి నిర్మూలకు చిత్తందం కుదుర్చుకోవాలని సోవియట్, అమెరికా దేశాలు వాషింగ్టన్ శిఖరాగ్ర సభలో అంగీకరించాయి. ఎంతో ఆదర్శ ప్రాయమయిన యీ నిర్ణయం అమలు జరిగితే ప్రపంచానికి ఎంతో మేలు జరిగే మాట నిజమే. కానీ రసాయనిక ఆయుధాలను నిర్మూలించడంకన్నా వాటిని ఉత్పత్తి చేయడమే చాలా సులభమని నిపుణుల అభిప్రాయం.

అమెరికా, సోవియట్ యూనియన్‌లు రసాయనిక ఆయుధాల నిర్మూలనను 1992 సంవత్సరాంతానికి ప్రారంభించి 2002 సంవత్సరంనాటికి పూర్తి చేస్తాయి. ఆ సమయానికి ఉభయుల వద్ద కేవలం 5 వేల టన్నుల రసాయనికాయుధాలు మాత్రమే వుంటాయి. ఇంతకాలం క్రితం తన వద్ద 50 వేల టన్నుల రసాయనికాయుధాలు వున్నట్టు సోవియట్ యూనియన్ ప్రకటించింది. కానీ ఈనాడు సోవియట్ యూనియన్ వద్ద 40 వేల టన్నులకు మించిలేవు. వీటిని వి ఎక్స్, సరిన్, సోమన్, మస్టర్డ్‌గాస్, ల్యూసైట్ వంటి పేర్లతో పిలుస్తారు. ఈ ఆయుధాలన్నీ సోవియట్ దేశ భూభాగంలోనే వున్నాయి. తూర్పు జర్మనీ, ఇతర వార్సా సంధి దేశాల్లో సోవియట్ యూనియన్ వీటిని మోహరించివున్న పాశ్చాత్య పత్రికల ఆరోపణలు నిరాధారమని ఇటీవల పశ్చిమ జర్మనీకి చెందిన ఒక సాంకేతిక సంస్థ తూర్పు జర్మనీలో ఎరువుల తనిఖీలో వెల్లడైంది.

రసాయనిక ఆయుధాల నిర్మూలనలో సోవియట్ యూనియన్ ఎంతో అనుభవం గడించింది. 1970 నుంచి ఇంతవరకూ సోవియట్ యూనియన్ 438 టన్నుల పరిమాణం గల వివిధ రకాల రసాయనిక ఆయుధాలను ధ్వంసం చేసింది.

ఆయుధాగారాల్లో నిల్వచేసిన రసాయనిక ఆయుధాలను నిర్మూలించకుండా వాటిని ఎరువులుగా మార్చడానికి వీలుంటుందా? కొన్ని పాస్టరన్ టాక్సిక్ పిక్రెంట్స్‌ను ఎరువుల ఉత్పత్తికి వినియోగించవచ్చునని. కానీ ఇందుకు చాలా ఖర్చు అవుతుంది. మరొక విషయం ఎరువులతో కలిగించిన రసాయనిక ఎరువులవల్ల ప్రజలలో ప్రతికూలభావాలు నెలకొని రసాయనిక ఆయుధాల నుంచి తయారు చేసిన ఎరువులను వాడలానికి ముందుకు వస్తారని భావించడం కష్టం. అందుచేత ప్రాణాంతకమైన రసాయనిక ఆయుధాలను పూర్తిగా ధ్వంసం చేయడమే ఎంతో ఉత్తమం, అవశ్యకం.

విశ్వదర్శనం

ధూమపాన ప్రియులకు ఫ్రెంచ్ విమానాలు!

పొగ త్రాగడాన్ని నిషేధించడంలో బ్రెజిల్ మరో అడుగుముందుకు వేసింది. నిజ్జ సమయిన బహిరంగ ప్రదేశాలలో పొగత్రాగడాన్ని నిషేధించిన బ్రెజిల్ యిప్పుడు విమానాలలో ప్రయాణించే వారికి కూడా దానిని వర్తింప జేయాలనుకుంటోంది. రెండు గంటలు, అంతకు తక్కువ కాలం ప్రయాణం చేసే విమానాలలో ప్రయాణికులు ఇక నుంచి పొగత్రాగడానికి వీలులేదు. రియో డిజనీరో, సావోపాలో, బ్రాసిలియాల మధ్య తిరిగే విమానాలకు యిది ఎక్కువగా వర్తిస్తుంది. అయితే పొగత్రాగే వారి కోసం ప్రత్యేక షటిల్ సర్వీసులను ప్రవేశపెట్టాలని కూడా బ్రెజిల్ ఆలోచిస్తోందట! ఇది కొంత ఊరట కల్గించే సంగతే కదా! బ్రెజిల్‌లో 550 లక్షల మంది ధూమపాన ప్రియులు వున్నారు!

బాలలస్థితిగతులపై శిఖరాగ్రసభ

ప్రపంచ బాలల స్థితిగతులను చర్చించడానికి సెప్టెంబర్ 29-30 తేదీల్లో ఐ.రా.స కేంద్ర కార్యాలయంలో ప్రప్రథమంగా ఒక ప్రపంచ శిఖరాగ్ర సభ జరగనున్నది. ఈ శిఖరాగ్ర సభలో దాదాపు 60 దేశాలకు చెందిన ప్రభుత్వాధినేతలు పాల్గొనవున్నారు.

బాలల వికాసానికి, మనుగడకు, సంరక్షణకు పోషణ కల్పించే ఒక అంతర్జాతీయ విధానానికి ఈ శిఖరాగ్ర సభ ఒక శక్తివంతమయిన రాజకీయ ప్రోత్సాహాన్ని కల్పించగలదనీ, ఇటువంటి విధానాన్ని అమలు జరిపితే రానున్న పది సంవత్సరాల కాలంలో బాలలకు బంగారు భవిష్యత్తు కల్పించగలదనీ శిఖరాగ్ర సభ నిర్వాహకులు ఆశిస్తున్నారు. యునిసెఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జేమ్స్ గ్రాంట్, ఐ.రా.సలో కెనడా శాశ్వత ప్రతినిధి డెస్పార్డియర్ శిఖరాగ్ర సభ సన్నాహాల్లో చురుకుగా పాల్గొంటున్నారు.

ప్రపంచ బాలలవల్ల ప్రస్తుతం కొనసాగుతున్న విధానంలో ఎటువంటి మార్పు తీసుకురాకపోతే 1990 దశకంలో 100 మిలియన్‌లకు పైగా బాలలు మృత్యువాతపడే ప్రమాదం వుందని యునిసెఫ్ నివుణులు హెచ్చరించారు. సకాలంలో చర్యలు తీసుకుంటేట్లయితే అతితక్కువ ఖర్చుతో 50 శాతం మంది బాలల ప్రాణాలను కాపాడవచ్చని వారి అభిప్రాయం. యునిసెఫ్ అంచనాల ప్రకారం ప్రపంచంలో ప్రతి రోజూ 40 వేల మంది బాలలు మరణిస్తున్నారు. అయితే 1980 దశకంలో ప్రపంచ దేశాలు పిల్లలు జబ్బులు వాటి నివారణలో గడించిన అనుభవాన్ని జాగ్రత్తగా సద్వినియోగం చేస్తే 50 శాతం మంది బాలల ప్రాణాలు కాపాడవచ్చు. చేయవలసిందల్లా ఈ వ్యాధుల నివారణకు అనువరించే పద్ధతులను ప్రపంచంలోని బాలలందరికీ అందుబాటులోకి తేవాలి.

అమెరికా అధ్యక్షుడు హార్డి బుష్, బ్రిటిష్ ప్రధాని మార్గరెట్ థాచర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఫ్రాంకోయిస్ మిట్టరాండ్, జెకోస్లావేకియా, వెనిజులా, యుగోస్లావియా, జింబాబ్వే, టర్కీ, కెనడా, ఈజిప్టు, మాలి, పాకిస్తాన్, స్వీడన్ తదితర దేశాల నాయకులు శిఖరాగ్ర సభలో పాల్గొంటారు.

ఈ శిఖరాగ్ర సభలో పాల్గొనడానికి తమ అంగీకారం తెలియజేస్తూ ఇంతవ్వో దేశాల నాయకులవద్దనుంచి ప్రతి రోజూ లేఖలు అందుతున్నాయని యునిసెఫ్ అధికారి తెలియజేశారు. ప్రపంచ బాలల సమస్యలు చర్చించేందుకు ఒక శిఖరాగ్ర సభ జరపబోవడం ఇదే ప్రథమం.

అణుపరీక్షలతో దద్దరిల్లిపోతున్నవిశ్వం

హిరోషిమా నగరంపై అమెరికా అణుబాంబు వేసి ఇప్పటికి 45 సంవత్సరాలు అయింది. ఆ దాడిలో కాలిబూడిదయిన లక్షలాది అమాయక జపాన్ ప్రజల స్మృతికి ఆగస్టు 6వ తేదీన యావత్తు ప్రపంచ ప్రజలు నివాళులు అర్పించారు. ఆరోజున ప్రపంచం నలుమూలలనుంచి అనేక వేలమంది ప్రజలు, అంతర్జాతీయ యుద్ధవ్యతిరేక సంస్థల ప్రతినిధులు హిరోషిమాలోని స్మారక శాంతి ఉద్యానవనంవద్ద సమావేశమై అణుబాంబు దాడిలోనూ, ఆ తరువాత రేడియోధార్మిక ప్రభావం మూలంగా మరణించిన 200,000 ప్రజల స్మృతికి శ్రద్ధాంజలి ఘటించారు.

అణుబాంబు దాడి జరిగి 45 సంవత్సరాలు అయినా హిరోషిమా ప్రజలు యీనాటికీ దానికి మూల్యం చెల్లిస్తూనే ఉన్నారు. గత సంవత్సరం రేడియేషన్ మూలంగా చనిపోయిన 4,624 మంది హిరోషిమా పౌరుల జాబితాను ఆ స్మారకచిహ్నం వున్నదుల్లో భద్రపరిచారు. అణ్వాయుధాలు కలిగి వున్న అన్ని దేశాలు నిరాయుధీకరణ మార్గాన్ని అనుసరించాలని ఆ సందర్భంగా విడుదల చేసిన ఒక శాంతి ప్రకటన విజ్ఞప్తి చేసింది. ప్యూహాత్మక దాడి ఆయుధాలలో కోత విధించడానికి సోవియట్ యూనియన్, అమెరికా దేశాలు కుదుర్చుకున్న చిత్తందంవల్ల శాంతి ప్రకటన హర్షం వెలిబుచ్చింది.

హిరోషిమామీద అణుబాంబు ప్రయోగించిన మూడవరోజున అమెరికా నాగసాకి పట్టణంమీద మరో అణుబాంబును పేల్చింది. ఆ రెండు దాడులలోనూ లక్షా 50 వేల మంది కాలి బూడిదయ్యారు. మరో 60 వేల మంది రేడియేషన్ మూలంగా చనిపోయారు. అధికారం 1945 ఆగస్టు 6వ అణుశకం మానవాళి చరిత్రలో అతి విషాదకరితంగా ఆరంభమైంది. అదృష్టవశాత్తూ 1945 ఆగస్టు తరువాత, ప్రపంచంలో మరెక్కడా ఇంతవరకూ అణ్వాయుధాల ప్రయోగం జరగలేదు. కానీ అణుమారణహోమం ప్రమాదం మానవాళిని నీడలా ఇంకా వెన్నాడుతూనే ఉంది. అణ్వస్త్రాల నిర్మూలనకోసం శాంతికాముక శక్తులు ప్రపంచ వ్యాప్తంగా నిర్విరామంగా కృషి జరుపుతూనే ఉన్నప్పటికీ, యీ దిశలో అగ్రరాజ్యాలమధ్య కీలక చర్చలు కుదురుతున్నప్పటికీ అణ్వస్త్రాల ప్రమాదం పరిమాణం తొలగిపోలేదు.

ఆయుధాగారాల్లో నిల్వచేసిన అణ్వస్త్రాల మూలంగా కూడా చిన్న అవర్థాలు వాటిల్లుతున్నాయట. వీటిమధ్య వెలువడే రేడియో ధార్మికశక్తి మూలంగా చాలామంది చనిపోతున్నారు.

ఐ.రా.స అంచనాల ప్రకారం 1945 సంవత్సరం మొదలుకుని 1987 సంవత్సరం చివరివరకూ 1741 అణుపాటవ పరీక్షలు జరిగాయి. ఇవి వాతావరణం పరీక్షలలోనూ, సముద్ర గర్భంలోనూ, భూగర్భంలోనూ జరిగాయి. ఇందులో అమెరికా 899 అణుపాటవ పరీక్షలు జరపగా, సోవియట్ యూనియన్ 620, ఫ్రాన్స్ 151, బ్రిటన్ 41, చైనా 30 పరీక్షలు జరిపాయి. ఈ సంఖ్య ఇంకా పెరుగుతూనే ఉంది. ఈ పరీక్షలతో యావత్తు విశ్వం దద్దరిల్లిపోతోంది.

ఎంత ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నా అణుపాటవ పరీక్షల మూలంగా ప్రకృతికి ఎంతో హాని సంభవిస్తూనే ఉంది. వీటి మూలంగా విడుదలయ్యే రేడియోధార్మికశక్తి మూలంగా మానవునికి ఎంతో కీడు వాటిల్లుతుంది. అణ్వాయుధ పోటీ ప్రారంభమైన తొలి సంవత్సరాల్లో భూమి ఎంత దెబ్బతిన్నదో దీనిని బట్టి ఊహించవచ్చు. కల్పించడం సాధ్యంకాదు. ఈనాటికీ అణుపాటవ పరీక్షల సమయంలో పూర్తి హాని కల్పించడం సాధ్యంకాదు. 1952లో పసిఫిక్‌లో ఎలుగెలాప్ అనే దీని అమెరికా హైడ్రోజన్ బాంబును పరీక్షించినప్పుడు పూర్తిగా మటుమాయమైపోయింది. పసిఫిక్‌లోనే బికిని అనే దీనికి ఎటువంటి ప్రమాదం దాపురించిందో మనందరికీ తెలుసు. 1954 మార్చి ఒకటవ తేదీన అణువిస్ఫోటన పుట్టగొడుగులా వ్యాపించి 856 చేపలుపట్టే నావలను కప్పివేయడంతో ఎంతోమంది రదధార్మికశక్తికి గురయ్యారు. బికిని దీవిలో జరిపిన పరీక్షలమూలంగా సమీప దీవులలో వున్న అమెరికా సైనికులుకూడా రేడియేషన్‌కు గురయ్యారు.

మరుదోయా దీవిలో ఫ్రాన్స్ జరిపే అణుపాటవ పరీక్షల మూలంగా ఆ పరీక్షా కేంద్రంనుంచి వెలువడే శక్తివంతమైన భూప్రకంపనల మూలంగా చిలీ, ఈస్టర్ దార్, పెరు, మెక్సికోలలో తీవ్రమైన భూకంపాలు సంభవించాయి. నెవడాలో జరిపిన ప్రతి మూడవ అణుపాటవ పరీక్షల అనంతరం రేడియో యాక్టివ్ పదార్థాలు బాగా కనిపిస్తున్నాయని మెక్సికో శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

రదధార్మిక ధూళి ప్రపంచమంతా వ్యాపించి ఉంది. నేల, నీరు, గింజలు అన్నీ కలుషితమయ్యాయి. ఇంతకాలం సముద్ర జలాల్లో కనిపించని స్ట్రోన్షియం, ఐయోడిన్, సెసియం, రుబిడియమ్ బిస్మాట్‌లు కనిపిస్తున్నాయి. పలుసముద్ర జీవాలలో భారీస్థాయిలో రేడియో న్యూక్లయిడ్స్ పోగుపడుతున్నాయి. సముద్రగర్భంలో పాతిపెట్టిన అణువ్యర్థ పదార్థాలు, ఆయుధాల మూలంగా ప్రపంచ సాగరాలు రదధార్మిక కాలుష్యానికి గురవుతున్నాయి. గడిచిన 45 సంవత్సరాల కాలంలో 50 రకాల అణ్వాయుధాలను, 10 అణు రియాక్టర్లను సముద్రగర్భంలో సమ్మరించడం జరిగింది.

అణ్వాయుధాగారాల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ప్రస్తుతం ఐదుదేశాలవద్ద భారీ మొత్తాల్లో అణ్వాయుధాలున్నాయి. త్వరలో చాలా చాలా దేశాలు న్యూక్లియర్ క్లబ్‌లో చేరనున్నాయి.

అణ్వాయుధపోటీ ఉధృతమయితే దాని వల్ల ప్రపంచానికి అంతిమ ముప్పులు దాపురించగలవని గుర్తెరిగిన సోవియట్ యూనియన్ అణ్వాయుధాలలో కోత విధించాలనీ, 2000వ సంవత్సరంనాటికి అణ్వాయుధాలను నిర్మూలించాలనీ ప్రతిపాదించింది. అణ్వాయుధాల తగ్గింపుపై సోవియట్-అమెరికా సంబంధాల్లో సాధించిన ప్రగతి మూలంగా, అణుమారణహోమ ప్రమాదంనుంచి బైటపడే అవకాశం ప్రపంచానికి 45 సంవత్సరాల తరువాత మొదటిసారిగా లభించింది.

అణుపాటవ పరీక్షలను జరపడం తక్షణం విరమిస్తే అణ్వాయుధ పోటీని నిలిపివేయడానికి మార్గం సుగమంకాగలదని ప్రపంచ ప్రజలు అంతకంతకూ గుర్తిస్తున్నారు. ప్రపంచంలో అనేక అణ్వస్త్ర రహిత మండలాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఉత్తర యూరప్‌లో, పసిఫిక్, హిందూమహాసముద్ర ప్రాంతాలలో, మధ్యధరాప్రాంతాలలో, దక్షిణ అమెరికా, ఆగ్నేయ ఆసియాలలో ఇటువంటి మండలాలను ఏర్పాటు చేయడానికి కృషి జరుగుతోంది. అమెరికా కలిసి వచ్చే ప్రాంతికపై అణుపాటవ పరీక్షలపై మారటోరియం ప్రకటించడానికి సోవియట్ యూనియన్ సంసిద్ధంగా ఉన్నట్లు సోవియట్ అధ్యక్షులు గోర్బచెవ్ ప్రకటించారు. అంతేకాదు, హైగ్రేడ్ యురేనియం ఉత్పత్తి సోవియట్ యూనియన్ నిలిపివేసింది. ఆయుధాల తయారీకి ఉపయోగపడే ప్లుటోనియం ఉత్పత్తినికూడా క్రమక్రమంగా తగ్గించివేస్తోంది.

అణుయుద్ధంలో విజేతలు ఎవరూ వుండరనే విషయాన్ని వివిధ దేశాలలోని రాజకీయవేత్తలు, సైనిక నిపుణులు అంతకంతకూ అధికాధికంగా గుర్తిస్తున్నారు. అణ్వస్త్రరహిత, హింసారహిత ప్రపంచ స్థాపనకోసం సమస్త శాంతికాముక శక్తులు నిర్విరామంగా కృషి జరుపుతున్నాయి.

ప్రకటన

ఆంధ్రపత్రిక ప్రచురణలు వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు యీ దిగువ వారిని న్యూస్‌వెండరుగా తేది 15-8-90 నుండి నియమించడమైనది.

సంతోషి బుక్‌స్టాల్
ఆర్.టి.సి. బస్సుస్టాండ్,
సూర్యాపేట,
నల్గొండ జిల్లా.

సర్క్యులేషన్ ప్రమోషన్ మేనేజర్,
ఆంధ్రపత్రిక.

ప్రకటన

ఆంధ్రపత్రిక ప్రచురణలు వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు యీ దిగువ వారిని న్యూస్‌వెండరుగా తేది 1-8-90 నుండి నియమించడమైనది.

శ్రీ ఎస్.చెన్నప్ప,
న్యూస్ ఏజెంట్,
జొన్నవీధి,
కదిరి (అనంతపురం జిల్లా).

సర్క్యులేషన్ ప్రమోషన్ మేనేజర్,
ఆంధ్రపత్రిక.

దక్షిణ మధ్య రైల్వే
టెండర్ల పిలుపు ప్రకటన

లాలాగూడా, దక్షిణ మధ్య రైల్వే వర్క్‌షాపు ఆవరణలో సైకిల్/స్కూటర్ స్టాండులు నడుపుటకు వివరమైన టెండరు నోటీసు నందు నిర్దేశించిన ప్రకారం సరియైన ఎన్వెలప్‌లో సీలుచేసిన టెండరును ఏక్ వర్క్‌షాపు మేనేజర్, లాలాగూడా వారి కార్యాలయం నుండి ఉచితంగా పొందవచ్చును. మరియు సరిగా పూర్తిచేసిన వాటిని 6-9-90వారు 3 గం.లకు ముందుగా దాఖలు చేయవలెను. టెండర్లు అదేరోజు 3.30 గం.లకు తెరువబడును.

(సం)(కె.వెంకటేశ్వర్లు),
ఏక్‌వర్క్‌షాపు మేనేజర్,
లాలాగూడా.

PUB 323/90-91.

టెలికామ్ ఎలెక్ట్రికల్ డివిజన్
విజయవాడ-520 008
టెండరు నోటీసు

ఈ దిగువ తెలిపిన పనిని నిర్వహించుటకు తేది. 19-9-1990 సా. 3-00 గంటల వరకు తయారీదారులు మరియు అధికార డీలర్ల నుండి సీల్డు ఐటం రేటు టెండర్లను భారత రాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఎలెక్ట్రికల్), టెలికామ్ ఎలెక్ట్రికల్ డివిజన్, విజయవాడ-520 008 వారిచే కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్లు కొనుగోలు చేయుటకు ముందు సదరు రుజువులు దాఖలు పరచవలెను.

పని పేరు	అంచనా విలువ	ధరావత్తు సొమ్ము	టెండరు వెల
1. విజయవాడ CTX భవనములో SITC ఆఫ్ 1x400 కె.వి.ఎ.బాట్‌డోరు ట్రాన్స్‌ఫార్మర్ సబ్‌స్టేషన్.	రు. 267609	రు. 6690	రు. 104

నిర్దేశించిన టెండరు వెలను చెల్లించి తేది 17-9-1990 సా. 4-00 గంటలు (అన్ని పని రోజులలో) వరకు టెండరు ఫారములు కార్యాలయము నుండి పొందవచ్చును. యితర సమాచారము కావలిసిన వారు సైకార్యాలయము నుండి పొందవచ్చును.

No. 18(2) EEE TDV/90/459/dt. 16-8-1990.

దక్షిణమధ్యరైల్వే

పనిపేరు: గుంతకల్లు ట్రాన్‌షిప్‌షెడ్ వద్ద సరకు ట్రాన్సిస్మెంట్, ఎగుమతి, దిగుమతిచేయుట, లోడ్లు, మాంగనీసు ఖనిజం యితర ఖనిజాలు మరియు మామూలు సరుకును నిర్వహించుట పేండింగ్ కాంట్రాక్టు—

1-10-1990 నుండి లేదా ఆతర్వాత మరొక తేదీనుండి ఒక సంవత్సరంకాలం పై కాంట్రాక్టును యిచ్చుటకు నిర్దిష్టపారములందు సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి. నిర్దిష్టపారము మరియు కాంట్రాక్టుకు సంబంధించిన యితర మామూలు నిబంధనలను స్వయంగా కొనుగోలుచేయదలచినట్లయితే రూ.20/-+ వి.పి. అమ్మకంపన్ను క్రింద రూ.1-20 పై.లు మొత్తం పెట్టి ఒకటికి రూ.21-20 పైసలు చెల్లించి దరఖాస్తుపెట్టుకొని, డివిజనల్ రైల్వే మేనేజర్ (కమర్షియల్) దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్ కార్యాలయం నుండి 16-8-1990 నుండి పొందవచ్చును. టెండరు సెల్ పోస్టు ద్వారా పొందగోరే వ్యక్తులు రూ.31-20 లను మనియార్డరు పంపి పొందవచ్చును. టెండరుపెట్టు 6-9-90వారు మ.3-00 గంటలవరకు అమ్మబడును. గడువు సమయందాటిన తరువాత సొమ్ము స్వీకరించబడదు.

1) టెండరుఫారములు జారీచేయు ఆఖరుతేదీ:6-9-90 మ.3గం.
2) డివిజనల్ కాషియర్(సే) గుంతకల్లునకు దరావత్తుసొమ్ము చెల్లించుటకు ఆఖరుతేదీ:11-9-90 మ.12గం
3) టెండర్లు అందుకొనే ఆఖరుతేదీ:12-9-90 మ.12గం.
4) టెండర్లు తెరిచే తేది మరియు సమయం:12-9-90 మ.3గం.

డివిజనల్ రైల్వే మేనేజర్,
గుంతకల్లు.

PUB 333/90-91.

ఆయుర్వేద దివ్యౌషధం

వరవరావుపేట, ఆగస్టు 21: (నవవార్త): రాష్ట్రంలో మలేరియా వ్యాధి రానురాను ప్రబలిపోతున్నదనీ, ప్రభుత్వం దీనికై లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నదని, ప్రభుత్వ ఆరోగ్యసిబ్బంది చాలా శ్రమిస్తున్నదని వీటికన్నా ఆయుర్వేదంలో మలేరియాకు తగిన మందులున్నాయని ఆయుర్వేదిక్ ఫార్మాస్యూటికల్ కిసెర్చి అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ నాతాని సుబ్బారావు అన్నారు.

భారతీయ వైద్యం అయిన ఆయుర్వేదంలో మలేరియాకు అద్భుత ఔషధులున్నాయి. వ్యాధివున్న రోగికి, రోజుకు మూడు డోసులు "మహాశీతాంకురసం", రెండు డోసులు "మహాసుదర్శన చూర్ణం" వాడాలి. వ్యాధి ముదిరినవారికి రోజుకు రెండుసార్లు "కిరాతారిష్ట" కూడా యిచ్చినచో వ్యాధి మూడు, నాలుగు రోజులలో తగ్గుతుంది. వ్యాధి తగ్గిన తర్వాత ఒకవారం రోజులపాటు ఈ ఓషధులు వాడినచో యిబువంటి జబ్బులు తిరిగిరావు. వీటితోడు రోగ నిరోధకమైన "శీతాంకురసం" వాడితే ముందిక అని శ్రీ సుబ్బారావు తెలియజేశారు.

ప్రభుత్వంవ్యూహంకోరకపోయినా ప్రజలు ఈ వైద్య విధానాలను ఉపయోగించుకుంటే మలేరియా వ్యాధులు నశించవని ఎక్కువ రోగికి రోజుకి ఒక రూపాయికంటె ఖర్చవదని, ఈ ఓషధులు అన్నీ ఆయుర్వేద మందుషాపులలో లభ్యమవుతాయని ఆయన తెలిపారు. (వి)

కోరమాండల్ సిబ్బంది సంఘం ఆరోపణలు

విశాఖపట్నం, ఆగస్టు 21: (నవవార్త): కోరమాండల్ ఫెర్టిలైజర్స్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యవర్గ సభ్యులు సిబ్బంది సంక్షేమానికి వ్యతిరేకంగా యాజమాన్యంతో చేతులుకలిపి ఉద్యోగుల పొక్కులను దెబ్బ తీశారనీ, అందుకు యూనియన్ ఆఫీసు బేరర్లు రాజీనామా చేసి నూతన కార్యవర్గం ఎన్నిక జరగాలని కోరుతున్నామని కార్యాచరణ కమిటీ సభ్యులు విలేఖరుల సమావేశంలో పేర్కొన్నారు.

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ సర్వసభ్య సమావేశంలో 850 మంది సభ్యులు ఏకగ్రీవంగా చేసిన తీర్మానానికి వ్యతిరేకంగా యూనియన్ కార్యవర్గ సభ్యులు యాజమాన్యంతో ఆగస్టు 16వ తేదీ గురువారంనాడు ఒప్పందం కుదుర్చుకుని సంతకాలు చేశారనీ, యూనియన్ నియమనిబంధనలకు విరుద్ధంగా ఎన్నికలు జరుగకుండా కోర్టుస్టే ఉత్తర్వు తెచ్చారని కార్యాచరణ సంఘం సభ్యులు ఆరోపించారు. ఈ కార్యాచరణ సంఘం కోరమాండల్ ఫెర్టిలైజర్స్, ఉద్యోగుల మొత్తం సభ్యుల ఆమోదంతో ఎన్నుకున్న కమిటీ అని వారు పేర్కొన్నారు.

ఈ కార్యాచరణ సంఘానికి చెందిన కోరమాండల్ ఫెర్టిలైజర్స్‌లో పని చేస్తున్న సిబ్బందిలోని శ్రీ జి. రమేష్‌బాబు, శ్రీ ఎమ్. జేసుదానం, శ్రీ అత్తిలి అప్పారావు, శ్రీ షంషుద్దీన్, శ్రీ వి. శేఖర్‌లు విలేఖరుల సమావేశంలో ప్రసంగించారు.

ఈ యూనియన్ కార్యవర్గం సిబ్బందికి ప్రస్తుతమున్న సదుపాయాలను రద్దుచేసి మరింత పనిభారం పెంచే పనికి పూనుకున్నదనీ, కాగా సభ్యులు యూనియన్ కార్యవర్గం రాజీనామాను కోరుతూ 650 మంది సభ్యుల సంతకాలతో డిప్యూటీ లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు వారు పేర్కొన్నారు.

టూత్‌పేస్టులోఫ్లోరైడ్ మితంగా ఉండాలి

న్యూఢిల్లీ, ఆగస్టు 21:: టూత్‌పేస్టులో ఫ్లోరైడ్ వాడకాన్ని పరిమితం చేయాలని ప్రభుత్వం ఆదేశాలు విధించింది. ఫ్లోరైడ్‌ను టూత్‌పేస్టులో ఒక శాతానికి పరిమితం చేయాలనీ, ఏడు సంవత్సరాలు నిండని పిల్లలు ముందు జాగ్రత్త చర్యగా ఫ్లోరైడ్ టూత్‌పేస్టులు వాడకూడదని ప్రభుత్వం తెలిపింది.

టూత్‌పేస్టులలో ఫ్లోరైడ్ ఎంత వరకు ఉండాలో పొషధాలు, కాస్మెటిక్స్ నియమాలలో పేర్కొంటూ ప్రచురించిన ముసాయిదా నవరణను కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ సహాయ మంత్రి శ్రీ రషీద్ మసూద్ రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ సవరణపై సభ్యులు చేసిన వ్యాఖ్యలకు సమాధానమిస్తూ శ్రీ మసూద్ పైవిధంగా తెలియజేశారు.

వాణిజ్యవీధి

విద్యుత్ మోటార్, ట్రాక్టర్లకు కాళ్లొచ్చాయి

గిద్దలూరు, ఆగస్టు 21 (నవవార్త) : భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం ఇచ్చిన భూమి సాగుకోసం ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టరు, నీరు తోడేందుకు ఉపయోగించే విద్యుత్ మోటార్లకు కాళ్లొచ్చి కొంతమంది సొంత భూముల్లోకి చేరుకున్న విషయమిది.

మండల కేంద్రమైన రాచర్లకు చెందిన కొందరు పేదరైతులను గుర్తించి వారి జీవనోపాధి నిమిత్తం 1962 లో సహకార సంఘాన్ని ఏర్పాటు చేసి వారికి గిద్దలూరు రాచర్ల మధ్యనున్న 900 ఎకరాల భూమిని ప్రభుత్వ పరంగా మంజూరు చేసి జీవనోపాధికి దారి చూపించటం జరిగింది. ఆ భూమిని కొంతకాలం పాటు ప్రభుత్వ అధికార్లు సాగుచేసి సొసైటి సభ్యులకు సభ్యునికి అయిదు ఎకరాల ప్రకారం చూపించి రైతులకు స్వాధీనం చేయటం జరిగింది. రైతు భూమి సాగు చేసుకొనుటకు అవసరమైన ఎడ్లబండ్లు, కల్టివేటర్లు ఇండస్ట్రీస్ ద్వారా పొందిన వాటికి భారీదైన విద్యుత్ మోటార్లు దగించటం జరిగింది. వీటితోపాటు భూమి దున్నుటకు హెచ్.యం.టి. ట్రాక్టరు మంజూరు చేయటం జరిగింది. ఈ సొసైటి సభ్యులు 99 మంది కాగా వారి అధికారిగా మార్కాపురం రెవిన్యూ డివిజనల్ అధికారిగా కొంతకాలం వ్యవహరించటం జరిగి భూమి 900 ఎకరాలలో 600 ఎకరాలు సాగుచేసుకుని రైతులకు స్వాధీనం చేయటం జరిగింది.

తర్వాత కాలంలో వచ్చిన మార్పులతో కొంతమంది రాజకీయ నాయకులు స్వార్థంతో పేదరైతులను మోసగించి నీరు అందించే మూడు విద్యుత్ మోటార్లు వ్యవసాయక్షేత్రం మండి తొలగించి వారి స్వంత భూముల్లో చేయించుకోవటం జరగటం జరిగింది. మరో నాయకుడు భూమి దున్నేందుకు మంజూరు చేసిన ట్రాక్టరు ఒక లారీపై ఎత్తుకొనిపోవటం జరిగింది. నోరు లేని పేద రైతుల ఉపాధి నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన విద్యుత్ మోటార్లు, ట్రాక్టరు రాజకీయ నాయకులు ఎత్తుకొనిపోయి లబ్ధి పొందితే జీవనోపాధి నిమిత్తం సంఘ సభ్యులుగా చేరిన రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

మోటార్లు, ట్రాక్టరు పోయినప్పటికీ సంబంధిత అధికార్లు పట్టీపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికార్లు దర్యాప్తు నిర్వహించినట్లు అయితే విద్యుత్ మోటార్లు, ట్రాక్టరు బయటపడే అవకాశం లేకపోలేదని సొసైటిలోని కొందరు సభ్యులు అంటున్నారు. అయితే మోటార్లు, ట్రాక్టరు పోయిన విషయం ప్రస్తుత సంఘం అధ్యక్షులకు సంపూర్ణంగా తెలుసునని కొందరు అధికార్లు అధ్యక్షునితో లాలూచిపడి ఈ విషయాలు వెలుగులోకి రారుండా చేయుటకు ప్రయత్నాలు చేస్తున్నారని సంఘం సభ్యులు ఆరోపిస్తున్నారు.

'ఎస్కార్ట్స్' ఆధునిక ట్రాక్టర్‌ల విడుదల

గుంటూరు, ఆగస్టు 21: (నవవార్త): వ్యవసాయ రంగాన్ని పరిశ్రమగా గుర్తించటం అంత తేలికైన విషయం కాదని, అయితే దేశాభివృద్ధికి ప్రాణమైన వ్యవసాయ రంగం పట్ల పాలకులు శ్రద్ధ కనపర్చటం హర్షించ్చినదే నని ఎస్కార్ట్సు లిమిటెడ్ ఉపాధ్యక్షులు శ్రీ ఎం.ఎం. మెహతా (హరిదాబాద్) అన్నారు.

స్థానిక హోటల్ విజయకృష్ణాలో ఆదివారం నాడు జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. అంతకుముందు స్థానిక విజయ్ ఆటోస్టార్స్‌లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్కార్ట్సు సంస్థ దేశంలో మొదటిసారిగా ప్రవేశపెడుతున్న ఎస్కార్ట్సు డిస్క్ బ్రేకుల ట్రాక్టర్లను ఆయన విడుదలచేశారు. నటకు విజయ్ ఆటో స్టోర్స్ అధినేత శ్రీ కె. సుబ్రహ్మణ్యాచారి అధ్యక్షత వహించారు. సమాచార కేంద్ర వ్యవసాయ అభివృద్ధి బ్యాంక్ రీజనల్ ఆఫీసర్ శ్రీ ఎం. శ్రీరామమూర్తి ట్రాక్టర్‌లను రైతులకు అందచేశారు. జిల్లా నలుమూలలనుండి వందలాది రైతులు, ఈ కార్యక్రమంకు, హాజరయ్యారు. అనంతరం నర్సరావుపేట తాలూకా రావిపాడులో ట్రాక్టర్ ప్రదర్శన జరిగింది.

శ్రీ మెహతా విలేఖరులతో మాట్లాడుతూ తమ సంస్థ సుమారు 22 కోట్ల రూపాయలతో హరిదాబాద్‌లో హార్ట్ ఇన్ స్ట్రూట్ రిసెర్చి సెంటర్ ప్రారంభించిందనీ, 60 గ్రామాల్లో మంచినీటి సమ

సైన్స్-సైన్స్

రెక్కలులేని విమానాలు!

విమానం గాలిలో సునాయాసంగా ఎగర గలగాలంటే రెక్కలు ఎంతైనా అవసరమని ఎవరైనా చెబుతారు. అటువంటిది రెక్కలు లేకుండానే విమానాలు గాలిలో ఎగరగలుగుతాయనీ త్వరలోనే అటువంటి విమానాలలో మనుష్యులు ప్రయాణం చేస్తారనీ వింటుంటే ఎంతో ఆశ్చర్యము వేస్తుంది. ఇలాంటి రెక్కలు లేని విమానాలను తయారుచేయడానికి ఓక్లహోమాకు చెందిన రాబర్ట్ కార్ అనే వ్యక్తికి యునైటెడ్ స్టేట్స్ ప్రభుత్వం అప్పుడే అనుమతి కూడా మంజూరుచేసింది. అతి త్వరలోనే యిది వాయురంగ ప్రవేశం చేయనున్నాయి.

రెక్కల ప్రాముఖ్యత

విమానం నేలమీద కొన్ని గజాల వరకూ మామూలు రోడ్డు వాహనం లాగా నడిచేటప్పుడు ప్రోపెల్లర్‌లు తిరిగే వేగం క్రమంగా పుంజుకొని రెక్కల క్రింది భాగంలో వాయుపీడనం ఎక్కువ అవుతుంది. వాయుపీడనం ఎప్పుడైతే అధికమవుతుందో అప్పుడు రెక్కలు యదాలావంగా గాలిలోకి లేస్తాయి. రెక్కలతోపాటు తతిమ్మా విమానం మొత్తం గాలిలోకి లేచి క్రమంగా ప్రయాణించడం మొదలుపెడుతుంది. కాబట్టి విమానం గాలిలోకి

ఎగరడానికి రెక్కలే మూలాధారంగా తోస్తుంది. విమానం కదులుతున్న వేగం, రెక్కల ఆకృతి, విమాన భాగానికి రెక్కలు అమర్చబడిన తీరు ఈ మూడు అంశాలూ గాలిలో విమానం నడకను నిర్దేశిస్తాయి నియంత్రిస్తాయి! విమానయానంలో అతి ప్రముఖ పాత్ర వహించే రెక్కలు సాధారణంగా క్రిందిభాగంలో వెడల్పుగా ఉండి పైభాగంకూడా మనాకోణి దుంగా ఉంటాయి. ఇందువల్ల రెక్కల క్రింది భాగంలో వాయుపీడనం అధికం కావడానికీ పైభాగం గాలిని తేలికగా తోసుకొంటూ పైకి లేవడానికీ అనుకూలంగా ఉంటుంది మొత్తం మీద విమానం గాలిలోకి లేచి నిలకడక ప్రయాణం చేయడానికి రెక్కలు చాలా అవసరమని తెలుస్తుంది. అయితే ఆ రెక్కలే లేకుండా విమానాలను ఏ విధంగా గాలిలోకి తీసుకెళ్లి నిలకడగా నడుపుతారనే అంశం ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది. రెక్కలు లేకుండా విమానాలు అంటూ రంగంలోకి దిగితే అది ఎలా ఉంటాయనే విషయం ఎంతో ఉత్సాహాన్నికలిగిస్తే అవి ఏ సూత్రం ఆధారంగా పనిచేస్తాయనే విషయం మరింత విస్మయాన్ని కలిగిస్తుంది.

రెక్కలు లేకుండా ఎలాగ?

రెక్కలు లేని విమానాం దీర్ఘ చతురస్రాకారపు పెట్టెలాగా ఉంటుంది దీని లోపల నియమిత పరిధిగల బోలు వంటి నిర్మాణం- టన్నెల్- ఉంటుంది. ఈ నిర్మాణం ఒక వైపు వెడల్పుగా మరో వైపు కురచగా ఉంటుంది. వెడల్పుగా ఉన్న ప్రాంతం నుండి గాలి వేగంగా లోపలికి వస్తుంది. వేస్లేటప్పుడు కురచగా ఉన్న ప్రాంతం నుంచి వెల్లాలి కాబట్టి పీడనం అధికమవుతుంది. ఈ కారణంగా టన్నెల్ క్రింది భాగంలో కన్నా పై భాగంలో పీడనం ఎప్పుడూ ఎక్కువగా ఉంటుంది. రెక్కలు ఉండే విమానాల్లో ప్రాపెల్లర్‌లు తిరగడం వల్ల రెక్కల క్రింది భాగంలో ఏర్పడే వాయుపీడనం కన్నా టన్నెల్ పై భాగంలో ఏర్పడే వాయుపీడనం ఎక్కువగానే ఉండడం వల్ల విమానం అతి సులువుగా గాలిలోకి లేస్తుంది. ఈ సమూనా విమానాలలో సమతుల్యతను నిలిపేందుకు ఉపయోగపడే 'రడ్డర్స్' టన్నెల్ లోపలే ఉంటాయి. ఈ విధమైన రెక్కలు లేని విమానాలను మిలిటరీ కార్యకలాపాలకు విరివిగా ఉపయోగించుకోవచ్చు. రాడార్‌ల దృష్టికి అనని విమాన వ్యవస్థ కోసమే కదా నేడు వైమానిక పరిశోధనలు ఎక్కువ దృష్టిని పారిస్తున్నాయి. అటువంటి సామర్థ్యం రెక్కలు లేని విమానాలకు సునాయాసంగా అందించవచ్చని నిపుణులు అంటున్నారు.

రంగంలోకి రాకముందే అందరి దృష్టిని ఆకర్షిస్తున్న రెక్కలు లేని విమానాలు రంగంలోకి వచ్చి మరెన్ని రకాల విచిత్రాలను చూపనున్నాయో! విమానాలు ఎంత తేలికగా ఉంటే అంత మంచిది. ప్రమాదాలను అరికట్టడానికి ఎంతో వీలుగా ఉంటుంది.

-డాక్టర్ బాబు.

తమిళనాటఅశాంతి:రాష్ట్రపతికికాంగ్రెస్‌వినతి

మద్రాసు, ఆగస్టు 21: తమిళనాడులో నెలకొన్న అస్థిరత పరిస్థితిపై ప్రతిపక్షాలు తీవ్ర ఆందోళన చెందుతున్నాయి.కాంగ్రెస్ (ఐ), ఎ.ఐ.ఎ.డి.ఎం.కె. మిత్రపక్షాలు ఈ మేరకు రాష్ట్రపతికి ఒక విజ్ఞాపనపత్రాన్ని సమర్పించాయి.

తమిళనాడు కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ కె.రామమూర్తి, ఎ.ఐ.ఎ.డి.ఎం.కె. ప్రధాన కార్యదర్శి శ్రీమతి జయలలిత, జక్యకమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ కె.టి. రాజు, ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ నాయకులు శ్రీ ఎ.కె.ఎ. అబ్దాస్‌సమద్, భారతీయజనతా పార్టీ నాయకులు శ్రీ పి.కె. తమిళ్‌రసన్, పీజెంట్స్‌వర్కర్స్ పార్టీ నాయకులు శ్రీ పాస్‌కుమార్, ఫార్వర్డ్‌బ్లాక్ (మజుందార్) నాయకులు శ్రీ కందస్వామి తదితరులు సంయుక్తంగా ఈ విజ్ఞాపనపత్రాన్ని సమర్పించారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించిన పరిస్థితిని, తీసుకోవాల్సిన చర్యలను ఈ విజ్ఞాపనపత్రంలో పేర్కొన్నారు. ప్రతిపక్షాలు రాష్ట్రపతికి సమర్పించిన విజ్ఞాపన పత్రంసారం ఇలా ఉన్నది.

"శ్రీలంక ఈశాన్య ప్రాంతంలో తమిళులపై జరుగుతున్న హత్యాకాండవల్ల పెద్ద సంఖ్యలో తమిళ శరణార్థులు రాష్ట్రంలోకిరావడంవల్ల సాంఘిక, ఆర్థిక సమస్యలు తలెత్తుతున్నాయి. అంతే కాకుండా ఆయుధాలు,మందులు, ఎలక్ట్రానిక్ వస్తువులు రాష్ట్రంలోకి స్మగ్లింగ్ ద్వారా ప్రవేశిస్తున్నాయి. కోస్తా ప్రాంతమైన రామనాథపురం పరిసరాలలో రు.10 కోట్ల విలువకలిగిన ఆయుధాల నిల్వలు బయటపడినాయి. రాష్ట్రం ఆయుధాల సంత, మాదకద్రవ్యాల కేంద్రంగాకుండావిరోధించాలి. ఇ.పి.ఆర్.ఎల్.ఎఫ్. నాయకులను చంపినవారిని, కాంగ్రెస్ న్యాయవాది శ్రీ ఆర్.ఎస్. సుబ్రమణ్యాన్ని, ఎ.ఐ.ఎ.డి.ఎం.కె. నాయకుడు శ్రీ సుందరంలను హత్యచేసిన నేరస్తులను పట్టుకోవడంలో ప్రభుత్వం విఫలమయింది. అటువంటి హత్యలు ఇంకా రోజురోజుకు తీవ్రమవుతున్నాయి.

విచ్ఛిన్నకరశక్తులను అధికార డి.ఎం.కె. పార్టీ ప్రోత్సహిస్తున్నది. అధికార పార్టీతో కుమ్మక్కై భారత వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న శ్రీలంక తమిళుల కార్యకలాపాలను అరికట్టడానికి కేంద్ర బలగాలను వినియోగించాలి. ఇటీవల ఎ.ఐ.ఎ.డి.ఎం.కె. ప్రధాన కార్యాలయంలోనికి సి.ఆర్.పి.ఎఫ్. జవానులు ప్రవేశించి పార్లమెంటు సభ్యులతో సహా చాలా మంది పార్టీ కార్యకర్తలను చితకబాదారు. ఇది అధికార పార్టీ ప్రోద్బలంవల్లనే జరిగింది".

పైన పేర్కొన్న అంశాలపై అవసరమైన చర్య తీసుకొని, సాధారణ పరిస్థితి ఏర్పడటానికి రాష్ట్రపతి తోడ్పడ్డం చేసుకోవాలని వారు సుదీర్ఘమైన విజ్ఞాపనపత్రాన్ని రాష్ట్రపతికి అందజేశారు.

సుఖాంతమైన కాశ్యప్ వివాదం

న్యూఢిల్లీ, ఆగస్టు 21: స్వచ్ఛందంగా పదవీ విరమణ చేసేందుకు అనుమతించవలసిందిగా లోక్‌సభ సెక్రటరీ జనరల్ శ్రీ సుభాష్ సి. కాశ్యప్ అభ్యర్థనను లోకసభ స్పీకర్ శ్రీ రబీరే ఆమోదించారు. దీనితో శ్రీ కాశ్యప్‌ను ఆ పదవినుండి తొలగిస్తూ శ్రీ రబీరే చేసిన ఉత్తర్వుల కారణంగా విర్పడిన సంక్షోభం సమసిపోయింది.

శ్రీ కాశ్యప్ సర్వీసులను రద్దు చేస్తున్నట్లు శ్రీ రబీరే ఈ ఏడాది ఆదేశాలు జారీచేశారు. ప్రజాప్రయోజనాలు ఈ చర్యకు ఒక కారణంగా శ్రీ రబీరే పేర్కొన్నారు.

శ్రీ కాశ్యప్ సర్వీసులను వచ్చే ఏడాది అంతంవరకు అంతకుముందు పొడిగించారు.

శ్రీ కాశ్యప్ అభ్యర్థనమేరకు తన ఉత్తర్వులను పునఃపరిశీలించేందుకు అంగీకరించారు. స్వచ్ఛందంగా పదవీవిరమణ చేసేందుకు అనుమతించవలసిందిగా శ్రీ కాశ్యప్ అభ్యర్థనను కూడా శ్రీ రబీరే ఆమోదించారు.

రాజకీయ పార్టీల నాయకులతో సంప్రదించిన అనంతరం తన ఉత్తర్వులను పునఃపరిశీలించేందుకు స్పీకర్ అంగీకరించినట్లు లోకసభ సచివాలయం ఒక పత్రికా ప్రకటనలో పేర్కొంది.

శ్రీ రబీరే జులై 26 నాటి ఉత్తర్వులలో ఛాట్టిని అదనపు సెక్రటరీ జనరల్ శ్రీ కె.సి. రస్తోగికి అందచేయాలని డాక్టర్ కాశ్యప్‌ను ఆదేశించారు. తనను సర్వీసునుండి తొలగించిన తీరువల్ల నిరసన వ్యక్తంచేస్తూ డాక్టర్ కాశ్యప్ రాష్ట్రపతికి వినతిపత్రం అందజేశారు. స్పీకర్ వికక్షంగా లోకసభను విశ్వాసంలోకి తీసుకోకుండానూ ఈవిధంగా వ్యవహరించారని ఆయన ఫిర్యాదు చేశారు. లోకసభ సచివాలయంలో కొన్ని నియామకాలపట్ల ఆయన నిరసన వ్యక్తం చేశారు.

పి.ఎఫ్. వర్తింపుదారులకు పెన్షన్

న్యూఢిల్లీ, ఆగస్టు 21 : ప్రావిడెంట్ ఫండ్ పథకం (ఉద్యోగుల భవిష్యత్ నిధి) వర్తించే ఉద్యోగులందరికీ పూర్తిస్థాయి పెన్షన్ పథకాన్ని అమలు పరిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొనటం ప్రారంభించింది.

ఈ పథకం చేపట్టాలని పి.యఫ్. సంస్థ ట్రస్టీల కేంద్రబోర్డు ఏకగ్రీవంగా నిర్ణయించింది. ఈ సమాచారానికి కార్మిక శాఖ మంత్రి శ్రీ రామ్‌విలాస్ పాశ్వాన్ అధ్యక్షత వహించారు. ఈ పథకాన్ని గుర్తించి అవసరమైన వివరాలు రూపొందించేందుకు నైపుణ్యక కమిటీని ఏర్పాటు చేయాలని సమావేశం నిర్ణయించింది.

ఈ కమిటీలో కార్మికులు, యజమానులు, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు వుంటారు. ఈ కమిటీకి కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖలోని అదనపు కార్యదర్శి శ్రీ పి.పి. పాటా అధ్యక్షత వహిస్తారు. నెలరోజులలో వివరాలు రూపొందించాలనే గడువును కూడ నిర్దేశించారు.

వార్తా పత్రికల పరిశ్రమలోని జర్నలిస్టులు, నాన్‌జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని సూచించేందుకు ప్రభుత్వం గతంలో ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ గత సంవత్సరం మేలో నివేదికను కూడ సమర్పించారు. ఈ నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తుండగా ఇతర పారిశ్రామిక కార్మికులకు కూడ పెన్షన్ పథకం రూపొందించాలని ట్రేడ్ యూనియన్‌లు కోరాయి. ప్రావిడెంట్ ఫండ్ ఖాతాదారులందరికీ పథకాన్ని విస్తృతం చేస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తమయింది.

ప్రావిడెంట్ ఫండ్ అర్హత పొందేందుకు కనీసం ఘూడు నెలల సర్వీసు వుండాలనే ప్రస్తుత నిబంధనను తొలగించాలని కూడ ఈ రోజు జరిగిన ట్రస్టీల సమావేశం నిర్ణయించింది. ట్రస్టీల ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదించినట్లయితే సర్వీసులో చేరిన వెంటనే ప్రావిడెంట్ ఫండ్ పథకం క్రిందకు ఉద్యోగి వస్తారు.

"అవేర్" మాధవన్‌కు 1989 అవార్డు

బొంబాయి, ఆగస్టు 21: స్వచ్ఛందసంస్థ 'అవేర్' వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ పి.కె.ఎస్. మాధవన్‌కు ఉపరాష్ట్రపతి శ్రీ శంకరదయాల్‌శర్మ ఈ నెల 30వ ఢిల్లీలో జరిగే ఒక ప్రత్యేక సభలో 'జాతీయ పౌరుల అవార్డు-89' బహూకరిస్తారు. నేషనల్ సిటిజన్స్‌క్లబ్ ఆఫ్ ఇండియా ఈ సభ ఏర్పాటు చేస్తుంది. గ్రామీణాభివృద్ధికి చేసిన సేవలకు గుర్తింపుగా ఆయనకు ఈఅవార్డు ఇస్తున్నారు.

15 ఏండ్ల క్రితం ఈ సంస్థను హైదరాబాదు ప్రధాన కార్యస్థానంగా ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, తమిళనాడు, కేరళ, కర్నాటక, యు.పి.లలో 3500 గ్రామాలలో ఈ సంస్థ కార్యకలాపాలు సాగుతున్నాయి.

సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ భగవతి, గౌహతి హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ రంగనాథ్ మిశ్రా, అడిషనల్ సాలిసిటర్ జనరల్ శ్రీ కపిల్ సిబ్బల్ సభ్యులుగా ఒక 'జ్యూరీ' శ్రీ మాధవన్‌కు ఈ అవార్డు బహూకరించాలని నిర్ణయించారు.

అజ్ఞాత గిరిజనుల గురించి ఒక గ్రంథం రచనకు శ్రీ మాధవన్ ఆంత్రోపాలజిస్టుగా ఆంధ్రప్రదేశ్ వెళ్లారు.

బెంగుళూరులో బ్రాహ్మణులు జరిపిన ప్రదర్శనలో పాల్గొన్న కర్నాటక మాజీ ముఖ్యమంత్రులు శ్రీ రామకృష్ణ హెగ్డే, శ్రీ గుండూరావు ప్రభృతులు.

పూజారి కృష్ణపై బ్రాహ్మణుల ధ్వజం

దేశప్రజలపై సినిమాల ప్రభావం గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. అలా నిర్మించిన కొన్ని సినిమాలు ఎన్నో వివాదాలకు దారితీసిన సందర్భాలు అనేకం.

అటువంటి వివాదాన్నే కర్నాటకలో ఉధృతం చేయించిన మనత టి.వి. వారు ఒక శనివారంనాడు ప్రసారం చేసిన 'పూజారి కృష్ణ' అనే చిత్రానికి దక్కుతుంది. ఈ చిత్రంలో బ్రాహ్మణుల మనోభావాలకి అపచారం జరిగిందని కర్నాటకలో పెద్ద ఎత్తున దూమారం చెలరేగింది ఈ ఉద్యమంలో సాక్షాత్తూ కర్నాటక మాజీముఖ్యమంత్రులు, శ్రీ గుండూరావు, శ్రీ రామకృష్ణ హెగ్డేలు పాల్గొనడం విశేషం. శ్రీ గుండూరావు ప్రస్తుతం లోక్‌సభలో దక్షిణ బెంగుళూరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాగా శ్రీ రామకృష్ణ హెగ్డే ఇటీవలే అవినీతి ఆరోపణల కుంపటిలో ప్రధానాలికా సంఘం ఉపాధ్యక్ష పదవికి రాజీనామా సమర్పించారు.

అసలు ఇంతకీ 'పూజారి కృష్ణ' సినిమాలో బ్రాహ్మణులు అంతగా లబోదిబోమని గోలచెయ్యడానికి జరిగిన అవమానం ఏమిటయ్యా అని మనం ఆలోచిస్తే కథలో ఒక దేవాలయంలో ఒక బ్రాహ్మణుడు, ఒక అబ్రాహ్మణుడు ఇద్దరు పూజారులుగా వుంటారు. అందులో బ్రాహ్మణ పూజారి-దొంగతనాలు, అత్యాచారాలు, దేవుడి సొమ్ము అపహరించడం చేస్తూ ఉంటే దానిని అబ్రాహ్మణ పూజారి కృష్ణ నిరోధిస్తూ ఉంటాడు. ఇదీ సినిమా కథ స్థూలంగా.

దీనితో బ్రాహ్మణ పూజారినే అవినీతిపరుడుగా ఎందుకు చిత్రీకరించాల్సి వచ్చింది ఇది అవమానం కదా అంటూ ఆగ్రహం చెందిన అఖిల కర్నాటక బ్రాహ్మణ మహాసభ దూరదర్శన్ అధికారులపై ధ్వజం ఎత్తి పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించింది. ఈమహాసభకు కర్నాటకలో మంచిపలుకుబడి ఉంది. అయితే చిత్ర దర్శకుడు శ్రీ హెచ్. ఎం. కె. మూర్తి తన చిత్రంపై వివరణ ఇస్తూ నా చిత్రం బ్రాహ్మణులకు అవమానం కలిగిస్తుందని కలలో కూడా అనుకోలేదు. ఈ చిత్రంలో బ్రాహ్మణ్యం కలిగిన వాడే బ్రాహ్మణుడని, విజ్ఞానం ఎవడిసొత్తూ కాదని మాత్రమే చిత్రంలో చెప్పానని అన్నాడు.

అయినా ఇటీవలికాలంలో బ్రాహ్మణుల ఆచార్య వ్యవహారాలను నియమాలను ఎద్దేవ చేయడం, నిరసించడం, భ్రష్టుపట్టించడంవంటి కథనాలలో ఎన్నో చిత్రాలు వెలువడుతున్నాయి. అయినా వీటిలో కొన్ని సినిమాలు గొప్ప జనాదరణ కూడా పొందాయి. పట్టాభిరామ రెడ్డి సంస్కార, గిరీష్ కాసరవల్లి 'ఘటశ్రాద్ధ', ప్రేమకారంత్ 'పలీయమ్మ', గిరీష్‌కర్నాడ్ 'వంశవృక్ష' సినిమాలు ఆ కోవలోకే వస్తాయి. ఇటీవల విడుదలవుతున్న అనేక నవల చిత్రాలలో బ్రాహ్మణులను అనేక విధాలుగా అవమానించడం, వారి ఆచారాలను కించపరచడం జరుగుతూనే వుంది.

దీనిపై ఎక్కడో అక్కడ అంతం ఉండాలంటూ కర్నాటక బ్రాహ్మణ మహాసభ పట్టుపట్టింది. కేవలం పూజారికృష్ణ సినిమాలో బ్రాహ్మణ పూజారినే అవినీతిపరుడుగా చూపించడంలో భావం ఏమిటి అని బ్రాహ్మణ మహాసభ కార్యదర్శి శ్రీ కె. ఎన్. వెంకటనారాయణ్ తీవ్రంగా అంటున్నారు.

బ్రాహ్మణ వర్గాలపై వివరీత దోరణులు వ్యక్తమవుతున్నాయనే ఉద్దేశంతో ప్రదర్శనలకు పూనుకోవడం అనవసరం అని భావించడం అంత సముచితం కాదు గానీ, వారు తమను గురించి తాము ఆలోచించుకోవడం మంచిదేమోననికూడా అనిపించకమానదు.

శిల్పాలస్మగ్లర్ అరెస్టు

అపురూపు శిల్పసంపదను బ్రిటన్‌కు దొంగచాటుగా చేరవేస్తున్న స్మగ్లర్ ఢిల్లీలో పట్టుబడిన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఇవి దేశంలో వివిధ ప్రాంతాలలో దొంగిలించి తెచ్చిన శిల్పాలు. ఈ సంఘటనలో సి. బి. ఐ. అధికారులు ఢిల్లీకి చెందిన పారిస్ అరోరా అనే వ్యక్తిపై కేసు నమోదు చేశారు. ఇతను ఆరు శిల్పాలను ఢిల్లీలోని ఇందిరా అంతర్జాతీయ విమానాశ్రయంనుంచి తీసుకుపోవడానికి ప్రయత్నించగా కస్టమ్స్ అధికారులు కనుగొని పట్టుకొన్నారు.

నెల రోజులలో ఇటువంటి స్మగ్లర్‌లను పట్టుకొనడం ఇది రెండవ సారి. క్రితం సారి ఢిల్లీకి చెందిన ఒక మహిళ ఇలాగే చేస్తూ పట్టుబడింది.

న్యూఢిల్లీలోని 'ఎస్. పి. హండిక్రాఫ్ట్స్ సంస్థ పేరున అరోరా అనే వ్యక్తి ఈ శిల్పాలు స్మగ్లింగ్ చేయడానికి ప్రయత్నించాడు. ఈ శిల్పాలు పట్టుబడగానే పురావస్తు శాఖ డిప్యూటీ సూపరింటెండ్ శ్రీ ధర్మవీర్‌శర్మకు కస్టమ్స్ అధికారులు వర్తమానం పంపారు, ఆయన వచ్చి అవి దొంగిలించబడిన శిల్పాలేనని చెప్పారు.

ప్రంటుప్రభుత్వంపై వామపక్షాల అసంతృప్తి

ఎనిమిది నెలల నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వ పాలనవల్ల ఆ ప్రభుత్వాన్ని బేషరతుగా బలపరుస్తున్న వామపక్ష పార్టీలు రెండూ అసంతృప్తికి గురయ్యాయి. పరిస్థితులు ప్రమాదకరంగా మారుతున్నట్లు ఆ పార్టీలు భావిస్తున్నాయి.

భారత కమ్యూనిస్టు పార్టీ తన అధికార పత్రిక "న్యూఏజ్"లో ఒక సంపాదకీయం వ్రాస్తూ కాంగ్రెస్ (ఐ) సృష్టించిన ఏ సమస్యా పరిష్కారం కాలేదని, కావడంలేదని పేర్కొన్నది.

పశ్చిమ బెంగాల్, కేరళ ప్రభుత్వాలలో ప్రాబల్యం గల భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) నేషనల్ ఫ్రంట్‌లో ప్రధాన భాగస్వామి అయిన జనతాదల్ ఆత్మాహుతిపైపు ప్రయాణిస్తోందని భావిస్తోంది.

పంజాబ్, జమ్మూ, కాశ్మీర్, అస్సాం, సమస్యలకు,అయోధ్య, వివాదానికి నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం రాజకీయ చర్యలు తీసుకోని క్షణంలో చేస్తాయి వాదులు, పౌరులు సృష్టించే హింసలో భారతదేశం చిక్కుకుపోతుందని సి. పి. ఐ. భావిస్తోంది. ముఖ్యంగా ఈ పార్టీ ప్రభుత్వ ఆర్థిక విధానాలపట్ల విమర్శనాత్మకంగా ఉంది.

దేశం ఒక భయానక పరిస్థితిలో ఉన్న ఈ తరుణంలో జనతాదల్‌లో ఒక సంక్షోభం పరిష్కార మయ్యేటప్పటికి మరొక సమస్య సిద్ధంగా ఉంటోందని, ఈ సంక్షోభాల పరిష్కారం నిరంతరాయమైపోయిందని సి. పి. ఎం. వారపత్రిక పీపుల్స్ డెమోక్రసీలో ఒక వ్యాసం అచ్చయింది.

ధరల పెరుగుదల, పంజాబ్ సమస్యను పరిష్కరించకపోవడం, కాశ్మీర్‌లో పరిస్థితిని అదుపు చేయడంలో ప్రభుత్వ అసమర్థత, అస్సాంలో పరిణామాలు, శ్రీలంక తమిళుల పట్ల ప్రభుత్వ వైఖరి, అయోధ్య సమస్యపై చీలిక రావడం వంటి అంశాల పట్ల ఆ పార్టీ విమర్శనాత్మకంగా ఉంది.

ఈ సమస్యలన్నీ కాంగ్రెస్ పాలననుండి వచ్చినప్పటికీ ఈ సమస్యలన్నీ పరిష్కరిస్తామని 1989నవంబర్ ఎన్నికల్లో వాగ్దానం చేసి జనతాదల్, నేషనల్ ఫ్రంట్ అధికారం లోకి వచ్చాయని, సి. పి. ఎం. ఆ వ్యాసంలో పేర్కొన్నది. నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించి సంప్రదింపులు జరిపి, నిర్ణయాలు తీసుకొని, చర్యలు తీసుకోవలసిన అవసరాన్ని పై వాగ్దానం గుర్తుచేస్తున్నట్లు ఆ పార్టీ అభ్యాసంలో రాసింది.

దీనికితోడు పేర్కొనదగిన విశ్వాసాలో ఏమ్యామైన రాజకీయ డ్రామా నడిపిందని విమర్శించింది. మిత్రపక్షాల పట్ల ఫ్రంట్ వైఖరిని కూడా ఆ వ్యాసం సమర్థించింది. ప్రభుత్వ పదవులకి మద్దతునివ్వాలని పరిణామాలను కూడా జనతాదల్ తన మిత్ర పక్షాలకు తెలియజెప్పడం లేదని సి. పి. ఎం. ఆందోళన వ్యక్తం చేసింది.

అయితే ప్రస్తుత ప్రభుత్వం పడిపోతే శ్రీ రాజీవ్ గాంధీ మళ్లీ అధికారంలోకి రావడం తప్ప ప్రత్యామ్నాయం లేకపోవడంతో ఫ్రంట్ ప్రభుత్వాన్ని పరిరక్షించడానికి వామపక్ష పార్టీలు సిద్ధమయ్యాయి.

నిండినగోదావరి నిలచి ఉంది

భద్రాచలం,ఆగస్టు 21: [నవవార్త] : భద్రాచలం వద్ద గోదావరి వరద నీటి మట్టం ఆదివారం రాత్రి నుండి నిలకడగా ఉంది. గోదావరి ఉరకలు వేస్తూ



భద్రాచలంలో వరద నీరు వచ్చిన ప్రాంతాల నుంచి సామానులను తరలించటానికి సిద్ధంగా ఉంచిన లారీలు.

పరవళ్లు తొక్కుతోంది.

భద్రాచలంలోని సి.డబ్ల్యు.సి. హెచ్చరిక ప్రకారం సోమవారం ఉదయం 9 గంటలకు 56.00 అడుగులు ఉండవచ్చునని భావిస్తున్నారు. అదేరోజు ఉదయం 5 గంటలకు 56.8 అడుగులకు పెరిగిన నీటిమట్టం 3 గంటల వరకు అలాగే నిలకడగా ఉండిపోయింది. సాయంత్రం 5 గంటలకు ఒక్క పాయింటు మాత్రమే తగ్గింది.

గోదావరి ఉపనదులైన ప్రాణహిత, ఇంద్రావతి, సబరుల వద్ద నీటి మట్టం పెరుగుతున్నట్లు వార్తలు అందాయి. సోమవారం ఉదయం 9 గంటల తర్వాత తిరిగి అడుగు నీరు పెరగవచ్చునని భావిస్తున్నారు. కాగా, ఐ.ఎం.డి. హెచ్చరిక ప్రకారం 25 నుండి 50 మి.మీటర్ల వర్షం గోదావరి బేసిన్‌లో రానున్న 24 గంటల్లో పడే అవకాశం ఉంది. ఎట్టి పరిస్థితులలోనూ గోదావరి వరద మట్టం తగ్గదు. వరద హెచ్చరిక విషయాన్ని ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్.కె. సిన్హా అడగ్గా ముందు జాగ్రత్తగా 60 అడుగుల వరద మట్టం వస్తే వరద తాకిడికి గురి అయ్యే గ్రామాలను వెంటనే ఖాళీ చేయించడానికి రంగం సిద్ధం చేయించామని తెలిపారు.

వి.ఆర్.పురం, కుకునూరు, కూనవరం, చింతూరు మండలాల గ్రామాలు పూర్తిగా జలమయమవ్వడం వల్ల లాంచీల- ద్వారా వారికి ఆహార పదార్థాలు పంపామని అయన చెప్పారు. వాటి పర్యవేక్షణకై చెంతూరుకి శ్రీ మనోహర ప్రసాద్, కూనవరం , కుకునూరు, వి.ఆర్.పురంలకు శ్రీ కడ్మియిల్, దానికి అనే ఇద్దరు ఐ.ఎ.ఎస్. అధికార్లను పంపామని కలెక్టర్ చెప్పారు.

అదేవిధంగా దుమ్ముగూడెం, వెంకటాపురం, వాజేడు మండలాలలో కూడా సహాయక చర్యలు చేపట్టినట్లు వారు వెల్లడించారు.

సమాచారం అన్ని ప్రాంతాల నుండి అటంకం లేకుండా అందుతోందని, ఇంతవరకు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని కలెక్టర్ శ్రీ సిన్హా తెలిపారు. వరద నీటిలో కొట్టుకువస్తున్న కలప దుంగల్ని తెచ్చుకోబోయి నదిలోకి వెళ్లిన జాలరి కామరాజు (58) జాడ తెలియడంలేదని, వరద నీటిలో కొట్టుకుపోయినట్లు కలెక్టర్ చెప్పారు. కాగా భద్రాచలంలో నాల్గురోజులుగా రోడ్లపై వరద నీరు నిలిచి ఉండడం తగ్గుతుందనుకున్న వరద పెరగవచ్చుననే వార్త తెలియడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇండ్ల ముందు కాపాలా కాస్తూ గుండెలు అరచేతుల్లో పెట్టుకొన్నారు.

గోదావరి వరద నీరు సారపాక, రెడ్డిపాలెం రహదార్లను ముంచి వేయడంతో ఏరులా కనిపిస్తోంది.

భద్రాచలం, పాల్వంచ డివిజన్‌లలో వరద ముంపునకు గురైన 58 గ్రామాల్లోని 3530 కుటుంబాల వారిని తరలించారు. గోదావరి వరద నీరు 60 అడుగులకు చేరే అవకాశం ఉన్నందున ముంపునకు గురి కాబోయే మరో 50 గ్రామాల ప్రజల్ని ముందు జాగ్రత్త చర్యగా సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు ఖమ్మం జిల్లా కలెక్టర్ చెప్పారు.



భద్రాచలం దేవస్థానం విచారణాకార్యాలయం వద్దకు చేరిన వరద నీటి దృశ్యం.

ప్రత్యేక'విదర్భ' తర్పుడేనినాడు

పూనా, ఆగస్టు 21: జనతాదల్ నాయకుడు నాసిక్‌రావ్ తిర్పుడే విదర్భ ప్రత్యేకరాష్ట్రం రావాలనే డిమాండ్‌ను నేడు పునరుద్ఘాటించారు. శ్రీ తిర్పుడే ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ విదర్భ ప్రజల ప్రాంతీయ అభివృద్ధి బోర్డుల్ని కోరుకోవటంలేదనీ, ఈ ప్రాంత అభివృద్ధికి 'ప్రత్యేక విదర్భ' మాత్రమే కోరుకుంటున్నారనీ ఆయన తెలిపారు.

రెండు నెలలు ప్రజలతో ధర్నాలు, ఆందోళనలు, ప్రదర్శనలు నిర్వహించామన్నారని ఆయన తెలిపారు. నాగపూర్‌లో రాష్ట్రశాసనసభ శీతాకాల సమావేశాల సందర్భంగా ప్రదర్శన ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. విదర్భ రాష్ట్రాన్ని ఏర్పాటుచేయమని కోరుతున్న డిమాండ్‌పట్ల చేస్తున్న విమర్శల్ని ప్రస్తావిస్తూ ఆయన తాను కొత్తగా విదర్భ రాష్ట్రాన్ని కోరటంలేదనీ, రాష్ట్రాల పునర్నిర్మాణం మీద ఏర్పాటుచేసిన ఫజల్ అలీ కమిషన్ 1953లోనే పరిపాలనా సౌలభ్యంకోసం విదర్భ రాష్ట్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసిందని ఆయన తెలిపారు.

పంజాబ్‌లో 16 మంది మృతి

చండ

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు : 1938-1972

గల్ఫ్‌లో పాచికలాట

అమెరికా-ఇరాక్ అధ్యక్షుల మధ్య ఎత్తుగడల పాచికలాట జోరుగా సాగుతూ ఉంది.

అమెరికా అధ్యక్షుడు జార్జిబుష్ సర్వసైన్యాలను గల్ఫ్‌వైపు మళ్లించి తమ నౌకాదళాలతో ఇరాక్‌ను దిగ్బంధనం చేశాడు. ఇరాక్ టాంకర్లపై అమెరికన్ యుద్ధనౌకలు కవ్వింపుకాల్పులు కూడా జరిపాయి. అత్యాధునిక అస్త్రసంపద, అమిత పోరాటశక్తి గలిగిన అమెరికన్ బలగాలు తన మునివాకిట నిలబడి పూరిస్తున్న కదన శంఖం ఇరాక్ అధ్యక్షుడు సద్దంహుస్సేన్ చెవులకు మృత్యుభేరీగా వినిపిస్తున్నది. అమెరికాను ఎదిరించి గెలవడం అర్భక కువాయిట్‌ను కబళించినంత తేలికకాదనే సంగతి హుస్సేన్‌కు ఎరుకే. గట్టిగా తలపడితే కొంతకాలం అమెరికా సేనలను చికాకుపరచడం సాధ్యమే మోగాని అందుకు అమితమయిన మూల్యం చెల్లించవలసి వస్తుందనే సంగతి కూడా ఆయనకు తెలుసు. ఇదేదో ఇరాన్‌తో ఎనిమిదేళ్ల పాటు ఉండీ ఉడిగీ సాగించిన ముసురు యుద్ధం వంటిది కాబోదని పశ్చిమాసియాను తుడిచిపెట్టగల అతి భీకరయుద్ధం కాగలదనే భయం కూడా హుస్సేన్‌కు కలిగి ఉండాలి. అందుకే అమెరికన్ యుద్ధనౌకల కవ్వింపు కాల్పులకు ఇరాక్ సేనలు బదులుచెప్పలేదు. ఎదురుకాల్పులే జరిపి ఉంటే ఈ సరికి గల్ఫ్‌లో యుద్ధజ్వాలలు మిన్నుముట్టి వుండేవి. ఆ జ్వాలల్లో చిక్కుకుని జనం చేసే హాహాకారాలు విశ్వమంతటా ప్రతిధ్వనిస్తూ వుండేవి. తొందరపడి అమెరికాతో తలపడనందుకు ఒకవిధంగా ఇరాక్‌ను అభినందించవలసిందే. అయితే గల్ఫ్ నుంచి అమెరికా బలగాలను ఉపసంహరించుకునేటట్టు చేయడానికి, అమెరికన్ ఉక్కు బలగాల ఒక్కుమ్మడి దాడి నుండి కాపాడుకోవడానికి సద్దంహుస్సేన్ అమానుషమైన ఒక ఎత్తుగడ వేశాడు. ఉద్యోగరీత్యా వ్యాపారరీత్యా ఇరాక్, కువాయిట్‌లలో ఉంటున్న ఎనిమిదివేలమంది అమెరికన్, బ్రిటన్ పౌరులను బంధించి వారి ప్రాణాలను స్వీయభద్రతకు కవచంగా ధరించాడు. అమెరికా సేనలు ధ్వంసధూళి చేయగల తమ చమురు క్షేత్రాలలో, సైనికస్థావరాలలో ఈ ఎనిమిదివేల మంది అమాయక అమెరికన్, బ్రిటన్ పౌరులను బంధించి ఉంచినట్లు వార్తలు చెబుతున్నాయి. క్రైం సినిమాలలో బలవంతుడయిన శత్రువును అదుపుచేయడానికి అతడి ఆత్మ బంధువులను చెరబట్టిన చందంగా ఇరాక్ అధ్యక్షుడు హుస్సేన్ తన ఆధీనంలోని అమెరికన్, బ్రిటన్ జాతీయుల ప్రాణాలను పణంగా స్వీకరించదలిచాడు. ప్రస్తుత సంక్షోభంలో ఏమాత్రం ప్రమేయంలేని అన్నమూ పున్నెమూ ఎరుగని వేలాదిమంది పాశ్చాత్యుల ప్రాణాలను బలిపీఠంమీద నిలబెట్టాడు. యుద్ధతంత్రంలో భాగంగా అమాయకజనం ప్రాణాలతో పాచికలాడడం ఎంతమాత్రం క్షంతవ్యం కాదు. సద్దంహుస్సేన్ మానవవిలువలను ఉల్లంఘించాడనేది ఎవరూ కాదనలేని వాస్తవం. గతంలో ఇరాన్ 55 మంది అమెరికన్ దౌత్యసిబ్బందిని ఏడాదికిపైగా బందీలుగా ఉంచి అమెరికాను భయపెట్టింది. అంతకుమించిన అత్యంత గర్హనీయమయిన రాక్షసత్వానికి ఇరాక్ ఇప్పుడు ఒడిగట్టింది. దేశాలమధ్య, ప్రభుత్వాల మధ్య విభిన్న ప్రాబల్యకూటాల మధ్య ఎంతటి భీషణమైన శత్రుత్వం తలఎత్తినా అన్ని దేశాలకు చెందిన అమాయక పౌరులకు ఎటువంటి హాని కలుగకుండా చూడడం విధిగా అందరూ పాటించవలసిన అంతర్జాతీయనీతి కావలసి ఉంది. అసలు దేశాల మధ్య విభేదాలను అంతర్జాతీయవేదిక మీద పరిష్కరించుకునే సంస్కారం వర్తమాన ప్రపంచానికి అబ్బలేదనే చేదువాస్తవం ఇప్పటి గల్ఫ్ సంక్షోభంలో అక్కడ అమెరికా నిర్వహిస్తున్న పాత్రలో స్పష్టంగా గోచరిస్తున్నది. సమస్యను ఒకవైపు భద్రతామండలి సావధానంగా పరిశీలించి చర్చించి నిర్ణయాలు తీసుకుంటున్నప్పుడు వాటికి అనుగుణంగా నడచుకోవడం ప్రపంచదేశాల బాధ్యత. అమెరికా ఆ మేరకు వ్యవహరించి ఉంటే వ్యవహారం ఇంతదాకా వచ్చి ఉండేదికాదు. సద్దంహుస్సేన్ కత్తిని అక్కడి పాశ్చాత్యుల ప్రాణాలమీద వ్రేలాడగట్టి ఉండేవాడు కాదు. ఒకరకంగా చూసుకుంటే ఇరాక్‌లోని అమెరికన్, బ్రిటన్ జాతీయుల ప్రాణాలకు ఇప్పుడు కలిగిన ముప్పు అమెరికా అధ్యక్షుడు జార్జిబుష్ అంతర్జాతీయ జమీందారీ తనంవల్ల ఉత్పన్నమయినదే. భద్రతామండలి ఆదేశించిన ఆర్థిక ఆంక్షలకే అమెరికాతోసహా అన్ని దేశాలు కట్టుబడి ఉంటే ఎంతో బాగుండేది. అమెరికా తన బలగాలను గల్ఫ్‌లో మోహరించి ఇరాక్‌ను దిగ్బంధనం చేసే వరకు వెళ్లకుండా ఉంటే లెస్సగా ఉండేది.

ఆక్రమిత కువాయిట్ నుంచి ఇరాక్ వైదొలగవలసిందే. ఇందులో భిన్నాభిప్రాయానికి తావు లేదు. అది అలా వైదొలగడానికి సుముఖంగా లేనప్పుడు వారిని బలవంతంగానైనా అక్కడినుంచి తొలగించ వలసిందే. అయితే ఆ పనిని చేయవలసింది ప్రపంచ సమాజమేగాని ఏ ఒక్క దేశమో కాదు. ఇప్పటికయినా మించిపోయింది లేదు. అమెరికా గల్ఫ్‌లో సైనిక సమీకరణకు, ఇరాక్ దిగ్బంధనానికి సన్నద్ధత చెప్పి ఐక్యరాజ్య సమితి ఆదేశాల మేరకు నడచుకోవడానికి సిద్ధపడితే గల్ఫ్ సంక్షోభం సుఖాంతం కావడానికి అవకాశాలు మెరుగుపడతాయి. ఎనిమిదివేలమంది అమెరికన్, బ్రిటన్ జాతీయుల ప్రాణాలు దక్కుతాయి. అత్యవసర ప్రాతిపదికపై ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాన్ని కూడా ఏర్పాటుచేసి ఇరాక్ దురాక్రమణకు, గల్ఫ్‌లో అమెరికా అమచిత జోక్యానికి వ్యతిరేకంగా ప్రపంచాభిప్రాయాన్ని సమీకరించడం అవసరం.

ఖనిజలవణాల ప్రాముఖ్యత

మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే పిట మిట్టలు, క్రొవ్వులు, పిండి పదార్థాలు, మాంసకృత్తులతోపాటుగా ఖనిజలవణాలు కూడా తీసుకోవాలి. మన శరీరంలోను, మొక్కల్లోను ఇంద్రియ, నిరింద్రియ పదార్థాలు అనేకం ఉన్నాయి. శరీరంలో ఈ లవణాలు తగినంతగా లేకపోతే ఆరోగ్యం దెబ్బతింటుంది. ఇంతవులు మొక్కల్లో యాభై అయిదు రకాల మూలకాలున్నాయి. శరీరంలో ఉండే ఖనిజ లవణాల్లో ఎనభై శాతం వరకు కాల్షియం, మెగ్నీషియం, సోడియం, పొటాషియం, భాస్వరం, గంధకం ఉంటాయి. మనిషి సగటు ఇరవై నుంచి ముప్పై గ్రాముల ఖనిజ లవణాలను చెమట, మూత్రాల ద్వారా విసర్జిస్తున్నందున, మనం వీటిని తిరిగి మళ్ళీ భర్తీ చేసుకోవాలి.

కరివేపాకు, తోటకూర, క్యాబేజీ, కొత్తిమీరల్లో ఉండే కాల్షియం ఎముకలు, దంతాల పెరుగుదలకు, గట్టిపడేందుకు, రక్తం త్వరగా గడ్డకట్టేందుకు, గుండె సరిగా కొట్టుకోవటానికి, కండరాల నొప్పులు తగ్గేందుకు దోహదపడుతుంది. 'రికెట్స్' జబ్బును నయం చేయటంలో కాల్షియం అతి ముఖ్యమైన పాత్ర వహిస్తుంది. మనిషి శరీరంలో ఒక బకెట్ కాల్షియం ఉంటుంది.

చెట్ల ఆకుల్లో మెగ్నీషియం లవణం వుంటుంది. ఈ లవణము మెదడు, రక్తకణాలు, వెన్నెముక, మెదడుల్లో ఉంటుంది. దీని లోపం వలన నరాల బలహీనత, కండరాల నొప్పులు వస్తాయి. పాస్ఫోలిపిడ్స్, న్యూక్లియోప్రోటీన్ల నిర్మాణానికి భాస్వరంలో నూటికి భాస్వరం లవణాలెంతైనా అవసరం. శరీరంలో ఉండే భాస్వరంలో నూటికి ఎనభై పాళ్ళు ఎముకలు, దంతాల్లోనే ఉంది. మనిషి శరీరంలో ఉండే భాస్వరంతో 2200 అగ్గిపుల్లలను తయారు చెయ్యవచ్చును. పచ్చటి ఆకుల్లో ఉండే క్లోరోఫిల్, జంతువుల రక్తంలో ఉండే హిమోగ్లోబిన్‌లు కాపర్ లవణాల నుంచే తయారైనాయి. శరీరంలో నీటిపరిమాణాన్ని స్థిరంగా వుంచటానికి జరార రసంలో హైడ్రోక్లోరికామ్లం ఏర్పడటానికి, ఆమ్లజార సమతా స్థితిని స్థిరంగా ఉంచటానికి క్లోరైడ్ అయాన్లు కొన్ని ఖనిజాలతో కలసి మనిషి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తున్నాయి.

మనిషి రక్తంలో ఉండే హిమోగ్లోబిన్‌లో ఇనుము ఉంటుంది. మనిషి శరీరంలో ఉండే అయిదు లీటర్ల రక్తంలో సుమారు అయిదు గ్రాముల ఇనుము ఉంటుంది. దీనితో రెండంగుళాల మేకును తయారు చేయవచ్చును. సగటు మనిషికి 12 మి.గ్రా గర్భిణీ స్త్రీలకు 15 మి.గ్రా. (అంతకు మించి) ఇనుము అవసరమవుతుంది. ఈ లవణ లోపం వలన ఎనీమియా (రక్తహీనత) ఆకలి లేకపోవుట, కణాలకు ఆక్సిజన్ సరిగా సరఫరా కాకపోవటం జరుగుతుంది. ఈ లవణాలు లోటుపాటు, మునగాకు, కరివేపాకు, మాంసాల్లో దొరుకుతుంది. విటమిన్ B12 లో కోబాల్ట్ ఉంటుంది. ఇది ఎర్ర రక్తకణాలను వృద్ధి చేస్తుంది.

జింకు లవణాలు మూత్రపిండాలు, కాలేయం సరిగా పనిచేయటానికి దోహదం చేస్తున్నాయి. కార్బోహైడ్రేట్‌ల జీవన ప్రక్రియ కనసరమైన ఇన్సులిన్ అనే ఎంజైమ్‌లో కూడా జింకు ఉంటుంది. ఈ లవణ లోపం వల్ల మనం తీసుకొన్న ఆహారం గ్లూకోజ్‌గా మారినప్పటికీ, రక్తంలో ఇన్సులిన (శక్తిగా మార్పు చెందక) 'షుగర్'గా జబ్బు వస్తుంది. రక్తంలో చక్కెర పెరగటాన్ని 'హైపర్ గ్లైసీమియా' అని మూత్రంలో చక్కెర పేరుగటాన్ని 'గ్లైకోజూరియా' అని అంటారు. చక్కెర, కాలేయం, కండరాల్లోనూ ఉండే గ్లైకోజన్ స్థాయిని తగ్గించి శరీరాన్ని బలహీనపరుస్తుంది. దీనితో శరీరం బాగా బలహీనపడి కండరాలకు బాగా అలసట వస్తుంది. కొన్ని సందర్భాల్లో మరణం కూడా సంభవించవచ్చును.

మనం రోజూ తినే ఆహారంలో నాలుగు గ్రాముల పొటాషియం లవణాలుండాలి. ఇవి దేహ కణాల్లోపల ఉంటే, సోడియం లవణాలు కణాల వెలుపల ద్రవాల్లో ఉంటాయి. ఇవి రెండూ దాదాపు ఒకే రకమైన పని చేస్తాయి. పొటాషియం లవణాలు శరీరంలో తగినంతగా లేకపోతే వాంతులు, విరేచనాలు, మూత్రపిండాలు పాడైపోవటం, గుండె ఆగిపోవటం కండరాలు బలహీనమై చచ్చువడటం జరుగుతుంది.

ఎండాకాలంలో వచ్చే పడదెబ్బకు ప్రధాన కారణం శరీరంలో సోడియం లవణాలు చెమట ద్వారా ఎక్కువగా బయటకు వెళ్లిపోవటమే. రోజూ మనం ఆహారం ద్వారా ఎదిహేను గ్రాముల ఉప్పు (సోడియం క్లోరైడ్) ను తీసుకుంటున్నప్పటికీ ఇందులో నూటికి తొంభై పాళ్ళ మూత్రం, చెమటల ద్వారా బయటకు పోతాయి. సోడియంను ఎక్కువగా తీసుకంటే అంతగా పొటాషియం, ఎంత ఎక్కువగా పొటాషియంను తీసుకుంటే అంతగా సోడియం బయటకు పోతాయి. మొక్కలు పొటాషియం ఎక్కువగా ఉండే ఆహారాన్ని, జంతువులు సోడియం ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకొంటాయి. ప్రతి 100 మిల్లి లీటర్ల రక్తంలో 160 మిల్లి గ్రాముల సోడియం ఉంటుంది. దీని లోపం వలన అల్జీ- క్షార సమతుల్యత దెబ్బతినటం, ఎనీమియా, అల్ప రక్తపోటు, నరాలు, కండరాల జబ్బు లొస్తాయి. ముఖ్యంగా విరేచనాలయ్యే పిల్లలకు కాచిన నీటిలో ఉప్పు, పంచదార (ఓరల్ రీ హైడ్రేషన్ సొల్యూషన్) ను కలిపి త్రాగించి ప్రాణాలను కాపాడవచ్చును.

శరీరంలో ఉండే థయామిన్లలో గంధకం ఉంటుంది. ఇంకా ఇది ప్రోటీన్ల నిర్మాణానికెంతగానే దోహదపడుతుంది. పెద్ద బచ్చలి, మొంతికూర, ఓట్స్ వీటిలో పుష్కళ్ళు కోడి గ్రుడ్లలో ఎక్కువగా ఉంటుంది లవణం. మనం తీసుకొనే ఆహారాన్ని అయోడిన్ లవణం శక్తిగా మార్చుతుంది. ఇది లోపం వలనప్పుడు థైరాయిడ్ స్టిములేటింగ్ హార్మోన్ గణనీయంగా పెరుగటం వల్ల థైరాయిడ్ గ్రంథి సరిగా పనిచేయదు. దీని మూలంగా "గాయిటర్" (గొంతు గుల్యూ వాపు) వ్యాధి వస్తుంది. కనుక మనం అయోడైజ్ చేసిన ఉప్పును వాడుకోవటం ఎంతైనా శ్రేయస్కరం.

ఆర్సెనిక్ లవణాలను తక్కువ పరిమాణంలో తీసుకుంటే సిఫిలిస్, రక్తహీనత, లుకేమియా, అతినిద్ర జబ్బులు తగ్గుతాయి. దీని లవణాలను క్రిమిసంహారిణిగా, కలుపు మొక్కల నివారిణిగా, యుద్ధవాయువుల తయారీలో ఉపయోగిస్తారు. ఈ లవణాలను 0.6 నుంచి ఒక గ్రాము చొరకు తీసుకుంటే విషపు భావాన్ని కలుగజేస్తాయి. ఇంకా శీర్షకోశంలో జీవకణాలు చనిపోవుట, నరాల బలహీనత, వాంతులు, విరేచనాలు, తల నొప్పి, కండరాల నొప్పులు వస్తాయి.

రం ఖనిజ లవణాలు మనిషి శరీరంలో అభివృద్ధి చెందాలంటే తాజా పండ్లను తినాలి. వీటితో పాటు పాలు, ఆకుకూరలు కూడా తీసుకోవాలి. ఎందుచేతననగా 100 గ్రాముల కరివేపాకులో 4.2 గ్రాములు, అరిసె ఆకులో 3.1 గ్రాములు, చింతచిగురులో 8.5 గ్రాములు, తోటకూరలో 3.6 గ్రాముల ఖనిజ లవణాలున్నాయి. కనుక మన మంతా ఖనిజలవణాల ప్రాముఖ్యతను గుర్తించి, అవి మన శరీరంలో ఇమిడేట్లుగా (ఆహారం ద్వారా) చూసుకోవటం ఎంతైనా అవసరం.

-ఎ.ఎన్.ఎస్. శంకరరావు

ధనుర్విద్యావిలాసం

కొరియన్ యువ క్రీడాకారుడు విల్లు అందుకుని, నారి సారించి- అమ్ము ఎక్కుపెట్టి ఎదిలితే చాలు.... అంతర్జాతీయ ధనుర్విద్యా పారంగతుల గుండెల్లో గులాబీలు రేకలే విచ్చుకుంటాయి. ఆ దేశ క్రీడాకారులు విలు విద్యాపాటవంలో అంతటి అతితేనల దిట్టలు.

అయితా రేపు సెప్టెంబరు బీజింగ్‌లో జరిగే ఆసియా క్రీడల్లో పోటీలకు కొందరు కొత్త విలుకాడ్రను కూడా తయారు చేసేందుకు ప్రోత్సహించాలని కొరియా నిర్ణయించింది. ఆ ధ్యేయంతోనే ఎందరో యువతి యువకులకు ఇప్పుడక్కడ శిక్షణగరపబడుతూంది. పోటీలో శిక్షణ పొందుతున్న ఒక కొరియన్ బాలిక పొత్త ధనుర్విద్యా న్యాసం చూడవచ్చు.

గుండె గూడుల్లో గులాబీలు

కొరియన్ల కోటి వీణెల శృతులను మీటుతూండే పుష్పాలు ఏవో తెలుసా.... గులాబీ! గులాబీ కన్నెనో, ఆ రంగు చెక్కిళ్లనో చూసి పరవశించని వారుండరు, స్ఫురించిన విషమధ్యని యువతనూ వృద్ధా వృద్ధా అంటూ ఉద్బోధిస్తున్నారు ఆ దేశస్తులు.

'మీ గుండెలను గులాబీలు జేసే పుష్పం ఏది' అన్న అంశంపై దక్షిణ కొరియాలో జరిగిన ఓ 'గాలప్ పోల్'లో పాల్గొన్న స్త్రీపురుషుల్లో మూడొంతుల మంది గులాబీకే గుండెల్లో గూడులుకట్టుకుని కనిపించారుట.

గులాబీకి గుండెలో గూడుకట్టి నిలిపి ఉంచడమే కాదు ఏడాది కాలంలో కనీసం బక్కమారయినా 49.5 శాతం పురుషులూ, 43.4 శాతం స్త్రీలూ గులాబీలు కొని అందించారు.

యువ కొరియన్లూ విద్యార్థులే ఇలా గులాబీలు కొని గుండెలకు హత్తుకునేవారిలో అత్యధికంగా ఉన్నారుట.

మధ్యప్రాచ్యంపై యుద్ధ మేఘాలు

కువైట్‌ను తమ దేశంలో విలీనం చేసుకొంటున్నట్లు ఇరాక్ ప్రకటించిన మరుక్షణంలోనే అమెరికా తన సైనిక దళాలను, యుద్ధ విమానాలను సౌదీ అరేబియాలో మోహరింప చేయడం మొదలు పెట్టడంతో 'గల్ఫ్' సంక్షోభం నేడు తారాస్థాయికి చేరుకుంది. పశ్చిమ ఆసియాలో మరి ముఖ్యంగా కువైట్, సౌదీ అరేబియా దేశాల్లో ఇరాక్ "విస్తరణ వాదానికి" ఎదురుగా నిలుస్తామని అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ బాహాటంగానే ప్రకటనలు చేయడం మాత్రమే కాకుండా, ఇరాక్ సైనిక దళాలు సౌదీ అరేబియాపై ఏ సమయంలోనైనా దాడి చేయవచ్చుననే ఆందోళనతో మొదటి చర్యగా ఆ ప్రాంతానికి వైమానిక దళానికి చెందిన నాలుగువేల మంది సిబ్బందిని తరలించి చేయడం గమనించవలసి ఉంటుంది.

దీనికి తోడు అమెరికా తన యుద్ధ విమానాలను, నావికా దళాలను కూడా సింధుశాఖలో అప్రమత్తం చేసింది. సౌదీ అరేబియాను కాపాడాలనే ఉద్దేశ్యంతో గతవారం ఆరంభంలో తమ దేశ రక్షణ మంత్రిత్వశాఖ సీనియర్ అధికారులతో సంప్రదింపులు జరిపిన అనంతరం అమెరికా రక్షణ మంత్రి డిక్ చెనీ సింధుశాఖలోనూ, సౌదీ అరేబియా చుట్టు పక్కలా సేనలను హాహా ఉంచాలని నిర్ణయం తీసుకోవడం ప్రపంచ ప్రజలకు తెలిసిన విషయమే.

కువైట్ నుంచి ఇరాక్ వైదొలగక పోయినట్లయితే అక్కడికి అరబ్ దేశాలన్నీ తమ వంతు కర్తవ్యంగా తమ సేనలను పంపించడానికి "అరబ్ లీగ్" సమావేశంలో నాయకులు అంగీకరించడం ఇరాక్ 'చర్యలు' అరబ్ ప్రపంచానికే తీవ్ర విఘాతం కలిగిస్తున్నాయని వాపోవడం గమనార్హం. కువైట్ నుంచి ఇరాక్ సేనలు వైదొలగేంతవరకూ, అలాగే, సౌదీ అరేబియాపై ఏ విధమైన సైనిక దాడులకు పాల్పడినా తాము 'పవిత్ర యుద్ధం' కొనసాగించడానికి సిద్ధమేనని కూడా 'అరబ్ లీగ్' సమావేశం ఇరాక్ నాయకుడు సద్దమ్ హుస్సేన్‌ను హెచ్చరించింది. ఒక వైపు ప్రపంచం నలుమూలల నుంచి ఇరాక్ దాడుల పట్ల నిరసన జ్వాలలు వ్యక్తమవుతుండగా, మరోవైపు తమ దేశం పైగానీ, లేదా ఏదైనా ఒక అరబ్ రాజ్యం పైగానీ పాశ్చాత్య దేశాలు దాడికి పూనుకొంటే దానిని తిప్పికొట్టేందుకు అశేష ఇరాక్ ప్రజానీకం ఎంతమాత్రం వెనుకాడబోదని సద్దమ్ హుస్సేన్ చేసిన ప్రకటనను పాశ్చాత్య దేశాలు మాత్రమే కాకుండా, యావత్ అరబ్ ప్రజానీకం తీవ్రంగా గర్హించడం మరో పరిణామమనే చెప్పవలసి ఉంటుంది.

ఇప్పుడు కువైట్‌పై దాడి చేసి దానిని హస్తగతం చేసుకోవడం కూడా ఈ రాజకీయ సాంస్కృతిక పరిణామక్రమంలోని భాగం మాత్రమేనని ఇరాక్ సగర్వంగా ప్రకటించుకొంటోంది. మరో విధంగా కువైట్‌ను తమ దేశంలో విలీనం చేసుకోవడమనేది "పవిత్ర యుద్ధం"లో 'విజయవరంవర' లాంటిదని కూడా ఇరాక్ నేత సద్దమ్ హుస్సేన్ చెప్పుకోవడంలో అర్థంలేకపోలేదు.

అపార చమురు నిక్షేపాలకు, ఉత్పత్తికి నిలయాలైన అరబ్ దేశాలకు పాశ్చాత్య దేశాలు తమ పెట్టుబడులను తరలించి, "బహుళ జాతి సంస్థల" పేరిట ఆయా దేశాలను విపరీతంగా దోపిడీ చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. పశ్చిమ ఆసియాపై తమ ఆధిపత్యాన్ని నిరాటంకంగా కొనసాగించేందుకుగాను అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ లాంటి దేశాలు చమురు రాజకీయాలు నెరపడంతో పాటు, ఆయా అరబ్ దేశాల మధ్య చిరకాలంగా నెలకొని ఉన్న విభేదాలను ఆసరా తీసుకొని ఆ దేశాల అధినేతల మధ్య కొరుచిచ్చు రగులుస్తూ 'అగ్నికి' ఆజ్యం పోస్తుండడం దురదృష్టకరమైన పరిణామమనే చెప్పాలి.

గల్ఫ్‌లో నెలకొంటున్న ప్రస్తుత అస్థిర పరిస్థితుల పట్ల ప్రపంచ దేశాలన్నీ కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అరబ్ రాజ్యాలను అరబ్ దేశాల ప్రజలు మాత్రమే రక్షించుకోవలసి ఉండగా, దురదృష్టవశాత్తు ఇప్పుడు కువైట్‌లో ఏర్పడిన తాజా రాజకీయ పరిస్థితిని అమెరికా తన చెప్పు చేతల్లోకి తీసుకోవాలని ప్రయత్నిస్తుండడాన్ని సభ్య ప్రపంచం ఏమాత్రం సహించకూడదు. ఒక దేశం ఆంతరంగిక వ్యవహారంలో మరో దేశం జోక్యం చేసుకోవడమో లేదా ఆ దేశంపై దాడి జరపడమో తటస్థిస్తే దానిని తిప్పికొట్టేందుకు ఆ దేశ ప్రజలు మాత్రమే సమాయత్తం కావలసి ఉంటుంది. పెట్టుబడులను ఎగుమతి చేసే ప్రతి సామ్రాజ్యవాద దేశం కూడా తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే ఇతర దేశాలను రక్షించాలనే నెపంతో తన సైన్యాలను మోహరింప చేస్తుండడమనేది చారిత్రక సత్యం.

కువైట్, సౌదీ అరేబియాల విషయంలో అమెరికా కూడా ప్రస్తుతం ఎప్పటిలాగే తన రాజకీయ కుటిల నీతిని ప్రదర్శిస్తూ, అరబ్ ప్రజల "మెప్పు" పొందాలని ప్రయత్నిస్తోంది. ఐక్యరాజ్యసమితి నెరపవలసిన 'శాంతి' చర్చలను నేరుగా అమెరికా ప్రభుత్వమే చేపట్టాలనుకోవడం ఏ మాత్రం హర్షించదగిన పరిణామం కాదూ కాబోదు కూడా.

సింధుశాఖలోకి అంతర్జాతీయ సైనిక దళాలను పంపించవలసిన గురుతరమయిన బాధ్యత ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిపై ఉండగా, దాని అమోదం గానీ, ప్రమేయంగానీ లేకుండా, ఆ ప్రాంతంలో అమెరికా తన సైనిక దళాలను, యుద్ధనౌకలు, యుద్ధ విమానాలను మోహరింపచేయడం, ఈ చర్యలకు కొన్ని పాశ్చాత్య దేశాలు చత్తాను పలకడం కూడా ప్రమాదకరమైన ధోరణులనే పేర్కొనవచ్చు.

కువైట్‌పై ఇరాక్ దాడిని అగ్రరాజ్యమైన సోవియట్ యూనియన్ తీవ్రంగా ఖండించినప్పటికీ, ఆ వ్యవహారం పూర్తిగా అరబ్ ప్రపంచానికే వదిలి పెట్టేయాలని వ్యాఖ్యానించింది. సింధుశాఖలో తాము ఎంతమాత్రం జోక్యం చేసుకోబోమని కూడా సోవియట్ విదేశాంగ మంత్రిత్వశాఖ ఖరాఖండీగా తెలియజేయడాన్ని అమెరికా కూడా పరిగణనలోకి తీసుకోవాలి. అరబ్ ప్రజల సమస్యలను అరబ్ ప్రపంచమే పరిష్కరించుకో గలగాలి.

ఒక్క మాటలో చెప్పాలంటే ప్రస్తుతం, పశ్చిమాసియాలో నెలకొని ఉన్న రాజకీయ సంక్షోభాన్ని అరబ్ దేశాల అధినేతలే అంటే 'అరబ్-లీగ్' మాత్రమే పరిష్కరించడం లేదా పరిష్కార మార్గాలు వెదకడం సముచితం. అరబ్‌లీగ్ కాకుండా, మరే ఇతర బాహ్య శక్తులు జోక్యం చేసుకొన్నా అది ప్రస్తుత పరిస్థితుల్లో అభానుపాలు కాక తప్పదు. కాగా ఆగస్టు నడకొండలో జేసిన కైరోలో జరిగిన అరబ్‌లీగ్ సమావేశంలో పన్నెండు ఇస్లామిక్ దేశాల నాయకులు తమ తమ దేశాల సేనలను సౌదీ అరేబియాకు పంపించి ఇరాక్‌కు బుద్ధి చెప్పాలని ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకొన్నారు.

ఇతర అరబ్ దేశాల నుంచి అమెరికా తన జోక్యానికి తనకు తానుగా స్వస్తి చెప్పడం తదితరమైనవి.

ఇరాక్ చేసిన ఈ తాజా ప్రతిపాదనలకు అరబ్ దేశాలు తమ సుముఖతమ వ్యక్తం చేసినప్పటికీ, సద్దామ్-హుస్సేన్‌తో చేతులు కలిపేందుకు మాత్రం ముందుకు రావకపోవడం ఆశ్చర్యకరమైన విషయమే. ఇప్పటికే, సింధుశాఖలో తమ అస్తిత్వాన్ని కాపాడుకొంటున్న పాశ్చాత్య సైన్యాలు, ఇప్పుడిప్పుడే "యుద్ధ రంగానికి" సమాయత్తమవుతున్న అరబ్

ఇరాక్ దురాక్రమణలను తిప్పికొట్టేందుకు సౌదీ అరేబియాకు పవిత్ర సేనలను పంపించాలనే 'అరబ్‌లీగ్' నిర్ణయం ప్రకారం ఈ మేరకే ఈజిప్టుకు చెందిన తొలి సైనిక బృందం ఒకటి ఆ ప్రాంతానికి బయలుదేరింది. ఇకపోతే మారుతున్న రాజకీయ వాతావరణంలో ప్రపంచాన్ని ఆలోచింపచేసే ఒక తాజా ప్రతిపాదన చేయడం ద్వారా 'ఇరాక్' తన రాజకీయ వ్యూహాలను, యుద్ధనీతిని మార్చుకోన్నట్లు కన్పిస్తోంది. ఆ ప్రతిపాదనలో ముఖ్యంగా చెప్పుకోదగినవి ఏమిటంటే, ఆక్రమిత అరబ్ దేశాల నుంచి ఇజ్రాయెల్ వైదొలగడం, లెబనాన్ నుంచి సిరియన్ సేనలు, అలాగే, సౌదీ అరేబియా, కువైట్, ఇంకా దేశాల ఆధీనంలో ఉన్న 'అరబ్-లీగ్' సేనలు తమ తమ దేశాలకు తిరిగి వెళ్లిపోవడం వంటివి ఇరాక్ ప్రతిపాదనలో ముఖ్యమైనవి. ఇరాక్ ప్రతిపాదనలు ఆమోదయోగ్యమైనవి కాకపోయినప్పటికీ, ఆ ప్రతిపాదనలు ఆచరణ సాధ్యమయితే ఈ ప్రాంతంలో శాంతి నెలకొనే అవకాశాలు మెరుగుపడతాయి. ఇప్పటికే, సింధుశాఖలో తమ అస్తిత్వాన్ని కాపాడుకొంటున్న పాశ్చాత్య సైన్యాలు, ఇప్పుడిప్పుడే "యుద్ధ రంగానికి" సమాయత్తమవుతున్న అరబ్ దేశాల మధ్య సాయుధ ఘర్షణలు తప్పని వాతావరణం నెలకొని ఉండగా, మరోవైపు యుద్ధ యుద్ధం కారుమేఘాలు, అమెరికన్ సామ్రాజ్యవాదులను తిప్పికొట్టేందుకు అవసరమైతే "అత్యంత ప్రాణాంతకమైన రసాయనిక ఆయుధాలతో దాడులు కొనసాగించడానికి కూడా వెనుకాడబోమని ఇరాక్ హెచ్చరించడంతో సమ్యప్రాచ్యంలో ఏదో ఒక మూడ యుద్ధం 'యుద్ధం' సంభవించక తప్పదని పాశ్చాత్య దేశాలకు చెందిన రాజకీయ పరిశీలకులే కాకుండా, ఇరాక్ వ్యతిరేక అరబ్ దేశాల ప్రతినిధులు సైతం భయాందోళనలు వ్యక్తం చేస్తున్నాయి.

-ఆస్టర్ పాల్

రేపిస్ట్ సంస్కృతిలో శీలవధ

'ఏ స్త్రీ అయినా 'రేప్'కు గురి అయినపుడు, ఆ 'రేప్' ఫలితంగా ఏర్పడ్డ గర్భాన్ని తొలగించుకోదా'న్ని చట్టబద్ధం చేస్తూ ఆస్ట్రేలియన్ ప్రభుత్వం ఆ మధ్య ఓ శాసనం చేసింది. రేప్‌కు గురి అయిన స్త్రీకి అలాంటి హక్కు ఉన్నదని నిర్దేశించడమూ, అందుకు మార్గం సుగమం చేయడమే దీని ఉద్దేశం. స్త్రీని రేప్‌చేసి, అత్యాచారానికి గురి చేసి ఆమె 'శీల'వికి పాని కలిగించిన వాడిని ఇది శిక్షించదు.

ఈ శాసనం ఇలాగే కనిపిస్తున్నప్పటికీ, నిజానికి దీని లక్ష్యం నేరు రేప్ అనే 'చర్య' ఫలితంగా స్త్రీ గర్భంలో రూపుదిద్దుకుంటున్న 'శిశువు'ను (లేక ఆ పిండాన్ని) పరిమార్చడం, లేదా అలా పరిమార్చు దగ్గదిగానే ఆ 'శిశువు'ను పరిగణించడం దీని ఉద్దేశం, అంటే ఆ చర్యకు కారణమయిన వ్యక్తిని ఈ చట్టం గమనించదు. ఆ చర్యకు నేరుగా గురయిన స్త్రీని ఈ చట్టం సమూలానికి 'నేల'గా 'అపవిత్రం'గా ప్రకటించడమూ లేదు. వారి శరీరాల్లో, వారి మానసిక ఉద్రేకాలు, ఉద్వేగాలు భావానుభూతుల్లో కల్గిన నందడ్డ, వెంపలవాలని కూడా ఈ చట్టం అవాంఛితంగా ప్రకటించడం లేదు. కాని, ఆ చర్య ఫలితంగా, సమాజ రీతిలో వారి శరీరాల నుండి వెలువడిన శుక్ర-శోణితాల సంయోగ ఫలితంగా కాంక్రమంలో ఏర్పడిన పిండాన్ని/శిశువును ఈ చట్టం క్షుణ్ణంగా-పరిమార్చదగ్గదిగా-పరిగణించి ప్రకటిస్త

బతుకుతెరువులేకే పాలమూరు నేతకార్మికులు వలస

ప్రభుత్వంనుంచి తగిన ప్రోత్సాహం లేక పాలమూర్ జిల్లానుంచి 20 వేల చేనేత కార్మిక కుటుంబాలవారు పొట్టపోసుకు నేందుకు బొంబాయి, మారెగాం, షోలాపూర్, అహ్మదాబాద్ ప్రాంతాలకు తరలివెళ్ళారని, మహబూబ్ నగర్ నుంచి ఎన్నికైన కాంగ్రెస్(ఐ) శాసనసభ్యుడు శ్రీ పులి వీరన్న తెలిపారు. ఈ విధంగా వెళ్ళిన వారిలో తమ నియోజకవర్గానికి చెందిన ఐదువేల కుటుంబాలవారు ఉన్నారని ఆయన ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. ఎంతో నైపుణ్యాకల మన కార్మికులు అక్కడికి వెళ్లి మాస్టర్ వీవర్ల దగ్గర కూలీలుగా బతుకుతున్నారనీ పేర్కొన్నారు. వారిని రప్పించేందుకు సత్వర పునరావాస చర్యలు తీసుకోవడం అవసరమని చెప్పారు. ఇందుకోసం మహబూబ్ నగర్ జిల్లాలో నేవర్ లూంలను ఎక్కువగా స్థాపించాలని ప్రారంభంలో వేయి నేవర్ లూంలను ఏర్పాటు చేసేందుకు పథకాన్ని రూపొందిస్తున్నారని తెలిపారు. రెండుకోట్లు వ్యయమయ్యే ఈ పథకానికి ప్రభుత్వం, బ్యాంకులు కలిసి సహాయం చేస్తాయని చెప్పారు. దేశంలో తెల్లా నాణ్యతగల వస్త్రాలు మహబూబ్ నగర్ జిల్లా నారాయణపేట, గద్వాలలోనే తయారవుతున్నాయని అన్నారు. నారాయణపేటలో చేనేత కార్మికుల కోసం సైజింగ్ యంత్రాన్ని నెలకొల్పినట్లు చెప్పారు.

మహబూబ్ నగర్‌లో మూతపడిన సహకార స్పిన్నింగ్ మిల్లును వెంటనే పునరుద్ధరించాలని ఆయన కోరారు. ఈ మిల్లుకు పోలండ్ నుంచి ఆధునాతనమైన యంత్రాలను తెప్పించారనీ దీనిని తిరిగి తెరిపించేందుకు 25 లక్షల అవసరమని తెలిపారు. మిల్లు తెరిపిస్తే గొర్రెల పెంపకందార్లకు ఎంతో ఉపయోగపడగలదని అన్నారు.

సాగునీటి సమస్యగురించి ప్రస్తావిస్తూ కోయిలకొండ, మహబూబ్ నగర్ మండలాలలో భూగర్భజలాలు ఉన్నట్లు సర్వేలో తేలిందని తెలిపారు. ఈ నీటిని వినియోగించుకొనేందుకు రెండు మండలాలలో 150 బోర్‌బావుల చొప్పున తవ్వాలని ప్రతిపాదించినట్లు చెప్పారు. ప్రపంచ బ్యాంక్ సహాయంతో ఈ బావులను తవ్వుతారని ఇందువల్ల నాలుగువేల ఎకరాలు సాగులోనికి వస్తుందని వివరించారు. వివిధ వృత్తులలో మరింత ఎక్కువ మందికి శిక్షణ ఇచ్చేందుకు వీలుగా చూత్యూర్‌లో కొత్తగా పరిశ్రమల కేంద్రాన్ని స్థాపించేందుకు ప్రభుత్వాలు జరుగుతున్నాయని చెప్పారు. ప్రస్తుతం మహబూబ్ నగర్‌లో ఒక కేంద్రం పనిచేస్తున్నదని తెలిపారు.

220 కె.వి.సబ్ స్టేషన్ కావాలి

అన్ని జిల్లాలలో ఉన్నట్లుగా మహబూబ్ నగర్ జిల్లాకు 220 కె.వి.సబ్ స్టేషన్ లేదని ఇందువల్ల లోవోల్టేజి సమస్య తీవ్రంగా ఉందని చెప్పారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో ఆంధ్రాయణ గుట్ట సబ్ స్టేషన్ నుంచి మహబూబ్ నగర్‌కు సరఫరా చేస్తున్నారని ఇందులో 50 శాతం కొత్తూరు పరిశ్రమలకు సరఫరా చేస్తున్నందువల్ల జిల్లా కేంద్రానికి సరఫరాలో అంతరాయం కలుగుతున్నదని తెలిపారు. 220 కె.వి. సబ్ స్టేషన్ ప్రతిపాదన మంజూరైందని దానిని వెంటనే నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

తమ నియోజకవర్గంలో హన్‌వాడ, కోడూరులలో 32/11 కె.వి.సబ్

స్టేషన్లు మంజూరయ్యాయని, వీటి నిర్మాణం పూర్తయితే ఇబ్బందులు తొలగుతాయని అన్నారు. వ్యవసాయ కనెక్షన్లను తక్కువ సంఖ్యలో మంజూరు చేస్తున్నారని, కనీసం గత సంవత్సరం సంఖ్యలోనైన ఆ కనెక్షన్లు ఇవ్వాలని కోరారు.

రోడ్ల గురించి ప్రస్తావిస్తూ లంబాడీ తండాలకు, హరిజన కాలనీలకు రోడ్లులేవని చెప్పారు. కోయిలకొండ మండలంలో కోయిలకొండ, మోదికూరు, గుండ్యాల, కిష్టంపల్లి, కన్నాయిపల్లి, వీరంపల్లె రోడ్ల నిర్మాణాన్ని ఈ సంవత్సరం చేపడుతున్నట్లు తెలిపారు.

మహబూబ్ నగర్ నీటికి 5 కోట్లు

కోయిల్ సాగర్‌నుంచి మహబూబ్ నగర్‌కు 5 1/2 కోట్లతో నీటి సరఫరా చేసే పథకానికి అనుమతి లభించిందని, దీనికి ప్రపంచ బ్యాంకు సహాయం అందుతున్నదని చెప్పారు. పట్టణంలో సైఫులైన్లు వేయడం కూడా పూర్తయిందని తెలిపారు. గ్రామాల విషయానికి వస్తే 50 శాతం గ్రామాలకు రక్షితనీటి సరఫరా పథకాలు ఉన్నాయని ఆ పథకాలులేని మిగతా 50 శాతం గ్రామాలకు బోర్‌బావులను తవ్వించే ప్రతిపాదనలున్నాయని చెప్పారు. భారతీయ గ్రామీణ మహిళా అభివృద్ధి సహాయంతో కోయిలకొండ మండలంలో 15 బోర్లు తవ్వుతున్నారని చెప్పారు.

పాలమూరు డిగ్రీకళాశాలకు 80 లక్షలతో భవనాలు నిర్మించే ప్రతిపాదన త్వరలో అమలు జరుగుతుందని ఇందుకోసం ప్రజలనుంచి కూడా ఐదులక్షలు విరాళంగా ఇచ్చామని తెలిపారు. పట్టణంలో ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించే ప్రతిపాదనకు కేంద్ర విద్యామంత్రిత్వశాఖ ఆమోదం లభించిందని చెప్పారు. మద్రాసులోని ఎస్.సి.ఆర్.టి.ఇ సంస్థ కూడా ఆమోదం తెలుపనాసే పాత పాలిటెక్నిక్ భవనాలలో కళాశాల ప్రారంభమవుతుందని తెలిపారు. తెలుగు మీడియం పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతలేదని అయితే ఉర్దూ మీడియం పాఠశాలల్లో ఉందని అన్నారు. కోయిలకొండ ఆసుపత్రిని 50 పడకలకు మహబూబ్ నగర్ ఆస్పత్రిని 250 పడకలకు పెంచారని వీటి పని త్వరలో ప్రారంభమవుతుందని అన్నారు. అప్పన్నపల్లివద్ద మూసివేసిన టి.బి.ఆస్పత్రిని తిరిగి పునరుద్ధరించాలని కోరారు.

హాస్టల్ బాలికపై అత్యాచారం

పీడుగురాళ్ళు, ఆగస్టు 21: (నవవార్త) : స్థానిక యస్.సి. బాలికల హాస్టల్‌లోని 7వ తరగతి విద్యార్థిని ప్రసన్నకుమారి (13)పై 12వ తేది రాత్రి హాస్టల్ వంట మనిషి సహకారంతో, ఒక వధకం ప్రకారం అదే హాస్టల్ వార్డెన్ అత్యాచారానికి పూనుకొని, 18న విద్యార్థిని తల్లి, అక్క, పట్టణ పెద్దల సమక్షంలో విద్యార్థిని చేతులు పట్టుకొని క్షమించమని వేడుకున్నట్టు తెలిసింది.

రాత్రి 7½ గంటల సమయంలో వంట మనిషి తన పని ముగించుకొని ఇంటికి వెడుతూ, తనకు తోడుగా వండుకోవటానికి ప్రసన్నకుమారిని తన ఇంటికిరమ్మనికోరగా అందుకు ఆమె తిరస్కరించింది. హాస్టల్ వాచ్‌మెన్ కూడా ప్రసన్నకుమారిని వంపుటకు అంగీకరించలేదు. ప్రసన్నకుమారిని, వార్డెన్‌తో చెప్పికొట్టిస్తానని భయపెట్టి, తాను వగటి సమయంలోనే ప్రసన్నకుమారిని తనతో తీసుకువెళ్ళుటకు వార్డెన్ నుండి అనుమతి పొందానని వాచ్‌మెన్‌కు సర్ది చెప్పి ప్రసన్నకుమారిని తనతో తీసుకు వెళ్ళింది.

ఆ రాత్రి సుమారు 11 గంటల సమయంలో దుప్పటికప్పుకొని నిదురిస్తున్న తనపై క్రీస్తుదాసు అత్యాచారానికి పాల్పడ్డాడని, తాను ఎలాగో తప్పించుకుని భయపడి కేకలు వేశానని, వేరే గదిలోవున్న వంట మనిషి బయటకు రాలేదని, ఆమె కుట్రతోనే తనను ఇంటికి పిలిచి, వార్డెన్ ఈ అత్యాచారానికి పాల్పడ్డాడని ప్రసన్నకుమారి చెప్పింది.

తరువాత వార్డెన్, వంట మనిషి జరిగిన విషయం బయటపెడితే చంపుతామని బెదిరించారని తెలిపింది. వారి బెదిరింపులకు భయపడి, తనను చూచుటకు వచ్చిన తన కుటుంబ సభ్యులతో ఈ విషయం ఆలశ్యంగా తెలిపానన్నది. సంఘటనపై ప్రసన్నకుమారి తల్లి, అక్కపై అధికారులకు, పోలీసువారికి ఫిర్యాదు చేయటానికి పూనుకొన్నారని తెలుసుకున్న వార్డెన్, స్థానికులైన తన అన్నలను కూడదీసుకొని, ప్రసన్నకుమారి తల్లి, అక్క మరికొందరు మధ్యవర్తుల సమక్షంలో తనను క్షమించమని ఇలాంటి తప్పు భవిష్యత్‌లో ఇక చేయనని ప్రమాణం చేస్తూ, ప్రసన్నకుమారి చేతులు పట్టుకొని వేడుకున్నాడని ఆ బాలిక చెప్పింది.

భారతప్రభుత్వము
డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్
అడ్వాన్స్‌డ్ డేటా ప్రాసెసింగ్
రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్

ప్లాట్ నం.6A & 6B, పోస్టుబాక్స్ నం.1, ఐ.డి.పి, జీడిమెట్ల, హైదరాబాద్-500855

ఈ క్రింది వాటిని సరఫరా చేయుటకై వేరు పొందిన తయారుదారులు/సరఫరాదారులు/అధికారం పొందిన ఏజెన్సీలనుండి టెండరు నంబరు, అంశం మరియు గడువు తేదీలు స్పష్టంగా వ్రాసి సీలువేసిన టెండర్లు రిజిస్ట్రార్, ADRINచే కోరబడుచున్నవి.

1. టెండరు నం.PE/90/069
సంక్షిప్తవివరణ:1.1,kv Grade, ISI marked PVC Insulated PVC sheathed, Aluminium conductor armoured cable in different sizes
పరిమాణం:1370 మీటర్లు 4 సైజులలో

2. టెండరు నం.PE/9/075
సంక్షిప్తవివరణ:5 కె.వి.ఎ. అవరోధం లేని కపర్ వర్షలు సిస్టం.
పరిమాణం:1

1) టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రూ. సెట్టు ఒకటికి రూ.50/- టెండరు డాక్యుమెంట్ల ఖరీదు అక్టోబరు తేది 27-8-90, టెండరు దాఖలు చేయవలసిన ఆఖరు తేది 30-8-90 మ.2గం. టెండరు తెరిచే తేది మరియు సమయం 30-8-90 మ.3గం.

టెండరు ఖరీదును అక్కౌంట్స్ ఆఫీసర్, ADRIN, హైదరాబాద్ పేర్న తీసికొన్న క్రాస్ చేసిన డిమాండ్ డ్రాఫ్టు రూపంలో చెల్లించి, టెండరునంబరు, పటంను తెలుపుతూ అభ్యర్థన పెట్టుకొని, ఈ క్రింది సంతకందారుని కార్యాలయం నుండి వివరమైన టెండరు డాక్యుమెంట్లు పొందవచ్చును. డి.డి. యొక్క లేదా ప్రకటన తేదికు ముందుగా పంపరాదు.

వివరమైన టెండరు డాక్యుమెంట్లకోసం అభ్యర్థన పెట్టుకొనే సందర్భంలో కవరుమీద టెండరు నంబరు మరియు గడువు తేదీని వ్రాయవద్దని కోరడమైనది.

టెండర్లు పైన తెల్పిన తేదీలనాడు హాజరైన టెండరుదారులు లేదా వారి అధికారప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

వికారణం తెలియచేయుననవరం లేకుండా ఏదైనా టెండరునంపూర్తిగానైనా లేదా పాక్షికంగానైనా అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు రిజిస్ట్రార్,ADRIN అధికారం కలిగివున్నారు.
davp 643(161)90.

రైతులకు 5 లక్షల సబ్సిడీ

నిర్మల్, ఆగస్టు 21: (నవవార్త)
నిర్మల్ నియోజకవర్గంలోని దిలావర్‌పూర్ మండలంలో 1990-91 సంవత్సరమునకు 176 మంది రైతులకు లయిదు లక్షల 38వేల రూపాయల సబ్సిడీ డి.ఆర్.డి.ఎ. క్రింద మంజూరైనట్లు మండలాభివృద్ధి అధికారి శ్రీ సి.మల్లయ్య తెలిపారు. ఇందులో అయిదు గ్రామాల నుండి 88 మంది లాభార్థులకు ఇప్పటివరకు ఎంపికచేసినట్లు ఆయన తెలిపారు.

గండంపల్లిలో 40మంది రాంపూర్‌లో 19మంది,రత్నాపూర్ (కె)లో 9మంది, సందర్ పల్లిలో ఇద్దరు, పెంబురేనిలో 18మంది లాభార్థులు ఎంపికైనట్లు మండలాభివృద్ధి అధికారి వివరించారు.

ప్రధాని శ్రీ వి.పి.సింగ్ చేతులమీదుగా ఇందిరా ప్రియదర్శిని వృక్షమిత్ర అవార్డు స్వీకరిస్తున్న రాష్ట్ర అటవీశాఖ అధికారి శ్రీ ఎం.పద్మనాభరెడ్డి.

లడ్డూలుచాలక యాత్రికులఅవస్థలు

తిరుమల, ఆగస్టు 21: (నవవార్త): ఏటా స్వాతంత్ర్య దినోత్సవంనాడు తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తుల సంఖ్య అధికంగా ఉంటుంది. ఆ రోజున మామూలు రోజుల్లోకన్నా భక్తుల రద్దీ ఎక్కువ ఉంటుందని తెలిసినా లడ్డూలను ఎక్కువగా తయారు చేయలేదు. అందువల్ల భక్తులకు ఒక్కొక్కరికి ఒక్కటి చొప్పున మాత్రమే దేవస్థానం వారు లడ్డూలను విక్రయించారు.

ఈ నెల 14న క్రిష్ణాష్టమి కావడం వల్ల ప్రభుత్వ కార్యాలయాలకు శెలవు వచ్చింది. 13వ సోమవారం తీవు పెట్టుకుని 12 (ఆదివారం) నుంచి 15వ తేదీ వరకు తిరుమలకు వేలసంఖ్యలో భక్తులు వచ్చారు.

ప్రతిఏటా ఆగస్టు 15వ భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని తెలిసినా ముందుగా లడ్డూల తయారికి అధికార్లు చర్యతీసుకోకపోవడంతో భక్తులు తీవ్ర నిరాశకు గురిఅయ్యారు.

స్వాతంత్ర్య దినోత్సవంనాడు ఏటా మూడు నాలుగులక్షల లడ్డూలు విక్రయించేవారు. కానీ అధికార్ల నిర్లక్ష్య వైఖరివల్ల ముందుగా ఎక్కువ లడ్డూలు తయారుచేయక ఈ ఏడాది కేవలం 96 వేల 876 లడ్డూలను మాత్రమే విక్రయించారు. తిరుపతి వెడుతున్నారంటే లడ్డూ ప్రసాదం తెమ్మని ఇరుగు, పొరుగు అడుగుతారు. ఇరుగు, పొరుగువారి లడ్డూల సంగతి దేవుడెరుగు, తమకే చాలినన్ని లభించలేదని యాత్రికులు వాపోయారు.

రోబోవు బ్రహ్మోత్సవాలకైనా శ్రీవారి లడ్డూప్రసాదాలను భక్తులకు అందుబాటులో తగినన్ని విక్రయించేలా దేవస్థానం అధికార్లు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుచున్నారు.

ప్రభుత్వ మిగులు భూముల పంపిణీ

నాగర్‌కర్నూలు, ఆగస్టు 21: అచ్చంపేట నియోజకవర్గంలోని బలుమూరు, ఉప్పునుంతల, అచ్చంపేట మండలాలకు చెందిన 150 మంది హరిజనులకూ, గిరిజనులకూ ప్రభుత్వ మిగులుభూమిని అచ్చంపేట శాసనసభ్యులు శ్రీ డి. కిరణ్‌కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతోందనీ, బడుగువర్గాల ప్రజలు ఈ పథకాలను ఉపయోగించుకొని ప్రయోజనం పొందవచ్చనీ తెలిపారు.

వేర్పాటువాదశక్తుల విజృంభణ

నరేడ్యాల, ఆగస్టు 21.
దేశంలో నేడు వేర్పాటువాదశక్తులు, కులమతశక్తులు ప్రజ్వరిల్లి దేశసమైక్యతను భంగపరిచే కృషి చేస్తున్నాయని, మతసామరస్యానికి విఘాతం కలిగిస్తున్నాయని సి.ఐ.టి.యు. అధ్యక్షులు శ్రీ శంకరయ్య తెలిపారు. స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా మత సామరస్యాన్ని కాపాడాలని సి.ఐ.టి.యు. ఆధ్వర్యంలో జరిగిన సహపంక్తి భోజనసందర్భంగా ఆయన ప్రసంగించారు. ఇంకా ఈ సమావేశంలో పట్టణ సి.ఐ.టి.యు. కార్యదర్శి శ్రీ మస్తాన్‌వలీ, ప్రభుత్వ అనుపత్రి సివిల్ సర్జన్ శ్రీ నారాయణ, రెవరెండ్ సాదర్ శ్రీ జోసప్, ముస్లింవక్ఫ శ్రీ కరణం ఇస్మాయిల్ తదితరులు ప్రసంగించారు.

సెంట్రల్ బాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది విరాళం రు. 65వేలు

హైదరాబాద్, ఆగస్టు 21:
ముఖ్యమంత్రి తుఫాను బాధితుల సహాయనిధికి సెంట్రల్ బాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాదు సిబ్బంది ఒక రోజు వేతనంగా రు. 65 వేలు విరాళం ప్రకటించారు. ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డికి ఆయన నివాసం వద్ద స్వయంగా చెక్కు అందజేశారు. విజయవాడ రీజియన్ సిబ్బంది స్వయంగా సహాయ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

అత్త, భర్త ల వేధింపులకు ఓ అబల బలి?

చీరాల, ఆగస్టు 21: (నవవార్త): అత్తింటి పోరుకు మరో అడబడచు సమిధగా మారిన సంఘటన తెలియవచ్చింది. ఇక్కడికి సమీపంలోని వేటపాలెం గ్రామంలో జనతాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ పల్లపోలు సాంబయ్య కోడలు శ్రీమతి పల్లపోలు రమాదేవి (18) శనివారంనాడు ఇంటి ముందున్న బావిలోదూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలియజేసారు. పోలీసుల కథనం ప్రకారం రమాదేవి భర్త శ్రీ నాగ మనోహర్ లోహియా తరచు భార్యను కొట్టేవాడని, అత్త సాధింపులకు గురి చేసేదని తెలిసింది. పంది భృవల్లికి చెందిన మాజీ సైనికుడు శ్రీ చెరుకూరి సూర్యనారాయణ ఒకటిన్నర సంవత్సరం క్రితం తన కుమార్తెకు 65 వేల రూపాయల కట్నంతో శ్రీ లోహియాకు ఇచ్చి వివాహం జరిపించాడని, పోలీసులు తెలిపారు. అప్పటినుంచి వీరిద్దరి ఒక వంకతో భార్యను లోహియా వేధించేవాడని, ఈ వేధింపులు భరించలేక రమాదేవి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. కాగా అత్తింటి వారే తన కుమార్తెను చంపి బావిలో పడవేశారని అనుమానం వ్యక్తం చేస్తూ తండ్రి శ్రీ నారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అనంతపురం జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన

అనంతపురం, ఆగస్టు 21:
ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి అనంతపురం జిల్లాలో నాలుగు రోజులు వివిధ ప్రాంతాలు సందర్శిస్తారు. ముఖ్యమంత్రి 22వ తేదీన బెంగుళూరుండి హెలికాప్టర్లో బయలుదేరి సాయంత్రం 5.30 గంటలకు ప్రశాంతనిలయం చేరుకుని రాత్రి అక్కడే వుంటారు. మరునటి రోజు ఉదయం 9.30 గంటలకు పుట్టపర్తిలో బయలుదేరి మడ్డిలేరు ప్రాజెక్టు దగ్గరికి 9.40 గంటలకు చేరుకుంటారు. మడ్డిలేరు ప్రాజెక్టు శంకుస్థాపన చేస్తారు. తరువాత 11.30 గంటలకు దాగల్లు రిజర్వాయర్‌కు శంకుస్థాపన చేసి బహిరంగ సభలో పాల్గొంటారు. అక్కడినుండి 1.05 గంటలకు తాడిపత్రి చేరుకొని అక్కడ భోజన కార్యక్రమం అయ్యాక, 2.45 గంటలకు పుట్టపర్తి చేరుకుంటారు. 24వ తేదీ ఉదయం 9 గంటలకు పుట్టపర్తిలో బయలుదేరి 9.45 గంటలకు అనంతపురం చేరుకుని అక్కడ అధికార, అనధికారులతో చర్చలు జరిపి 12.30 గంటలకు పుట్టపర్తి చేరుతారు. 25వ తేదీన పుట్టపర్తి నుండి ఉదయం 8 గంటలకు బయలుదేరి గుంతకల్ చేరుకుని అక్కడ రక్షిత మంచినీటి పథకానికి 11 గంటలకు శంకుస్థాపన చేస్తారు. తరువాత అక్కడినుండి హెలికాప్టర్లో హైదరాబాద్ చేరుకుంటారు.

మార్కెట్ యార్డ్‌లో రెండుసార్లు సెస్సు ఎందుకు చెల్లించాలి

ఆదోని, ఆగస్టు 21:
ఆదోని మార్కెట్ యార్డ్‌లో రెండు సార్లు సెస్సు వసూలు చేయడం సబబుకాదని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి కొనుగోలు చేసినపుడు సెస్సు వసూలుచేస్తూ, తిరిగి ప్రతిగింజలు అమ్ముకునేప్పుడు కూడా సెస్సు వసూలు చేస్తున్నారని వారు తెలిపారు. అలాగే సన్‌ఫ్లవర్ గింజలు కొనుగోలు చేసినపుడు, అవి తిరిగి అమ్మేటప్పుడు సెస్సు రెండుమార్లుగా వసూలు తగదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకేవస్తువుకు ఒకేసారి రెండుసార్లు సెస్సు వసూలు పద్ధతి మానుకోవాలని వ్యాపారులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

పంటలకు సరిపడిన వర్షం రైతుల హర్షం

ఆదోని, ఆగస్టు 21:
ఆదోని, మంత్రాలయం ప్రాంతాలలో ఇటీవల కురిసిన వర్షం వలన రైతులు ఆనందపడుతున్నారు. పంటలకు సరిపడేంత వర్షం కురిసిందని రైతాంగం వెల్లడించారు. ఆదోనిలో కురిసిన వర్షపాతం; 9వ తేదీ 29.2 మి.మీ, 12వ తేదీ 4.2 మి.మీ, 13వ తేదీ 18.4. మి.మీ, 14వ తేదీ, 20.6, 15వ తేదీ,11.6, 16వ తేదీ: 9.4 మి.మీ. వర్షం కురిసింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ వారి కార్యాలయం
సోషల్ ఫారెస్ట్రీ సర్కిల్, కరీంనగర్

టెండరు నోటీసు

R.C.No.1110/SF/M1-1990 తేది 9-8-90

ఈ దిగువ తెలిపిన సైజుల మరియు పాలిథిన్ సంచులను మూడు సోషల్ డివిజన్లు అనగా నిజామాబాద్, కరీంనగర్ మరియు వరంగల్ కరీంనగర్ సోషల్ ఫారెస్ట్రీ సర్కిల్స్ (అనుబంధం ప్రకారం) తయారుచేయుటకు సీలువేసిన టెండర్లు 14-9-90 నాటి వరకు కోరబడుచున్నవి. అవసరమైన సంచుల ఖచ్చితమైన సంఖ్య టెండర్లు తెరుచు సమయంలో ప్రకటించబడును.

అనుబంధం

Sl. No.	Size and Guage	Nizamabad		Karimnagar		Warangal	
		No.of bags in Lakhs	Weight in M. Tonnes	No.of bags in Lakhs	Weight in M. Tonnes	No.of bags in Lakhs	Weight in M. Tonnes
1.	10cm x 18cm-150 (4" x 7" - 150 guage)	15.50	1.972	7.50	1.400	28.00	5.00
2.	12cm x 20cm-200 (5" x 8" - 200 guage)	11.61	3.175	13.50	4.100	34.30	9.160
3.	30cm x 20cm -400 (12" x 8" - 400 guage)	0.40	0.471	—	—	—	—
4.	15cm x 25cm -300 (6" x 10" - 300 guage)		—	—	—	1.40	0.840
	Total:		5.618		5.500		15.000

Grand Total:26.118 or say 26.00 M.T.

పైన తెలిపిన సైజులు మరియు సీలులో పాలిథిన్ సంచుల తయారీకై అవసరమైన పాలిథిన్ గ్రాన్యులయిట్స్ సంబంధిత డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్, సోషల్ ఫారెస్ట్రీలచే సరఫరాచేయబడును. డివిజన్‌కు సంబంధించిన పాలిథిన్ సంచులు తయారు చేయుటకు, సంచులు నేయుటకు, ప్యాకింగ్ వగైరాలు చేయుటకు కిలోగ్రాము ఒక్కంటికి రేట్లు కోట్ చేయవలసి వుంటుంది.

టెండరుఫారాలు వెలయు నిబంధనలకు రూ.5/-లను (ఐదురూపాయలు మాత్రం) చెల్లించి కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, సోషియల్ ఫారెస్ట్రీ సర్కిల్, కరీంనగర్ కార్యాలయం నుండి ఏ పనిరోజునైనా పొందవచ్చును. టెండరు ఫారము ఖరీదును కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, సోషియల్ ఫారెస్ట్రీ సర్కిల్, కరీంనగర్ పేర్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, కరీంనగర్‌నందు చెల్లించవచ్చును. లేదా కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, సోషియల్ ఫారెస్ట్రీ సర్కిల్, కరీంనగర్ వారికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ కరీంనగర్ బ్రాంచి వద్ద చెల్లించబడునిదంగా తీసికొన్న డిమాండుడ్రాఫ్టు రూపంలో చెల్లించవలెను.

టెండరుఫారాలు 10-8-90 నుండి 14-9-90 నాడు సా.12-00 గంటల వరకు అమ్మబడును. సీలువేసిన టెండర్లు కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, సోషియల్ ఫారెస్ట్రీ సర్కిల్, కరీంనగర్ వారి కార్యాలయంలో 14-9-90 నాడు మ.3 గంటల వరకు అందుకోబడును.

టెండర్లు అదేరోజు సా.5 గంటలకు కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, సోషియల్ ఫారెస్ట్రీ సర్కిల్ కరీంనగర్ వారిచేగాని లేదా వారిచే అధికారమివ్వబడిన మరొక అధికారిచేగాని హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్,
సోషియల్ ఫారెస్ట్రీ సర్కిల్,
కరీంనగర్.

DIPR No.430/Adv/C2/90.

టి.వి.
22-8-1990
బుధవారం

ఉ.	6.00	ఉన్నతవిద్యా కార్యక్రమాలు
	7.00	ఉదయంప్రసారాలు
	9.00	టెలీస్కూల్
	12.00	ఉన్నతవిద్యా కార్యక్రమాలు
సా.	5.30	పిల్లలకార్యక్రమం
	6.00	ప్రకటించేకార్యక్రమం
	6.30	మహిళాకార్యక్రమం
	7.00	సీరియల్ భాగం
	7.30	వార్తలు
	7.45	బాబులు-జబాబులు
	8.05	చిత్రహార్
		జాతీయకార్యక్రమాలు
	8.40	సమాచార్
	9.00	లహరీపీపుల్
		హిందీసీరియల్
	9.30	దివ్యాన్
	9.50	సంసద్‌సమాచార్
	10.00	కరెంట్ ఎఫైర్స్
	10.30	పార్లమెంట్ వార్తలు
	10.40	ప్రాంతీయసంగీత సమ్మేళనం

వృక్షమిత్ర అవార్డును ప్రధాని చేతులమీదుగా తీసుకుంటున్న 128 ఇన్‌ఫ్రాంట్ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కర్నల్ పి.ఎస్.కొచ్చార్. చిత్రంలో శ్రీమతి మేనకాగాంధీ కూడా వున్నారు.

భార్యను హింసిస్తున్న హెడ్‌కానిస్టేబుల్

గంగాధర, ఆగస్టు 21: గంగాధర పోలీసుస్టేషన్లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న తనభర్త రాజమల్లు తనని రోజూ తీవ్రంగా హింసిస్తున్నాడని అతనిభార్య శ్రీమతి లక్ష్మి, గంగాధర పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనభర్త కట్కాపూర్ గ్రామనివాసి లక్ష్మి అనే స్త్రీతో కొంతకాలంగా అక్రమసంబంధం పెట్టుకుని ఆమె ప్రోద్బలంతో తనని హింసిస్తున్నాడని తనకి సంతానం కలగడంలేదనే మిషతో తనని బాధిస్తున్నాడని రాజమల్లుభార్య ఆరోపించింది. తన భర్తపై, అతని ఉంపుడుగత్తెపై తగినచర్య తీసుకుని తన కాపురం నిలబెట్టాలని ఆమె పోలీసు అధికారులను కోరింది.

రిజర్వేషన్లకు వ్యతిరేకంగా రామంతపూర్‌లో నగర విద్యార్థుల నిరసన ప్రదర్శన. వుమెన్స్‌కాలేజీ నుండి నిజామ్‌కాలేజీ వరకూ వూరేగింపు, బస్సుటైర్లలో గాలి తీసివెస్తున్న దృశ్యాలు.

సభనుంచి 26మంది గెంటివేత

మద్రాసు, ఆగస్టు 21: అన్నాడి.ఎం.కె.కు చెందిన 26మందిని తమిళనాడు శాసనసభస్పీకర్ శ్రీ తమిళ్‌కుడిమగన్ మంగళవారం సస్పెండ్ చేశారు. వీరిని స్పీకర్ బలప్రయోగం ద్వారా బయటకు పంపించివేశారు.

వీరిలో 19మంది జయలలిత వర్గానికి చెందినవారుకాగా, ఏడుగురు తిరునవక్కరసు వర్గానికి చెందినవారు. శాసనసభపై తమకు సీట్లు కేటాయింపు గురించి వారు పట్టుబట్టడం ఇది రెండవరోజు.

జయలలిత వర్గానికి చెందిన ప్రతిపక్షనాయకుడు ఎస్.ఆర్. ఎరదాను బలవంతంగా బయటకు తీసుకువచ్చారు. మిగిలిన 18మందిని శాసనసభ భద్రతా సిబ్బంది బయటకు ఎస్కార్ట్ చేశారు. బయటకు పంపుతున్నపుడు వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వం మోసకారులకు సహాయం చేస్తోందంటూ మాహక్కులను అణిచివేయకుండిని నినదించారు. లాబీలో కూడవారినినాదాలు అగలేదు.

దీనివెంటనే తిరునవక్కరసువర్గానికి చెందిన 7గురుని తొలగించడం, సస్పెండ్ చేయడం జరిగింది. ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన వెంటనే శ్రీ ఎరదా ఈ అంశం లేవనెత్తడంతో గొడవ ప్రారంభమైంది. పార్టీ తిరుగుబాటుదారులైన తిరునవక్కరసు, కె.కె.ఎస్.ఎస్. ఆర్. రామచంద్రన్‌లకు ఎ.ఐ.ఎ.డి.ఎం.కె. బ్లాక్‌లో స్థానం కల్పించడాన్ని ఆయన నిరసించారు.

పార్టీ కార్యదర్శి హోదాలో కుమారి జయలలిత, ప్రతిపక్షనాయకుని హోదాలో తాను వ్రాసిన లేఖలను, స్పీకర్ పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. తిరునవక్కరసు, రామచంద్రన్, మరో శాసనసభ్యుని పార్టీనుండి సస్పెండ్ చేసినట్లు లేఖలో స్పీకర్‌కు తెలియచేశామని ఆయన అన్నారు. అందువల్ల వారికి చేరే స్థానాలు కేటాయించాలని ఆయన కోరారు. శ్రీ ఎరదా స్పీకర్‌కు వ్యతిరేకంగా చేసిన ఆరోపణలను విద్యామంత్రి, సభలో అధికారపక్షనాయకుడు శ్రీ అంబజగన్ ఖండించారు.

తాను ఇచ్చిన రూలింగ్‌పై ఇక చర్చ ఉండదని స్పీకర్ స్పష్టం చేశారు. షిటింగ్‌పైకూడా నిర్ణయంలో మార్పు ఉండదని చెప్పగానే జయలలితవర్గానికి చెందిన శాసనసభ్యులు అరవడం ప్రారంభించారు.

సరిహద్దుగాంధీ జయంత్యుత్సవాలలో లౌకికతత్వం కేంద్రబిందువు

న్యూఢిల్లీ, ఆగస్టు 21: సరిహద్దుగాంధీ ఖాన్‌అబ్దుల్ గఫార్‌ఖాన్ శతజయంతి ఉత్సవాలలో లౌకికతత్వం ప్రధానంగా ఇమిడి ఉంటుందని ప్రధాని శ్రీ వి.పి.సింగ్ అధ్యక్షతన జరిగిన సరిహద్దుగాంధీ శతజయంతి ఉత్సవాల సంఘం సమావేశం నిర్ణయించింది.

శ్రీ బాద్‌షా లౌకికతత్వానికి, మతసామరస్యానికి సంకేతమనే అంశాన్ని ప్రధానంగా చూపెట్టాలని, ఆ విధమైన శ్రీ ఖాన్ చరిత్రను ప్రజలకు తెలియజేయాలని ఆ సమావేశంలో నిర్ణయించారు. అదేవిధంగా స్వాతంత్ర్య ఉద్యమంలోకూడా శ్రీ ఖాన్ తిరుగులేని నాయకుడనే విషయాన్ని, సౌభ్రాతృత్వం, మానవత్వం అహింసా సిద్ధాంతాలకు అంకితమైన వ్యక్తిగా శ్రీ ఖాన్ ఆశయాలను నేటియువకులకు తెలియజెప్పాలని అభిప్రాయపడ్డారు.

మానవవనరులశాఖమంత్రి శ్రీ చిమన్‌భాయ్ మెహతా అధ్యక్షతనగల ఉపసంఘం మిగతా కార్యక్రమాన్ని రూపొందిస్తుంది.

42 మంది సభ్యులుగల జాతీయ సంఘంలో కేంద్రమంత్రులు, గవర్నర్లు, ముఖ్యమంత్రులు, పార్లమెంటు సభ్యులు, వైస్‌ఛాన్సలర్లు, ప్రముఖవిద్యావేత్తలు, సాహితీవేత్తలు సభ్యులుగా ఉంటారు.

వరదగోదారికి కట్టాలి చెలియలికట్ట!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 21: మన గోదావరి గొప్పదే!

దక్షిణాదిలో ఇంతగొప్పనది మరొకటి లేదు. అది కూడ ఎవరో విదేశీయుడొచ్చి మనకు చెప్పేదాకా మనం గోదావరిని పెద్దగా గుర్తించలేదు. అంతవరకు 'పుణ్యనది' అంటూ పూజలు చేశామోకానీ పంటలనదిగా మనం గుర్తించలేదు. ఆర్థర్‌కాటన్ వచ్చి ఆనకట్ట కట్టాడు. ఉభయ గోదావరులకు పట్టెడన్నం పెట్టాడు. ఆ తర్వాత గోదావరిని ఆయనంత 'ఇంట్రెస్ట్'గా పట్టించుకున్నవాడేడీ? ఎవరికి పట్టింది గోదావరి? ఆ తర్వాత కె.ఎల్.రావు గారిని మినహాయిస్తే ఇంకెవరు పట్టించుకున్నారీ గోదావరిని? గోదావరి బతుకుని గోదారి పాల్జేశారే తప్ప ఇంకే పెద్ద మనిషయినా పట్టించుకున్నాడా?

గోదావరిలో సంధ్యవార్చే సమయం కాదిది, సంధ్యాబీభత్సం మొదలయింది. నిరుటి వరదదాడి ఇంకా సరికొత్తగానే వున్న తరుణంలో ఆ గాయాలు ఇంకా వచ్చిగానే వున్న సమయంలో మళ్ళీలా గోదావరి వరదపల్లెటూళ్లను, ప్రజల్ని పొట్టన బెట్టుకొంది. ఆగస్టునెల అనగానే రాజకీయనాయకులు ఎలా జడుసుకుంటారో అలానే గోదావరితీరవాసులు ఆందోళనకు గురవుతారు. ఈ ఆగస్టులో కూడ వారి ఆందోళన నిజమైకూచొంది. 1956 ఆగస్టులో వచ్చిన వరదలు మళ్ళ రాకపోవచ్చు. రాకూడదనే అందరూ కోరుకునేది. ఈ వరదల్లో 32 లక్షల క్యూసెక్కులకు పైగా నీరు ప్రవహించింది. 1953 వరదల్లో కూడ 26 లక్షల క్యూసెక్కులకు మించే నీరు పారింది. బ్యారేజీ దగ్గర 1986 వరదల్లో 21.4 అడుగులవరకు వచ్చింది. ఈ వరద ఉభయగోదావరుల్ని, ఖమ్మంజిల్లాని ముంచెత్తింది. ముఖ్యంగా పశ్చిమగోదావరిజిల్లా బాగా నష్టపోయింది.

వరద ప్రకృతి బీభత్సమే అయినప్పటికీ, దానిని అదుపులో పెట్టగలిగే పరిజ్ఞానాన్ని మానవుడెన్నడోపొందాడు. అయితే దానిని వినియోగించుకోటానికి అనేక అవరోధాలొస్తున్నాయట, నిధుల రూపంలో. మనస్సూచ్చిగానూ ప్రభుత్వం పూనుకుంటే గోదావరి వరదల్ని అరికట్టగలుగుతుంది. ఈ గోదావరి హక్కు మన రాష్ట్రానిదే కాదు. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, రాష్ట్రాలలో కూడ గోదావరి ప్రవహిస్తోంది. దీనిమొత్తం బేసిన్‌లో 23.4 శాతం మాత్రమే ఆంధ్రప్రదేశ్‌లో వుంది. ఆంధ్రప్రదేశ్‌లో దీని విస్తృత రూపం రాజమండ్రివద్ద కనిపిస్తుంది. ఇక్కడికి నాలుగుమైళ్ళ దిగువన ఇది వశిష్ఠ, గౌతమీ నదులుగా చీలుతుంది. ఇక్కడే కాటన్ దొర 1847-1852లో ఆనకట్ట కట్టాడు. దీనికి ఎగువభాగాన 1971లో గోదావరి బ్యారేజీ నిర్మాణం చేపట్టి 1983 నాటికి పూర్తి చేశారు. కృష్ణాబేసిన్‌లో నాగార్జునసాగర్, శ్రీశైలం, జూరాల, అప్పర్ పెన్న, పెన్నార్‌బేసిన్‌లో మిడ్ పెన్నార్, సోమశిల ప్రాజెక్టులు మంజూరవటం, పూర్తికావడం జరిగిపోయాయి. కానీ గోదావరిబేసిన్ మీద పూర్తయిన ప్రాజెక్టులేవీ? పోచంపాడు, ధవళేశ్వరం, గోదావరిని దీనిమానాన దీన్ని పొంగమని వొదిలేశారు. మధ్యలో బడ్జెట్‌ను మాత్రం పెంచుకుంటూ పోయినప్పటికీ ఇచ్చంపల్లి, పోలవరం ప్రాజెక్టుల్ని పూర్తి చేశారా అంటే-అదిలేదు. పరిశీలిస్తే, కృష్ణాజలాలతో పండే పంటకన్నా గోదావరి జలాలమీద పండే పంట ఎక్కువ. అనేకైన గంగ ఇంద్రావతి, ప్రాణహిత లాటి ఉపనదుల నీటిని అవగలిగి రిజర్వాయర్‌లో బంధించగలిగితే, గోదావరి బేసిన్ మీద పూర్తి కావాల్సిన ప్రాజెక్టులు వరునగా పూర్తయితే వరదల్ని నిరోధించవచ్చు. అవసరమైనశక్తినీ పొందవచ్చు.

ఈ వరదల నివారణకు నిపుణులు మరో పథకాన్ని సూచిస్తున్నారు. గోదావరినది డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేయాలనేది వీరి సూచన. గోదావరి ఒక రాష్ట్రానికి మాత్రమేవరిమితంకాదు కనుక కేంద్రం కలుగజేసుకొని ఈ ప్రాజెక్టుల్ని పూర్తి చేసుకొని ప్రాణహిత, ఇంద్రావతి నదుల ఆనకట్టలను నిర్మించి కృష్ణా, గోదావరి కాల్వలను త్రవ్విస్తే వరదలను నిరోధించవచ్చనేది వీరి అభిప్రాయం. రీజనల్ వాటర్‌గ్రిడ్ ఏర్పాటుచేస్తే ఈ వరదల్ని శాశ్వతంగా నివారించవచ్చునే ప్రతిపాదన కూడావుంది. దీని ప్రకారం నీళ్ళని మళ్ళించాలి.

ప్రైవేటురంగంలో విద్యుదుత్పాదన

(1వ పేజీ తరువాయి)

మతి లభించిందని ఆయన తెలిపారు.

విజయవాడలో మూడవదశ విద్యుత్ ప్రాజెక్టుకు, విశాఖపట్నంలో నెలకొల్పే 1000 మెగావాట్ల విద్యుత్ ముదటి ప్రాజెక్టుకు, సహజవాయువు ఆధారంగా నెలకొల్పే విద్యుత్ ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన చెప్పారు.

మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలలో కొన్ని విద్యుత్ ప్రాజెక్టులు ప్రైవేటు రంగంలో నిర్వహిస్తున్నారని, మనరాష్ట్రంలోకూడా కొత్తవిద్యుత్ ప్రాజెక్టులను నెలకొల్పడానికి ప్రవాసభారతీయులతోసహా దేశంలో ఉన్న పలువురు ఆసక్తితో ఉన్నారని మంత్రి శ్రీ రోశయ్య తెలిపారు.

సహజవాయువు ఆధారంగా 400 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదక సామర్థ్యంగల ప్రాజెక్టును ఎక్కడ నెలకొల్పాలనే విషయంలో ఇంకా నిర్ణయం తీసుకోలేదని 8 అంగుళాల వెడల్పుగల పైపులైన్ల ద్వారా సహజవాయువు సరఫరాకు సరిపోవని చమురు, సహజవాయువు సంస్థ తెలిపిందని, ఇంకా పెద్దవెడల్పుగల పైపులైన్లు వేస్తారని విజ్ఞేశ్వరంలోగాని, రాజమండ్రిలోగాని ఈప్రాజెక్టును నెలకొల్పడానికి రాష్ట్రప్రభుత్వం స్థలాన్ని ఇవ్వడానికి సంసిద్ధతను వ్యక్తం చేసిందని ఆయన తెలిపారు.

సింగరేణికాలరీస్‌లో బొగ్గు ఉత్పత్తి రాబోయే రెండు సంవత్సరాలలో పెరిగే అవకాశం ఉన్నదని అందువల్ల ముడ్డనూరు రెండవ దశకు బొగ్గు లింకేజికి అనుమతిని అడుగుతున్నామని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో మరికొన్ని నెలల్లో అదనంగా 450 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని ఆయన తెలిపారు.





సింగూర్ వరదబాధితులకు శాశ్వత సౌకర్యాలు:గీతారెడ్డి

నంగారెడ్డి, ఆగస్టు 21: మెదక్‌జిల్లా సింగూర్ ప్రాజెక్టు ప్రాంతంలోని కొన్ని గ్రామాలప్రజలు ఏటేటా వరదలకు గురిఅయ్యే వారిని ఈ వరదబారినుండి రక్షించడానికిగాను శాశ్వత పరిష్కారంకోసం, సాంకేతిక నిపుణులసలహాలను తీసుకొని, భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందిస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖమంత్రి డా. జె.గీతారెడ్డి ఇక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో స్పష్టీకరించారు.

సింగూర్ ప్రాజెక్టులోని నీటిమట్టం పెరగడం వల్లకొన్నిగ్రామాలు, ప్రాజెక్టు గేట్లు తెరవడం ద్వారా వెలువడేనీటిమూలంగాను కొన్నిగ్రామాలు ఏటానీటమునిగి పోతున్నాయని, ఈ సమస్య పరిష్కారంలో మంత్రి శ్రీమతి గీతారెడ్డి తగుకృషిచేయాలని అందోల్ శాసనసభ్యుడు శ్రీ సి.ఆర్. దామోదర్ కోరారు. పోడ్చన్‌పల్లివద్ద వరదనీటిలో చిక్కుకుపోయిన శ్రీలక్ష్మయ్యను సురక్షిత ప్రాంతానికి చేర్చామని జిల్లాకలెక్టర్ శ్రీమతి లతాకృష్ణారావు చెప్పారు. వరదతగ్గాక బాధితులు సహాయశిబిరాల నుండి వారి వారి గృహాలకు వెళ్లే ముందు కుటుంబానికి 10 కిలోలబియ్యాన్ని ఉచితంగా సరఫరా చేస్తామని మంత్రి వాగ్దానం చేశారు.

చౌటకూర, గొల్లగ్లూర్, వెంకటకృష్ణాపూర్, వెండికొల్ మున్నగు ప్రాంతాలలో వరదనీటిలోనే నడిచి, ప్రజల అవస్థలను మంత్రి, జిల్లా కలెక్టర్ తెల్సుకొన్నారు. వరదవల్ల పంటలనష్టాన్ని తమసిబ్బందిచే అంచనా వేయించి, నష్టపరిహారాన్ని నేరుగా బాధితులకే అందునట్లు తగుచర్యలు గైకొంటామని జిల్లా కలెక్టర్ వాగ్దానం చేశారు. ఏటిగడ్డసంగంలో 8ఇళ్లు కూలి పోయాయని ఆమె చెప్పారు. జాయింట్‌కలెక్టర్ శ్రీ జె.సి. శర్మ, మెదక్‌ఆర్డీఓ శ్రీ నరేంద్రరెడ్డి, డి.పి.ఆర్.ఓ. శ్రీ విఠల్‌రావు పత్రికా విలేఖరులసమావేశంలో పాల్గొన్నారు.

ఇటీవలకురిసిన వర్షాలవల్ల సింగూర్ ప్రాజెక్టులో నీటిమట్టం 519.80 అడుగుల వరకు వున్నదని, 1.57లక్షల క్యూసెక్కుల నీటిని బయటకు వదలివేయడంజరిగిందని జిల్లా కలెక్టర్ శ్రీమతి లతాకృష్ణారావు చెప్పారు. ఈ నెల 13 తేదీనుండి నిర్విరామంగా కురిసిన వర్షంవల్ల, మంజీరా, సింగూర్ ప్రాజెక్టులలోనీటి మట్టం పెరిగిందని తద్వారా 24గ్రామాలలోని గృహాలు, పంటపొలాలు దెబ్బతిన్నాయని అధికారులు తెలిపారు.

శ్రీలంకపోరులో 1157మంది భారతసైనికులమృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 21: శ్రీలంకలో కార్యకలాపాలు కొనసాగించిన సందర్భంలో భారతశాంతి సంరక్షక దళం (ఐ.పి.కె.ఎఫ్.)కు చెందిన 1157 మంది సిబ్బంది మరణించారని రక్షణ శాఖ సహాయమంత్రి శ్రీ రాజారామన్న మంగళవారం రాజ్యసభకు తెలియజేశారు.

ఇందులో తప్పిపోయి మరణించినట్టు భావిస్తున్న 34 మంది కూడా ఉన్నట్టు ఆయన చెప్పారు.

పంజాబ్‌లో 13 మంది మృతి

చండీగఢ్, ఆగస్టు 21: పంజాబ్‌లో సోమవారం రాత్రి జరిగిన వివిధ సంఘటనల్లో 13 మంది చనిపోయారు. వారిలో ఆరుగురు భద్రతాదళం సిబ్బంది వున్నారు. గురుదాస్‌పూర్ జిల్లాలోని సుషేహరా పోలీసుస్టేషన్‌పై 25 మంది ఉగ్రవాదులతోకూడిన ముఠా దాడి జరిపి, ఒక కానిస్టేబుల్‌ని చంపి, పెద్ద మొత్తంలో ఆయుధాలు ఎత్తుకుపోయారు.

చెన్నాస్పష్టీకరణ

(1వ పేజీ తరువాయి)

నవు జలాల గూర్చి తాను రాజీపడే ప్రసక్తేలేదనీ, ముఖ్యమంత్రుల సమావేశంలో ఆ ప్రశ్నే ఉత్పన్నంకాదని శ్రీ చెన్నారెడ్డి చెప్పారు. క్రీ.శ. 2000 సంవత్సరాల వరకు వేచి ఉండాలని ప్రతిపక్షాలు చెప్పకముందే తాను కర్నాటక ముఖ్యమంత్రికి లేఖ రాయటం జరిగిందని ఆయన చెప్పారు.

కృష్ణానదిలో ఒక ఏడాది నెయ్యి టి.ఎం.సి.ల నీరుపారితే, ఇంకో ఏడాది 4000 టి.ఎం.సి. ల నీరు ప్రవహిస్తుందనీ, కనుక క్రీ.శ. 2000 సంవత్సరం దాకా ఆగి లెక్కలు చూసుకొని మిగులు జలాలను పంచుకోవాలన్నది తమ అభిప్రాయమని ఆయన అన్నారు.

మీ రాజకీయవిజ్ఞత, సీనియారిటీతో కర్నాటక ముఖ్యమంత్రిని మీ అభిప్రాయంతో ఏకీభవించేలా చేస్తారా అని అడిగినప్పుడు "అవతలి వ్యక్తికూడా తన రాజకీయ విజ్ఞతతో, సీనియారిటీతో నన్ను తన అభిప్రాయంతో ఏకీభవించేస్తే ఏంచేస్తాం? అయినా మీ పత్రికలే నా స్టైల్స్‌మన్‌షిప్‌నీ, సీనియారిటీనీ గుర్తించటం లేదు. ఒక పత్రిక చెన్నా ఆరోగ్యం రాష్ట్రానికి అవారోగ్యం అనీ శీర్షిక పెడితే, మరో పత్రిక నేను కిర్చీ చెక్‌ఫ్ కోసం 19న అమెరికాకు తరిగి వెళ్తున్నట్లు రాసింది. ఇలా రాస్తే ఎలా? నేను అమెరికాకు వెళ్ళానా? మీరేం రాసిన నేను ఇక్కడే వుంటాను తప్ప అమెరికాకు వెళ్ళను. నేను సర్ ఎడిటర్నికాను, కరెస్పాండెంట్‌ని కాను, సూపర్ ఎడిటర్ని అంతకన్నా కాను" అని ఆయన నివరించారు.

మెదక్‌జిల్లానారాయణ్‌ఖేడ్ ప్రాంతంలోని బాధితులను పరామర్శిస్తున్న సాంఘికసంక్షేమశాఖమంత్రి శ్రీమతి గీతారెడ్డి

మద్యపాననిషేధం మంచిదికాదు!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 21: ఆంధ్రప్రదేశ్ కల్లుగీత పారిశ్రామిక సంఘాల ఐక్యాకూటం రక్షణసమితి రాష్ట్రంలో "కల్లుపై నిషేధం" ప్రవేశపెట్టాలన్న ప్రభుత్వయోచనను తీవ్రంగా వ్యతిరేకించింది.

గీత కార్మికుల సంఘాల నాయకులు ఈ రోజు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ గతంలో కూడా రాష్ట్రంలో మద్యపాననిషేధం విధించినపుడు ప్రభుత్వం విఫలయత్నం చేసిందనీ, తెలంగాణాలో కొన్ని ప్రాంతాలలో కల్లునుకూడా నిషేధించడంలో విఫలమైందనీ పేర్కొన్నారు చేశారు.

గీత పారిశ్రామికసంఘాల కన్వీనర్, రాజ్య శాసనసభ్యుడు శ్రీ టి.భర్మక్కలు, సి.పి.ఐ. శాసనసభ్యుడు శ్రీ చిన్నయల్లయ్యలు మాట్లాడుతూ, రాష్ట్రంలోని 10 లక్షల మందికి కల్లు జీవనాధారంగావుందనీ, మరో 80 లక్షలమంది ఈ వృత్తిపై ఆధారపడి వున్నారనీ, కల్లు ఉత్పత్తి, విక్రయాలపై నిషేధం విధిస్తే వీరందరూ తమ జీవనాధారాన్ని కోల్పోతారని ఆందోళన వ్యక్తంచేశారు.

తెలంగాణాప్రాంతీయ కమిటీలో మద్యనిషేధానికి వ్యతిరేకంగాను, కల్లు గీత వృత్తిని కొనసాగించడానికి వోటు ఇచ్చిన తరువాత ఇటీవల ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమావేశంలో కల్లుగీత నిషేధం గురించి ప్రస్తావించడంలో కల్లుగీత పని వారలలో తీవ్ర ఆందోళన చెలరేగిందని వారు చెప్పారు.

గీత పనివారలు ప్రమాదాలనుసైతం లెక్కచేయకుండా ప్రకృతిసిద్ధమైనపానీయాన్ని అందిస్తున్నారు. వీరిపై అశాస్త్రీయమైన వివిధ రకాలదన్నులు విధించి రాష్ట్రప్రభుత్వం సమకూరు రు. 125 కోట్లు సమకూర్చుకుంటూ హఠాత్తుగా నిషేధం గురించి ప్రస్తావించడం అర్థంకాకుండావున్నదని గీతకార్మిక నాయకులన్నారు.

రాష్ట్రంలో గీతపనివారల సహకార సంఘాలను ప్రభుత్వం స్థాపించి కల్లు క్రయవిక్రయాలను క్రమబద్ధంచేసి రాష్ట్ర పన్నులపై ఎటువంటిపన్నుకి రాకుండా వారివారి జీవనోపాధి సంపాదించుకుంటున్న గీత పనివారలపై "నిషేధం" వార్ల పిడుగుపాటుగావుందని శ్రీ భర్మ భిక్షం అన్నారు.

కల్లుగీత కార్మికులు చాలకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకపోగా ఉన్నట్లుండి కల్లుపై నిషేధం ప్రవేశపెట్టాలన్న ఆలోచన వెనుక "ఉడాసారా" కంట్రాక్టర్ల అదృశ్యహస్తం వున్నదన్న అనుమానం కలుగుతోందనివారన్నారు.

కల్లుకల్తీచేస్తున్నారన్నవాదం అసందర్భమనీ అసలు కల్తీ చేసే సారాకంట్రాక్టర్లను నిలాభంకోసం రక్షించుకుంటూ గీతవృత్తిని నిషేధం చేయడం అర్థరహితమన్నారు.

మద్యనిషేధంపేరిట కల్లుగీత, పనివారలపై ఎటువంటి నిషేధం విధించినా ఎదుర్కొనటమే తీవ్ర పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యతవహించవలసి వస్తుందని వారు హెచ్చరించారు.

కల్లుగీత పనివారల సంఘాల హక్కుల రక్షణసంఘం రాష్ట్రంలోని కల్లు దుకాణాలకు శాశ్వత లైసెన్సులు ఇవ్వాలి, కార్పొరేషన్ పరిధిలోకివచ్చే 1,2,3, గ్రేడ్ మునిసిపాలిటీలలో పట్టణాలు, పారిశ్రామిక ప్రాంతాలు, ఏజెన్సీ ప్రాంతాలలో గతంలో విధించిన పన్నులరద్దుచేయాలి, తుపాను తాకిడి ప్రాంతాలలో 5 మాసాల "రెంట్స్" మాఫీ చేయాలనీ ఎక్స్‌గ్రేషియా రు. 25 వేలకు పెంచాలనీ, గీతకార్మికుల పైనాన్స్ కార్పొరేషన్, సంక్షేమనిధి, వేతనాలపెంపు, కార్మికసమస్యల పరిధిలోకి గీతపనివారలను చేర్చుకోవాలనీ విజ్ఞప్తి చేశారు. గీత కార్మిక సమస్యల సంఘాలకు 10 ఎకరాల పంతున భూమిని కేటాయించాలనీ డిమాండ్ చేశారు.

సభలు-సమావేశాలు

రవీంద్రభారతి

సాయంత్రం 6 గం. ఆర్.ఐ.వి.ఆర్. రెడ్డి స్మారక ఉపన్యాస సాంస్కృతిక కార్యక్రమం.

ఆలపాటినగరు సంక్షేమసంఘం

సీతారాం నాయక అధ్యక్షాన సాయంత్రం 6.20 నిలకు శ్రీ పి.చంద్రశేఖర్ ఏగినాడు.

శ్రీఆనందనగరు మహిళామండలి

సాయంత్రం 6.30 నిలకు నారికిధ-ఆస్థాన విద్వాంసులు.

'సూతపురాణం' ఆవిష్కరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 21: తెలుగు విశ్వవిద్యాలయం పునర్ముద్రించిన త్రిపురనేనివారి 'సూతపురాణం' గ్రంథాన్ని సోమవారం నాడు సెప్టెంబర్ ఫైర్టీన్త్ శ్రీ ఎన్.టి. రామారావు ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆవిష్కరించారు.

ఈ సభకు అధ్యక్షతవహించిన డా.సి.నా.రె 20వ దశకంలో తొలిదుష్ప్రచారం జరిగిన సూతపురాణాన్ని పునర్ముద్రించడం సంతోషమని చెబుతూ, ఇందుకు గాను తెలుగువిశ్వవిద్యాలయం ఆత్మానందనం చేసుకుంటోందని చమత్కరించారు.

గురజాడలో వీజరూపంలో ఉన్న భావాలకు సూతపురాణం మహా వృక్షంగా నిలిచిందనీ, ఇది హేతువురాణమని శ్రీ త్రిపురనేని, లుంటాక్‌లవంటి ప్రాచీనశబ్దప్రయోగాలతో తన శబ్దాదితారాన్ని రాటుకున్నారని ఆయన ప్రశంసించారు.

ప్రాంతవిరోధి భవిష్యత్తును వర్తమానంలోకి లాక్కువస్తాడని, అలాంటిశోలలోకి వచ్చేకవి త్రిపురనేనివారని డా.సి.నా.రె నివాళులర్పించారు.

ఆవిష్కరించిన తర్వాత శ్రీ ఎన్టీఆర్ మాట్లాడుతూ త్రిపురనేని ఆవేశం తనలోవుందని, ఆసూర్తితోనే సరళం త్యాగం చేసి మానవసేవకై రాజకీయాలనే వృత్తిగా చేసుకున్నామని చెప్పారు.

తెలుగుసంస్కృతి వారసత్వాన్ని ప్రతిఒంటిచేదినా వుండాలని, తెలుగుతల్లికి నీరాజనమివ్వాలని తాము తమ పాలనలో 'తెలుగు విశ్వవిద్యాలయాన్ని' ప్రారంభించామని చెబుతూ, తాబట్టే తంరోజున సూతపురాణం అందుబాటులో రాగలిగిందని, తెలుగుదేశం ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తించిందని శ్రీ ఎన్టీఆర్ ఆవేశంగా అన్నారు.

వర్తమానస్థ ఉద్దేశంగొప్పదని, అయితే అది రానురాను కులవ్యవస్థగా పరిణమించి సమాజం కొంపముంచిందని, ఈ అవ్యవస్థను సరిదిద్దడానికి త్రిపురనేని ప్రయత్నించారని ఆయన అన్నారు.

అయితే శ్రీ రామారావు తమ సుదీర్ఘ ఉపన్యాసంలో అనందర్భంగా తమ 'విశ్వామిత్ర' సినిమా గురించి, తమ రామకృష్ణాసినీస్టూడియో గురించి ప్రస్తావించారు. త్రిపురనేని అభిప్రాయాలకు భావాలకు విరుద్ధంగానాస్తిత్వంలో ఏమీలేదని, అంటే నాస్తికత్వం అర్థంలో నిదని, త్రిపురనేని కూడా నాస్తికత్వాన్ని ప్రబోధించలేదని శ్రీ ఎన్టీఆర్ పేర్కొనడం ఆశ్చర్యం కలిగించింది. అయిన ప్రసంగం ప్రధానంగా స్వోత్కర్షలతోనూ, అనందర్భంగాను సాగింది.



సినిమా సినిమా సినిమా సినిమా సినిమా

"నాకూ పెళ్ళికావాలి"లో రఘువరన్, విజయరేఖ, మాధవీలత

సురేష్ పాల్గొన్న "ప్రార్థన" మ్యూజిక్ కంపోజింగ్

నేటి బిజిహీరోల్లో సురేష్ ఒకరు అన్నది అందరికీ తెల్సిన విషయమే. సురేష్ హీరోగా నటించబోయే చిత్రాల్లో ఒక చక్కని చిత్రం నిక్కీ ఫిలిం సర్క్యూట్ నిర్మించబోయే సినిమా స్కోప్ చిత్రం "ప్రార్థన". ఈ చిత్రం సురేష్‌కు బాగా నచ్చిన చిత్రం. దానికి ఉదాహరణ ఈ చిత్రం మ్యూజిక్ కంపోజింగ్‌కు సురేష్ కూడా హాజరుకావడం.

ఈ చిత్రంలో మొత్తం అయిదు పాటలు ఉండగా, ఈ అయిదు పాటల కంపోజింగ్‌కూ 20 రోజులు టైం పట్టింది. గంటల్లో సినిమాలే తయారు అవుతున్న ఈ రోజుల్లో ఇది చెప్పుకోదగిన వార్తే. ఇన్ని రోజుల్లో సగం రోజులు కంపోజింగ్‌కు సురేష్ హాజరుకావడం మరో విశేషం.

ఈ చిత్రం గురించి చెప్పాల్సి వస్తే నవదర్శకుడు కె. విజయభాస్కర్ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలోని అయిదు పాటలు అయిదు రకాలుగా అన్నివర్గాల వారిని ఆహ్లాదపరిచే విధంగా ఉన్నాయి. ఈ చిత్రంలో పాటలన్ని సిరివెన్నెల సీతారామశాస్త్రి వ్రాశారు. ఇక్కడ చెప్పుకోదగ్గ మరో వ్యక్తి సంగీత దర్శకుడు దేవేంద్రన్. తమిళ చలనచిత్ర సంగీత ప్రపంచంలో అతి తక్కువకాలంలో ఎంతో మంచి పేరు తెచ్చుకున్న దేవేంద్రన్. తెలుగుకు ఈ చిత్రం ద్వారా పరిచయం అవుతున్నారు. ఈ చిత్రం రికార్డింగ్ ఆగస్టు 25, 26, 27 తేదీల్లో జరుగుతుంది.

సాంకేతిక విలువలే ప్రధానంగా ఈ చిత్రం అతి తక్కువ బడ్జెట్‌లో సినిమా స్కోప్‌లో తయారవుతుంది. అక్టోబరు 20 నుండి నవంబరు మాసాంతం వరకు ఒకే షెడ్యూల్‌లో గుంటూరు పరిసరాల్లో జరుగుతుంది.

సురేష్ హీరోగా నటించే ఈ చిత్రంలో నటించే కథనాయిక ఎంపిక ఇంకా జరగలేదు. కెమెరా: ప్రతాప్, నిర్వహణ: అకుల చిన్నికృష్ణ.

నిర్మాత: కందేపి సాంబశివరావు, సమర్పణ: రావి రవీంద్రనాథ్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: కె. విజయభాస్కర్.

చెంచల్‌గూడా జైలులో చైతన్య ఆర్ట్సు కార్యక్రమాలు

హైదరాబాద్, ఆగస్టు 21: చైతన్య ఆర్టుథియేటర్స్‌వారు 19 ఉదయం చెంచల్‌గూడా సెంట్రల్ జైలుల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సభకు శ్రీ కె.వి.భాస్కరరావు అధ్యక్షులుగా ఉన్నారు. శ్రీ టి.ఎస్.రావు ముఖ్య అతిథిగా పాల్గొని సాహితి, సాంస్కృతి పోటీలలో విజేతలైన ఖైదీలకు బహుమతులు అందజేశారు. శ్రీ ఎం. బాబురావు జైలు సూపరింటెండెంట్ శ్రీ పిలిప్ ప్రభృతులు పాల్గొన్నారు. కొంతమంది ఖైదీలు చక్కని పాటలు, పద్యాలుపాడారు. చేబి సరిత జానపదవృత్యం, చేబి శాంతమ్మ శాస్త్రీయ నృత్యాలు ప్రదర్శించారు. చిరంజీవి ప్రశాంత్ ఇంద్రజాలం చేబిరాగమయి, కుమారి కళ్యాణి గాత్రసంగీత కచేరీలు జరిగాయి. పి.వెంకట్.రావు ధ్వని అనుకరణ మొదలైన సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. సంస్థ కార్యదర్శి శ్రీ కె.కె. రాజా నివేదిక చదివారు. ఈ చక్కటి సాంస్కృతిక కార్యక్రమాల్లో ఖైదీలంతా ఎంతో ఆనందంతో పాల్గొన్నారు.

'శ్రావణ పౌర్ణమి' గీతమాలిక

శ్రీ చైతన్య ఆర్ట్ ప్రొడక్షన్స్ అందిస్తున్న భక్తిరస చిత్రం "శ్రావణ పౌర్ణమి". ఈ చిత్ర నిర్మాణ కార్యక్రమాలన్నీ పూర్తి అయ్యాయి. అగస్టు చివరి వారంలోనూ, సెప్టెంబరు తొలివారంలోనూ విడుదలవుతున్న ఈ చిత్రంలో పాటలను ఈమధ్య మద్రాసులోని దేవి శ్రీదేవి థియేటర్‌లో ప్రదర్శించారు. ఈ చిత్రంలో మొత్తం అయిదు పాటలున్నాయి.

"నవకాభిషేకం కనరే శంభాభిషేకం కనరే" అన్న పాటను "ఉషా కిరణాలు ప్రజలే ప్రభలు" అన్న పాటను జేసుదాసు పాడారు. "వేయి కన్నులు కృతిచేయ" అన్న పాటను "మేఘమాల ఆకసావ మృదంగ నాదం" అన్న పాటను చిత్ర పాడారు. "ధీంతనక్కా కొండ వల్లి గమపతి" అనే పాటను వసంత, మా.రమేష్ బృందం పాడారు

ఈ అయిదు పాటలలో ఒకదాన్ని సత్యవాది, రెండు డి. నారాయణ వర్మ, రెండు మిక్కిలినేని జగదీష్‌బాబు రాశారు.

సత్యవాది, దేవరాజ్, మరేష్, రాయ్, అశోక్‌కుమార్, కట్టా శ్రీకర్‌ప్రసాద్, ఎం. బి. విజయ్, సి. కుప్పుస్వామి, అశోక్‌రెడ్డి ఈ చిత్ర సాంకేతిక వర్గం.

నిర్వహణ : పి. వేణుగోపాల్, నిర్మాతలు : పాలడుగు వెంకట్రావు, ఇ. వి. సుబ్బారావు, దర్శకత్వం : భరతన్.

త్వరలో "యువరక్తం"

యువతరం సంస్థ ఆశీస్సు ఆర్ట్స్ అందిస్తున్న యువతరం చిత్రం "యువరక్తం". ఈ చిత్ర నిర్మాణ కార్యక్రమం పూర్తయింది. త్వరలో విడుదలయ్యే ఈ చిత్రంలో రఘువరన్, అమల హీరో హీరోయిన్స్ కాగా నలుగురు 'యంగ్' హీరోస్ నటిస్తున్నారు.

ఎల్. వైద్యనాథన్ సంగీతం ఈ చిత్రానికి ఒక ఆకర్షణ. మాటలు, పాటలు : వెలిదండ్ల శ్రీరామమూర్తి, కెమెరా : నిత్యన్, కూర్పు : నాగేశ్వరరావు, నిర్మాత : ఎం. సాగర్, ఎం. విజయకుమార్, సమర్పణ : కె. ఎస్. ఆర్. ప్రసాద్, దర్శకత్వం : యూహి సీత.

- కె. ఉమామహేశ్వరరావు

సినిమా సినిమా సినిమా సినిమా సినిమా

హైదరాబాదు మార్కెట్

హైదరాబాద్, ఆగస్టు 21: నేడిక్కడ వ్యవసాయోత్పత్తులు, పప్పు దినుసులు, మానె విత్తుల క్వింటాల్ లోకుధరలు యిలా వున్నాయి.

బియ్యం:	
హంసలు (కొత్తవి)	రు. 330.00
తౌన్సులుతెల్లవి	రు. 250.00
పచ్చవి	రు. 200.00
సజ్జలు	రు. 210.00
గోధుమ:	
షర్బతి	రు. 430.00
బన్సీ	రు. 400.00
కందిపేడలు	రు. 1300.00
ఉడ్డిపప్పు	రు. 1045.00
పెసరపప్పు	రు. 892.00
శనగపప్పు	రు. 1005.00
మసూర్ గ్రామ్‌దాల్	రు. 925.00
మానెవిత్తులు:	
పేరుసెనగవిత్తులు (80కె.జి.లు)	రు. 1100.00
నువ్వులు	రు. 1100.00
ఆముదాలు	రు. 600.00
కరడ్‌విత్తులు	రు. 610.00
మానెలు	
పేరుశనగమానె	రు. 3050.00
ఆముదం	రు. 1420.00
నువ్వులమానె	రు. 3050.00

పేరుశనగబట్టు	
70కె.జి.లు	రు. 285.00
ఆముదం పిట్టు	రు. 95.00
ఎండుమిర్చి	
మొదటిరకం(సన్నవి)	రు. 800.00
2వరకం	రు. 700.00
ఉల్లిపాయలు	రు. 280.00
ఎంతపండు	రు. 1000.00
పసుపు	రు. 850.00
వెల్లుల్లి	రు. 1100.00
అల్లం	రు. 750.00
ధనియాలు	రు. 900.00
బెల్లం	
అనకాపల్లిరకం	రు. 580.00
ఉప్పు	రు. 60.00
చక్కెర-డి-30	రు. 770.00
కోడిగ్రుడ్లు(డజన్)	రు. 7.20
సికిందరాబాదు	రు. 25.00
నల్గొండ	రు. 27.00
మీరాలంమండి	రు. 28.00
టమేటోలు:	
నులక్‌పేట	రు. 16.00
సికిందరాబాదు	రు. 14.00
నల్గొండ	రు. 25.00
మీరాలంమండి	రు. 25.00

వంకాయలు:	
నులక్‌పేట	రు. 14.00
సికిందరాబాదు	రు. 11.00
నల్గొండ	రు. 10.00
మీరాలంమండి	రు. 15.00
బెండకాయలు:	
నులక్‌పేట	రు. 25.00
సికిందరాబాదు	రు. 30.00
నల్గొండ	రు. 25.00
మీరాలంమండి	రు. 25.00
పచ్చిమిర్చి:	
నులక్‌పేట	రు. 15.00
సికిందరాబాదు	రు. 14.00
నల్గొండ	రు. 30.00
మీరాలంమండి	రు. 35.00

వెండి, బంగారు ధరలు

మద్రాసు

బంగారు(24క్యారెట్లు) 10గ్రాములు	
కొనుగోలుధర:	3590.00
ఆభరణాలధర:	339.00
శుద్ధమైన వెండి(కె.జి)	
కొనుగోలుధర:	7120.00
చిల్లరధర:	72.50

'మనువు-మనిషి' నాటికనేడే

హైదరాబాదు, ఆగస్టు 21: వివాహవ్యవస్థలో చిక్కుకున్న స్త్రీ పురుషసంబంధాలు చిత్రంలో 'మనువు-మనిషి' పూర్తివిడివి నాటిక. ఎ.పి. కార్యాలయంలో 22 మధ్యాహ్నం 4.00 గంటలకు ప్రదర్శిస్తారు. ఇందులో మూడు ఎపిసోడ్స్‌వున్నాయి.

'మనువు' పాత్ర స్వభావం, ఇతర పాత్రలతో పరిచయం ఇందులో వివరంగా చూపబడుతుంది. మనువు నిర్దేశించిన సూత్రాల పరిధులను దాటి కొన్నిపాత్రలు ఎలా వ్యవహరిస్తాయో చూడవచ్చు. ఇంతకూ మహిళల దృష్టితోచూస్తే ఈ 'మనుస్మృతి' ఎంతవరకు ఈనాడు చెల్లుతుంది? అనే ప్రశ్న ప్రేక్షకులకు వదలివేస్తారు. ఈ నాటికను శ్రీ పమువులేటి పూర్ణచంద్రరావు సమర్పిస్తున్నారు.

అవినీతి సబ్ ఇన్‌స్పెక్టర్ డిస్‌మిస్

హైదరాబాద్, ఆగస్టు 21: గుంటూరుజిల్లా అడవులదీవి పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న శ్రీ డి. రామకృష్ణను ప్రభుత్వం ఉద్యోగం నుంచి తొలగించింది. అనేకకేసులలో రామకృష్ణ లంచాలకు, అవినీతికి పాల్పడుతున్నట్లు ప్రభుత్వానికి సమాచారం అందడంతో అవినీతి నిరోధకశాఖ మాటువేసింది. తరువాత అతనిమీద విచారణ జరిపి, అవినీతికి పాల్పడినట్లు ధృవపడడంతో ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది.

నగరంలో వైశ్యాబ్యాంకు ఆటిడ్స్‌శాఖను ప్రారంభిస్తున్న మంత్రి శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరి. మంత్రులు శ్రీమతి గీతారెడ్డి, శ్రీ వి.హనుమంతరావు, బాంకు చైర్మన్ శ్రీ రమేష్‌గెల్లి వున్నారు.

మిగులుజలాలపై సకలహక్కులూ మనవే!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 21

బచావత్ కమిటీ నివేదిక ప్రకారం కృష్ణానది మిగులుజలాలపై 2000 సంవత్సరం వరకు మన రాష్ట్రానికే సర్వహక్కులూ వున్న దృష్ట్యా ఈలోగా పొరుగు రాష్ట్రాలలో ఎలాంటి ఒప్పందాలు కుదుర్చుకున్నా రాష్ట్ర ప్రాజెక్టులకు తీవ్ర విఘాతం కులగుతుందని, ఒకవేళ రాష్ట్రప్రభుత్వం ఆ విధంగా లాలూచిపడితే రాష్ట్ర జనతాదల్ తీవ్రంగా ప్రతిఘటిస్తుందని జనతాదల్ రాష్ట్రశాఖ కార్యదర్శి శ్రీ జల్లిసిద్దయ్య హెచ్చరించారు. ఈమేరకు ఈనెల 18వ తేదీన ఒంగోలు పట్టణంలో సమావేశమైన జనతాదల్ కార్యవర్గం ఒక తీర్మానాన్ని ఆమోదించినట్లు ఆయన పేర్కొన్నారు. నేడిక్కడ ఏర్పాటుచేసిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన తీర్మానాల ప్రతిని ఇడుదల చేశారు. రాష్ట్రప్రభుత్వం సహకార రుణాలనన్నింటినీ మాఫీచేసి రైతాంగానికి తిరిగి ప్రస్తుత పంటకాలంలో రుణాలు మంజూరు చేయాలని, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిని కాపాడడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, రైతులు ఉపయోగించుకుంటున్న విద్యుత్తుపై రాష్ట్రప్రభుత్వం రేట్లను పెంచడం అక్రమమని రైతుల శ్రేయస్సును దృష్టిలో వుంచుకుని ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ రాష్ట్రజనతాదల్ కార్యవర్గం తీర్మానాలను ఆమోదించినట్లు శ్రీ సిద్దయ్య తెలిపారు.

అలాగే రాష్ట్రప్రభుత్వం కల్లుగీత వృత్తిని రద్దుచేయనున్నట్లు ప్రకటించడం పట్ల కార్యవర్గం తీవ్ర ఆందోళన వెలిబుచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సర్యవలన 7000 సొసైటీల ద్వారా వృత్తి కలిగివున్న ఆక్షలాదిమంది కార్మికులు నిరుద్యోగులై బజారుపాలౌతారని శ్రీ సిద్దయ్య ఆవేదన వ్యక్తం చేశారు. రద్దు ఆలోచనకు స్వస్తిచెప్పి గీతకార్మికుల అభివృద్ధికై ఒక బోర్డు ఏర్పరచి, కార్మికులు చెల్లిస్తున్న సమ్మల్లో 50శాతం డబ్బును వారి సంక్షేమ కార్యక్రమాలకై వినియోగించాలని ఆయన సూచించారు.

రాష్ట్రప్రభుత్వం మరో పది సంవత్సరాలపాటు రిజర్వేషన్లు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీచేయడాన్ని అభినందిస్తూ కార్యవర్గం ఒక తీర్మానాన్ని ఆమోదించినట్లు శ్రీ సిద్దయ్య పేర్కొన్నారు. అలాగే కేంద్రప్రభుత్వం సామాజికంగా, విద్యావిషయకంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కాంక్షిస్తూ మండలక మీషన్ సిఫారసులను అమలుచేయడానికి నిర్ణయించడాన్ని కార్యవర్గం స్వాగతించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర జనతాదల్ నాయకులు శ్రీయుతులు దేవినేని రాజారాం, పురుషోత్తంరావు ప్రభృతులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలపై వర్గాలమధ్యతగాదా

ఉప్పల్, ఆగస్టు 21: రామంతపూర్ పబ్లిక్‌స్కూలు దగ్గరలోవున్న పేపచెట్టు ప్రక్కన గణేశ్ ఉత్సవాల వేదికను ప్రతిసంవత్సరం లారీ అసోసియేషన్ వారు నిర్వహిస్తారు. ఈసారి ముందుగా నిర్వాహకులు నిర్వహించడంతో, మరోవర్గంవారు అభ్యంతరం తెలపగా రెండువర్గాల మధ్య వివాదాలకు దారితీసింది.

ఉప్పల్ పోలీస్ స్టేషన్‌నందు అభ్యంతరం తెల్పినవర్గం పిర్యాదుచేయగా, లారీ అసోసియేషన్‌లో పాల్గొంటున్న విశ్వహిందూపరిషత్ కార్యకర్తలు తాము ఎప్పుడూ గణేశ్ ఉత్సవాలు నిర్వహిస్తున్నది ఈస్థలంలోనే అని వాదించారు. 19వ ఉప్పల్ సి.ఐ. శ్రీ దామోదర్‌రెడ్డి, డి.ఎస్.పి. రాజయ్య వచ్చి ఈ స్థలాన్ని సందర్శించారు. రెండు వర్గాల మధ్య సమాధాన కుదర్చడానికి ప్రయత్నాలు చేయాల్సిందిగా సి.ఐ. ఆదేశించారు.

20వ తేదీన విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో రెండు, మూడు లారీలలో స్కూటర్లపైన వచ్చిన కార్యకర్తలు రామంతపూర్‌లో నున్న వ్యాపారసంస్థలను హోటళ్ళను పూర్తిగా మూసివేయించారు.

ఈ సమయంలో పోలీసులు అడ్డుకున్నా వినకుండా పెద్ద ఎత్తున వినాదాలు చేస్తూ ఎప్పుడూ మసీదుకు కొట్టడూ రంలోనే వినాయక వేదికను పేపచెట్టు క్రింద ఉత్సవాలను కొనసాగించడానికి అనుమతించాల్సిందిగా వారు డిమాండ్ చేశారు. ప్రధాన రహదారిపై బంద్ సంపూర్ణంగా జరిగింది.

ఈ సందర్భంగా రెండువర్గాల మధ్య ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉప్పల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

గత మూడు, నాలుగురోజులుగా రామంతపురం ప్రధాన రహదారిపై ఉద్రిక్తపరిస్థితి నెలకొనడంతో రామంతపూర్, ఉప్పల్, హబ్సిగూడ, ఘట్‌కేసర్ వరకూ ఎప్పుడూ ఈ దారిగుండా వెళ్లే వారు భయభ్రాంతులకు గురౌతున్నారు. ఏ సమయంలో ప్రజలపై దౌర్జన్యం చేస్తారేమోనని వారు ఆందోళన చెందుతున్నారు.

బంద్ గురించి ఉప్పల్ సి.ఐ. శ్రీ దామోదర్‌రెడ్డి వివరిస్తూ గత మూడు, నాలుగు రోజులుగా కొనసాగుతున్నా వివాయకవివాదంపై ఇరువర్గాల మధ్య రాజీ కుదిరిందని చెప్పారు. రామంతపూర్ లోకల్ లారీ అసోసియేషన్‌తోపాటు ఇరువర్గాలకు చెందిన ప్రముఖులు రాజీచేసుకొని ఈ వివాదంపై ఒక అంగీకారానికి వచ్చి సంతకాలు చేసుకున్నట్లు తెలిపారు.

విశ్వహిందూపరిషత్ కార్యకర్తలు వ్యాపారస్తులని బెదరిస్తూ బంద్ చేయిస్తుండడంతో వారిని బెదరగొట్టేందుకు పోలీసులు స్వల్పంగా లాఠీచార్జి జరపాల్సివచ్చిందని వారు వివరించారు.

ఈ ప్రాంతంలో 144 సెక్షన్ విధించారు. ఈప్రదేశానికి రంగారెడ్డి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కమల్‌కుమార్, నల్గొండ సుందర్ డి.ఎస్.పి. శ్రీ రాజయ్యవచ్చి పరిస్థితిని సమీక్షించారు.

ఉప్పల్ సి.ఐ. దామోదర్‌రెడ్డికి పూర్తి ఆదేశాలు జారీ చేశారు. ఇరువర్గాలవారిని మరోకసారి సామరస్యపూర్వకంగా, ఎలాంటి గొడవలు కాకుండా చూడాల్సిందిగా వారు ఉప్పల్ పోలీసు అధికారులకు చెప్పారు.

కువాయిట్ నుండి తిరిగివచ్చిన రెండవబృందంలో మహిళను ఓదారుస్తున్న రాష్ట్రక్రీడల మంత్రి శ్రీ వి.హనుమంతరావు, బృందసభ్యులు.

156-హెచ్ బస్సులసంఖ్య పెంచాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 21: నగరంలో హయత్‌నగర్ నుండి దిల్‌సుఖ్‌నగర్ల మీదుగా మెహిదిపట్నంల మధ్య నడిచే 156 హెచ్. నంబరు ఆర్టీసి బస్సులను పెంచాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

ఈ నెంబరు బస్సు మధ్యాహ్నం పన్నెండున్నర తర్వాత మూడుగంటల వరకు లేకపోవడంతో ప్రయాణీకులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవలస్సివస్తోంది.

మధ్యాహ్నం రెండున్నర గంటల వ్యవధిలో ఒక్క బస్సు కూడా లేకపోవడంతో షిఫ్ట్ ఉద్యోగులు, వ్యాపారస్థులు, విద్యార్థులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు. కావున నెంబరు 156 హెచ్. నంబరు బస్సుల సంఖ్య పెంచాలని ప్రయాణీకులు ఆర్టీసి అధికారులను కోరుతున్నారు.



Printed and Published By Nageswararao Estates Ltd., at the Andhra Patrika Press, 1-2-365/5, Gaganmahal, Domalguda, Hyderabad-500029, Editor:G.Sreerama Murthy. (Hyderabad) Phones: Business: 68092 Editorial: 68037